WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 310 పేజీలు : 10+4 వెల : 8.00



శనివారం అసెంబ్లీ ప్రాంగణంలో 'మహాలక్ష్మి ఉచిత బస్సు' పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో బస్సు టిక్కెట్ చూపుతున్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క

కొవ్వొత్తుల ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం, ఆరుగురి మృతి

రెండేళ్లలో 5 లక్షల కోట్ల ఆర్థికవ్యవస్థగా భారత్

5లో

# 100 రోజుల్లో.. 6 గ్యారంటీలు

## 'మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం' ప్రారంభం

## రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షల పథకం మొదలు

**నాది తెలంగాణ అని చెప్పుకొనే అవకాశం ఇచ్చిన సోనియా**

**అసెంబ్లీ ఆవరణలో రెండు పథకాలను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబర్ 9,ప్రభాతవార్త:** ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తాం,తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. "సోనియాగాంధీ పుట్టిన డిసెంబర్9 పండగరోజు,తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారు, నాది తెలంగాణ అని చెప్పుకునే అవకాశన్ని సోనియా మనకు ఇచ్చారు.సోనియమ్మ ఇచ్చిన ఆరుగ్యారెంటీలలో ఒకటైన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసి ఉచిత ప్రయాణ పథకం తెలంగాణ వ్యాప్తంగా నేటి మధ్యాహ్నాం నుంచి అమలులోకి వచ్చింది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణస్వీకార కార్యక్రమం పూర్తయ్యాక మహాలక్ష్మి పథకంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ లోగో పోస్టర్ కూడా ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్, మంత్రులు కలిసి శనివారం శాసనసభ ఆవరణలో యువతులు, మహిళలకు ఉద్దేశించిన గ్యారెంటీ ఉచిత బస్సు ప్రయాణ పథకం 'మహాలక్ష్మి" "రాజీవ్ ఆరోగ్యశ్రీ" పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖలు మూడు బస్సులకు పచ్చజెండాను ఊపినారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఈరోజునుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఆయన తెలిపారు. ఎక్స్‌ప్రెస్, ఆర్డీనరిలలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఆయన వివరించారు. తెలంగాణ ప్రజలకోసం సోనియమ్మ ఆరు గ్యారెంటీలను ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. ఇవాళ ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేసే బాధ్యతను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొందని రేవంత్ ప్రకటించారు. సోనియాగాంధీ చొరవతోనే 2009 డిసెంబర్9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందని ఆయన చరిత్రను గుర్తుచేశారు. తెలంగాణ తల్లి అంటే సోనియా రూపం కనిపిస్తుందని నాది తెలంగాణ అని సగర్వంగా చెప్పుకొనే అవకాశం ఆమెనే కల్పించారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇక నుంచి ఐదు లక్షలరూపాయల నుంచి 10లక్షల వరకు వైద్యఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని ≫2



శనివారం అసెంబ్లీ ప్రాంగణంలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, చిత్రంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు

## మంత్రులు.. శాఖలు

**సిఎం రేవంత్‌రెడ్డి**
హోం,మున్సిపల్,పట్టణాభివృద్ధి, జిఏడి, శాంతిభద్రతలు, విద్య,ఎస్సీ,ఎస్టీ సంక్షేమంతో పాటు మంత్రులకు కేటాయించని ఇతర శాఖలు

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**
ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖలు

**నల్లమడ ఉత్తమ్ కుమార్‌రెడ్డి**
నీటిపారుదల, పౌర సరఫరాలు

**దామోదర రాజనర్సింహ**
వైద్య, ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ

**కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**
రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ

**దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**
ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాలు

**పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**
రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ

**పొన్నం ప్రభాకర్**
రవాణా,బీసీ సంక్షేమం

**కొండా సురేఖ**
అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ

**సీతక్క..**
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమం

**తుమ్మల నాగేశ్వరరావు**
వ్యవసాయం, చేనేత

**జూపల్లి కృష్ణారావు**
ఎక్సైజ్, పర్యాటకం

## వాకర్ సాయంతో కెసిఆర్ అడుగులు

**ఆరోగ్యం కాస్త మెరుగుపడిందన్న వైద్యులు**

**కెటిఆర్‌తో మాట్లాడిన అసదుద్దీన్, అఖిలేష్**

**కెసిఆర్‌ను పరామర్శించిన చినజీయర్ స్వామి**



7లో

శనివారంఆసుపత్రిలో వాకర్ సాయంతో నడుస్తున్న మాజీ సిఎం కెసిఆర్

## కొత్త ఎమ్మెల్యేల ప్రమాణం

**కార్యక్రమాన్ని బహిష్కరించిన బిజెపి ఎమ్మెల్యేలు**

**హాజరుకాని కెసిఆర్, కెటిఆర్, 8 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు**

**సీటుపై నుంచి లేచి వచ్చి చింత ప్రభాకర్‌కు చేయూతను అందించిన ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్**



అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణం చేస్తున్న మంత్రి దామోదర

**హైదరాబాద్, డిసెంబర్ 9,ప్రభాతవార్త:** తెలంగాణ మూడవ శాసనసభ శనివారం కొలువుదీరింది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ఏంఐఎంకు చెందిన చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ముఖ్యమంత్రి, మంత్రులు,ఎమ్మెల్యేలతో వరుసగా ప్రమాణం చేయించారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టీవిక్రమార్క మల్లు ప్రమాణస్వీకారం చేశారు. మంత్రుల ప్రమాణస్వీకారం కాగానే ఆపై ఎమ్మెల్యేలు అక్షరక్రమంలో ప్రమాణస్వీకారం చేశారు.మూడవ శాసనసభలో 51 మంది ఎమ్మెల్యేలు తొలిసారి గెలుపొందినవారు ఉన్నారు. వందమంది ఎమ్మెల్యేలు ప్రమాణం చేశారు. అనారోగ్య కారణాల వల్ల మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సభకు హాజరుకాలేదు. పది మంది ఎమ్మెల్యేలు హాజరు కాలేదు.ఎనిమిది మంది బిజెపి ఎమ్మెల్యేలు బహిష్కరించారు. అయితే హాజరు కాని వారి పేర్లను కూడా సభలో అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు పిలిచారు. కాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు మంత్రులు ఉతమ్‌కుమార్‌రెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డిలు శనివారం ప్రమాణం చేయలేదు. వారిద్దరు ఎంపి పదవులకు రాజీనామాచేయక పోవడంతో సాంకేతిక కారణాల వల్ల తొలి రోజు ప్రమాణం చేయలేకపోయారు. అయితే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీ ఆవరణలో జరిగిన రెండు గ్యారెంటీల ప్రారంభోత్సవానికి హాజరైనారు. భువనగిరి లోకసభసభ్యుడు కొమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శాసనసభ సభ్యుడిగా ఎన్నికైనారు.నల్లగొండ ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హుజుర్‌నగర్‌శాసనసభ సభ్యులుగా ఎన్నికైనారు. కాగా ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఎంపిక చేయడాన్ని నిరసిస్తూ ఎనిమిది మంది బిజెపి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రమాణస్వీకారాన్ని బహిష్కరించారు. రాజాసింగ్, పాల్వాయి హరీష్‌బాబు,పాయల్‌శంకర్, ఆలేటి మహేశ్వర్‌రెడ్డి, పైడి రాకేశ్‌రెడ్డి, కె.వెంకటరమణారెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, ≫2

## అసెంబ్లీ సమావేశాలు 14కు వాయిదా

7లో

## రూ. 5.50 లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రం

**ఆదాయ మార్గాల అన్వేషణపై దృష్టి**

**తన శాఖను సమీక్షించిన మంత్రి భట్టి**

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** అప్పులు, ఆదాయ, వ్యయ వాస్తవాల లెక్కలను తేల్చే పనిలో రేవంత్‌రెడ్డి సర్కార్ నిమగ్నమైంది. ప్రధానంగా ఆరు గ్యారంటీ పథకాల అమలుకు కావాల్సిన నిధులను సమకూర్చుకునే విషయమై దృష్టిసారిస్తోంది. ఈ పథకాల అమలుకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, అందుకు అనుగుణంగా ఆదాయాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. అవసరమైతే ఇతర పథకాల అమలు విషయంలో ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ 6 గ్యారంటీ పథకాలను మాత్రం పటిష్టంగా అమలు చేసి ప్రజల మన్నలను పొందే విధంగా ముందుకు వెళ్లే దిశగా కృతనిశ్చయంతో ఉంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఆదాయ, వ్యయాల వాస్తవ లెక్కలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల ఆధారంగా కార్యాచరణను రూపొందించనుంది. వీటి ఆధారంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రాన్ని విడుదల చేసే ఆలోచనలో సర్కార్ ఉంది. ఈ నేపథ్యంలోనే సచివాలయంలో శనివారం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2014 జూన్ నుండి ఇప్పటి వరకూ రాష్ట్ర ఆదాయం, వ్యయం, తద్వారా ప్రభుత్వం, ప్రజలకు కలిగిన ప్రయోజనాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని కొత్తగా బాధ్యతలు చేపట్టిన తదుపరి జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీర్మానించారు. దీనిపై ఆర్థిక శాఖ అధికారులతో చర్చించారు. రాష్ట్రం 5.50 లక్షల కోట్ల రూపాయల అప్పుల్లో ఉండటం, వాటిని వేటి వేటికి వినియోగించారనేదానిపై క్షుణ్ణంగా నివేదికను రూపొందించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించినట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో నిధులు వినియోగం అయిన తీరుతెన్నులపై సమగ్ర వివరాలు అందివ్వాలని అధికారుల వద్ద స్పష్టం చేశారు. ఆదాయం కంటే వ్యయం పెరగడం, తెచ్చిన అప్పులకు వడ్డీల చెల్లింపు తదితర అంశాలపై కచ్చితమైన లెక్కలు అందివ్వాలని తేల్చిచెప్పినట్లు తెలియవచ్చింది. రాష్ట్రం ఏర్పడే నాటికి మిగుల్లో ఉన్న ఖజానా ఆర్థిక పరిస్థితి ఎందుకు అప్పుల్లోకి వెళ్లాల్సి వచ్చిందనేదానిపై సమగ్ర వివరాలు అందివ్వాలన్నారు. ప్రతీ నెలా ఉద్యోగులకు వేతనాలు ఒకటవ తేదీన ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించినట్లు సమాచారం. మానవ వనరులను బలోపేతం చేసుకోవడం వల్ల జీడీపీ పెరుగుతుందని అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రభుత్వ విజయానికి ఆర్థికశాఖే ఆధారమని స్పష్టం చేశారు. కమిట్మెంట్‌తో పనిచేస్తే ప్రభుత్వ లక్ష్యాలు ≫2

## ఏడుగురు ప్రభుత్వ సలహాదారులపై వేటు

**నియామకాలు రద్దుచేస్తూ ఉత్తర్వులు**

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సలహాదారులుగా ఉన్న వారందరినీ కొత్తగా వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.ఈవిధంగా తెలంగాణ సర్కార్‌లో ఉన్న ఏడుగురు సలహాదారుల నియామకాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. వీరిలో కేబినెట్ ర్యాంక్‌లో ఉన్న వ్యవసాయ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు,మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారునిగా వ్యవహరిస్తున్న సోమేశ్‌కుమార్, మైనార్టీ సంక్షేమం నిమిత్తం ప్రభుత్వ సలహాదారునిగా ఉన్న ఏకే ఖాన్, ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు రాజీవ్ శర్మ, పోలీస్ విభాగానికి సంబంధించి సలహాదారుడు అనురాగ్‌శర్మ(శాంతిభద్రతలు) ఉన్నారు. అలాగే ప్రభుత్వ సలహాదారులుగా వ్యవహరిస్తున్న జీఆర్ రెడ్డి(ఆర్థిక శాఖ) ఆర్ శోభ(అటవీ శాఖ) నియామకాలను కూడా రద్దు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేసింది.

## పశుసంవర్ధక శాఖలో ఫైళ్లు మాయం!

**మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డి కల్యాణ్ సహా మరికొందరిపై నాంపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు**

**పోలీసుల విచారణకు స్పందించని పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులు**

**హైదరాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** నగరంలోని శాంతినగర్‌లో గల పశుసంవర్ధక శాఖ ప్రధాన కార్యాలయంలో కీలక ఫైళ్లు గల్లంతవడంతో పాటు కార్యాలయంలో ని వస్తువులు అడ్డగోలుగా పడి వుండడం, సిసి కెమెరాలు ధ్వంసం అయి వుండడంపై ఆ శాఖ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్‌డి కల్యాణ్ సహా మరి కొందరిపై నాంపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. వివరాలు ఇలావున్నాయి. శాంతినగర్‌లోని పశు సంవర్ధక శాఖలో ఆ శాఖ మాజీ మంత్రి తలసాని శ్రీని వాస యాదవ్ కార్యాలయం కూడా వుండేది. అప్పట్లో సచివాలయం నిర్మాణంలో వుండడంతో శ్రీనివాస యాదవ్ తన పేషీని కొంత కాలం ఇక్కడ నిర్వహించే వారు. కాగా శ్రీనివాస యాదవ్ వద్ద ఓఎస్‌డి కల్యాణ్ అనే అధికారి పనిచేసేవారు. కాగా ఈ కార్యాలయంలో శుక్రవారం నాడు కొన్ని ఫైళ్లు కనిపించకుండా పోవడం, మరికొన్ని ఫైళ్లు చిందరవందరగా పడి వుం డడం, వస్తువులన్నీ అడ్డదిడ్డంగా వుండడం, ఆఖరుకు సిసి కెమెరాలు కూడా ధ్వంసం అయి వుండడంపై వాచ్‌మెన్ మండల రామస్వా మి శనివారం ఉదయం నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తాను వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న ఈ కార్యాలయంలో వస్తువులన్నీ చిందరవందరగా పడి వుండడాన్ని శుక్రవారం సాయంత్రంగమనించానని ఇదేవిషయమైఫిర్యాదు చేస్తున్నానని ≫2



**అంకెల గారడీగా నివేదికలు**

**ఆదాయంపై భారీ అంచనాలు**

**అయినా నష్టాల ఊబిలో డిస్కంలు**

**స్పష్టత లేని వ్యవసాయ విద్యుత్**

**ఇప్పటికే రూ.67 వేల కోట్లకు పైగా నష్టాలు**

## 'కరెంటు' లెక్కల గందరగోళం!

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల లెక్కలన్నీ గజిబిజి గందరగోళంగా తయారయ్యాయి. విద్యుత్ చార్జీలను పెంచుతుండగా, మరోపక్క అదనపు చార్జీలు, సెస్, లోడ్‌కు సంబంధించి అదనపు సొమ్ము వసూళ్ల పేరుతో కోట్ల రూపాయల రెవెన్యూ వస్తున్నా పంపిణీ సంస్థలు (డిస్కంలు) మాత్రం నష్టాల ఊబిలో కూరుకుపోవడం వెనుక మతలబు ఏమిటనేది సందేహాస్పదమవుతోంది. ప్రస్తుతం విద్యుత్ సంస్థల నష్టాలు దాదాపు 67 వేల కోట్ల రూపాయలకు పైగా ఉంటాయని అధికవర్గాలు చెబుతున్నాయి. కాగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో కరెంట్ బిల్లుల ద్వారా 43,221 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు అంచనా వేశాయి. 2023-24 సంవత్సరంలో డిస్కంలకు 54,060 కోట్ల రూపాయల మేర ఆదాయం అవసరమవుతుందని అంచనా వేశాయి. ఇందులో ఎస్పీడీసీఎల్‌కు 36,963 కోట్ల రూపాయలు,ఎన్పీడీసీఎల్‌కు 17,095 కోట్ల రూపాయలు రెవెన్యూ అవసరం ఉంటుందని లెక్కకట్టాయి. ఇక ఖర్చు విషయానికి వస్తే ఈరెండు డిస్కంలకు 43,525 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని అంచనా వేశాయి. మొత్తంగా రెండు పంపిణీ సంస్థలు 10,535 కోట్ల రెవెన్యూ లోటులో ఉంటాయని ఈ నివేదికలో వెల్లడించాయి. సబ్సిడీ విషయానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వం నుండి 10,535 కోట్ల రూపాయల మేర వస్తాయని అంచనా వేశాయి. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణలో విద్యుత్‌అవసరాలు, ఆదాయం, వ్యయం తదితర అంచనాల వివరాలను మార్చి నెలలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు డిస్కంలు సమర్పించిన నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంచేశాయి. ఇదే సమయంలో ప్రభుత్వం నుండి రావాల్సి బకాయిలుకూడా భారీగానే పెరుగుతున్నాయి. 2014 నాటికి విద్యుత్ పంపిణీ సంస్థలకు ప్రభుత్వ బకాయిలు 1,200 కోట్ల రూపాయలు ఉండగా, ఇప్పుడవి 67 వేల కోట్లకు పైగా పేరుకుపోయినట్లు ట్రాన్స్‌కో వర్గాలు అంగీకరిస్తున్నాయి. అయితే విద్యుత్ పంపిణీ సంస్థలు ఒక్క ఏడాదికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎంత సొమ్ము బకాయిలు పడిందనే అంశాన్ని విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు సమర్పిస్తున్న వార్షిక నివేదికలో చూపిస్తున్నా, మొత్తంగా పాత బకాయిలు ఎంత అనే వివరాలను ≫2




శనివారం హైదరాబాద్‌లో 'మహాలక్ష్మి ఉచిత బస్సు' పథకాన్ని ప్రారంభిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి, కొండా సురేఖ, సీతక్క,



శనివారం నిఖత్ జరీన్‌కు ఉచిత బస్సు టిక్కెట్‌ను అందజేస్తున్న సిఎం రేవంత్, ఆర్టీసీ ఎండి సజ్జనార్ తదితరులు

# 100 రోజుల్లో 6 గ్యారంటీలు

ముఖ్యమంత్రి తెలిపారు.

**ఫ్రీబస్ సర్వీసులో టికెట్టు కొని ప్రయాణించిన సిఎం**

ఆర్టీసి ఉచిత బస్సు ప్రయాణించిన అనంతరం అసెంబ్లీ నుంచి మంత్రులు, మహిళా నేతలు బస్సులో ట్యాంక్ బండ్ వరకు ప్రయాణించారు. మహిళల కోసం ప్రారంభించిన ఫ్రీ బస్సు సర్వీసులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదిరూపాయల టికెట్టు కొని ప్రయాణించారు.

అసెంబ్లీ ఆవరణ నుంచి బయలుదేరిన బస్సు టాంక్‌బండ్ అంబెద్కర్ విగ్రహం వరకు ప్రయాణం చేశారు. అక్కడి నుంచి తిరిగి అసెంబ్లీకి వస్తూ సిఎం రేవంత్‌రెడ్డి 10 రూపాయల బస్ టికెట్ కొన్నారు.

**నిఖత్ జరీనాకు రూ.2కోట్ల చెక్ అందజేత**

తెలంగాణ నిజామాబాద్ బిడ్డ బాక్సింగ్‌లో వరల్డ్ చాంపియన్, కామన్‌వెల్త్ గోల్డ్ మెడలిస్ట్ నిఖత్ జరీనాకు పారిస్ ఒలంపిక్స్ సన్నద్ధత కోసం రూ.2 కోట్లు చెక్‌ను సిఎం రేవంత్‌రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు సిఎస్ శాంతి కుమారి, ఆర్టీసి ఎండి సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఎమ్మెల్యేల ప్రమాణం

రామారావు పటేల్ శనివారం ప్రమాణస్వీకారానికి రాలేదు. బిజెపి శాసనసభ్యులు నేరుగా రాజ్‌భవన్ కు వెళ్ళారు. ఇందులో ఐదుగురు మాత్రమే కొత్తగాశాసనసభలో అడుగుపెడుతున్నవారు ఉన్నారు. శాసనసభ సాంప్రదాయాలను కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బిజెపి ఎమ్మెల్యేలు గవర్నర్ తమిళసై లేకపోవడంతో రాజ్‌భవన్ సెక్రటరీ వినతి పత్రం ఇచ్చినారు. బిజెపి ఎమ్మెల్యేలు సీనియర్లు కాదని మజ్లీస్ ఎమ్మెల్యేలను కావాలనే ప్రొటెం స్పీకర్ గా నియమించారని వారు ఆరోపించారు.

**అనారోగ్యం సాంకేతిక కారణాలతో గైర్హాజరైన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు**

భారత రాష్ట్ర సమితి అధినేత గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డి ఆరోగ్యకారణాల రీత్యా గైర్హాజరైనారు. కెసిఆర్‌కు శస్త్ర చికిత్స జరగడంతో ఆయన కుమారుడు సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారక రామారావు కూడా ఆసుపత్రిలో వుండటంతో ఆయన కూడా ప్రమాణం చేయలేకపోయారు. సికిందరాబాద్ ఎమ్మెల్యే టి.పద్మారావు, బత్తుల లక్ష్మారెడ్డిలు కూడా ప్రమాణస్వీకారానికి రాలేదు. ఎమ్మెల్యేలుగా గెలిచిన ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడికౌశిక్‌రెడ్డి, పల్లారాజేశ్వర్‌రెడ్డిలు ప్రమాణం చేయలేదు. ఎమ్మెల్సీలుగా రాజీనామా చేయలేదనే సాంకేతిక కారణాలు కారణంగా వారు ప్రమాణం చేయలేదు.

**పటాన్‌చెరు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహచరుల సహకారంతో ప్రమాణస్వీకారం**

పటాన్‌చెరు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహచరుల సహకారంతో ప్రమాణస్వీకారం చేశారు. ఆయన కుడిచేయి కాలు అనారోగ్యం కారణంగా అచేతనంగా మారడంతో అడుగుతీసి అడుగు వేయడం ఇబ్బంది పడ్డారు. ఆయన ఎడమచేతితో తన సంతకం చేశారు. ప్రొటెంస్పీకర్ అక్బరుద్దీన్ కూడా సీటుపై నుంచి లేచి వచ్చి ఆయనకు చేయూత ఇచ్చారు. సహచర శాసనసభ్యులు అసెంబ్లీ సిబ్బందిఆయను సహకరించారు. ముషిరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ కూడా సహచర ఎమ్మెల్యేలు తోడుగా నిలబడి సహకరించారు.

**తెలుగులోనే అత్యధిక ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం**

తెలంగాణ శాసనసభలో 100 మంది శాసనసభ్యులు ప్రమాణం చేయగా అందులో 88 మంది తెలుగులో ప్రమాణం చేయగా ఆంగ్లం ఉర్దూలో ఆరుగురు చొప్పున మొత్తం 12 మంది ప్రమాణం చేశారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రమాణ స్వీకారంకు లేవగానే నవ్వులు విరిసాయి. ఆయన ప్రమాణస్వీకారంకు ముందు రెండు సార్లు తరువాత రెండు సార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నమస్కరించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ప్రమాణస్వీకారం చేయగానే కొండసురేఖ సీటు నుంచి లేచి ఆమెను ఆప్యాయంగా దగ్గరకు తీసుకొని శుభాశిస్సులు తెలిపారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పేరుకు బదులు జూపల్లిని ముందు పిలిచి తరువాత సవరించుకొని జూపల్లి కృష్ణారావు కంటే ముందు శ్రీధర్ బాబుచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆదిశ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేసి వస్తువుంటే దానం నాగేందర్ ఆప్యాయంగా ఆయనకు షేక్ హాండ్ ఇచ్చారు.

**సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రమాణస్వీకారం**

సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ప్రమాణం చేయించారు. కాంగ్రెస్ పార్టీ అలయన్స్‌తో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి గెలుపొందారు. సిపిఐ నాయకులు చాడ వెంకటరెడ్డి తదితరులు కూడా హాజరైనారు.

# పశుసంవర్ధక శాఖలో ఫైళ్లు మాయం!

అతను తెలిపాడు. ఈ కార్యాలయం తాళాలు వేసి వుండగా కిటికి గ్రిల్స్ తొలగించి ఎవరో ప్రవేశించి ఈ నేరానికి పాల్పడినట్లుగా అతను తెలిపాడు. ఇదే సమయంలో శుక్రవారం సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో ఓఎస్‌డి కల్యాణ్‌తో పాటు, కంప్యూ టర్ ఆపరేటర్లు మోహన్ ఇలిజా అటెండర్లు వెంకటేష్, ప్రశాంత్‌లు కార్యాలయం వద్ద వుండడం తాను గమనించానని వాచ్‌మెన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కార్యా లయంలో ఫైళ్లు గల్లంతవడానికి వీరే కారణమై వుంటారని వాచ్‌మెన్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కాగా ఈ ఫిర్యాదు మేరకు వీరందరిపై ఐపిసి 409, 427, 448, 477, 109, రెడ్‌విత్ 34 కింద కేసు నమోదు చేశారు. కాగా ఈ గోల్‌మాల్ వ్యవహారంపై నాంపల్లి పోలీసులు మరింత సమాచారం కోసం పశు సంవర్ధక శాఖ ఉన్న తాధికారులను ఫోన్‌లో పలుమార్లు సంప్రదించగా వారు కనీసం స్పందించక పోవడం గమనార్హం. కాగా ఈ ఘటన నగరంలో కలకలం రేపింది. రాష్ట్రంలో బిఆర్‌ఎస్ సర్కారు కూలిపోయి కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయ్యాక పశు సంవర్ధక శాఖలో ఫైళ్లు గల్లంతయిన ఉదంతం పోలీసు కేసు వరకు వెళ్లడం సంచలనం రేపింది.

# మూడు రాష్ట్రాల్లో ఐటి సోదాలు ముమ్మరం.. రూ.290 కోట్లు స్వాధీనం

**భువనేశ్వర్, డిసెంబరు 9:** మూడురాష్ట్రాల్లో కొనసాగుతున్న ఐటి దాడులు ఇపుడు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ఒడిశాలోని ఒక డిస్టిలరీ యజమాని ఇల్లు, ఫ్యాక్టరీలు, ఇతర ఆవరణలపై ఏకకాలంలో దాడిచేసిన అధికారులు 290 కోట్ల రూపాయలను గుర్తించి స్వాధీనంచేసుకున్నారు. భారీ మొత్తంలో నగదు లభించడంతో వాటిని లెక్కపెట్టడమే రోజులుపట్టేట్లుగా ఉంది. మూడుప్రాంతాల్లో ఏడు గదులు, తొమ్మిది లాకర్లను ఇంకా తనిఖీలుచేయాల్సి ఉందని ఐటి అధికారులు చెపుతున్నారు. కప్‌బోర్డుల్లో నగదును నిక్షిప్తంచేసారు. ఇతరప్రాంతాల్లోకూడా నగదు ఆభరణాలు మరింతగా లభించాయి. దేశంలో ఇటీవలికాలంలో భారీ మొత్తంలో లభించిన నగదుగా చెపుతున్నారు. లెక్కలు లేలని ధనానికి ఫ్యాక్టరీ యజమాని వివరాలు అందించాల్సి ఉంది.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:09/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 313408
2nd Prize Rs.7000/- 17681
3rd Prize Rs.3500/-
09821 16392 17930 27643 34153
63023 70350 72781 73695 83711
4th Prize Rs.200/-
0040 1443 2643 4975 6409 6781 7376
7628 8722 9452
5th Prize Rs.100/-
0893 2411 2442 2828 3429 4446 4460
5567 6368 9073
6th Prize Rs.50/-
0191 1693 3271 4771 6020 7670 9282
0254 1750 3349 4812 6073 7732 9403
0343 1822 3461 4887 6244 7901 9412
0465 2181 3598 4904 6364 7948 9419
0859 2186 3709 4937 6373 7954 9530
0886 2214 3714 4949 6385 8108 9542
0983 2246 3735 4950 6408 8302 9720
1139 2281 3753 4959 6492 8459 9824
1212 2578 3822 5110 6942 8547 9826
1252 2580 4032 5177 7058 8749 9993
1325 2757 4101 5311 7106 8809
1400 2806 4172 5665 7252 8831
1538 2880 4336 5684 7380 8891
1554 2925 4523 5703 7399 9077
1653 3227 4594 5980 7475 9214

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 999905
2nd Prize Rs.7000/- 60761
3rd Prize Rs.3500/-
28655 37402 63981 64339 64865
66609 72415 79906 81493 95432
4th Prize Rs.200/-
2086 2571 2746 3530 4231 7020 7631
8080 8152 9196
5th Prize Rs.100/-
1703 1854 1909 4222 4337 7391 8369
8794 9612 9636
6th Prize Rs.50/-
0037 1583 3466 5009 6533 8349 9204
0113 1625 3587 5174 6584 8355 9274
0215 1664 3609 5189 6716 8460 9338
0249 1897 3665 5200 6804 8465 9387
0403 2321 3669 5260 6962 8479 9508
0501 2331 3939 5287 7011 8490 9728
0748 2424 4005 5439 7121 8661 9741
0860 2486 4063 5621 7248 8698 9898
0870 2591 4154 5810 7259 8705 9932
0875 2648 4199 5898 7374 8736 9936
0877 2714 4347 5973 7498 8975
0985 2999 4753 5990 7754 9008
1020 3105 4820 6037 8176 9022
1235 3106 4835 6118 8247 9039
1280 3393 4959 6355 8272 9074

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:09/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 385829
2nd Prize Rs.7000/- 53491
3rd Prize Rs.3500/-
02556 05287 08847 42767 63836
65431 83143 91884 94095 95746
4th Prize Rs.200/-
2506 2918 3215 4270 4666 4954 6194
6835 7887 9736
5th Prize Rs.100/-
0019 1780 4382 4778 5105 5114 5556
7532 7920 9400
6th Prize Rs.50/-
0061 1299 2712 4400 5710 7226 8797
0165 1403 2878 4541 5748 7262 8833
0288 1656 2885 4702 5837 7359 8857
0314 1674 3013 4844 5926 7413 8915
0370 1796 3381 4854 5938 7662 9094
0381 1858 3822 4892 5940 7943 9218
0431 1872 3835 5091 6029 7980 9314
0479 2004 3926 5299 6065 8074 9660
0503 2132 3974 5333 6307 8236 9731
0663 2290 3977 5340 6441 8328 9775
0703 2428 3987 5450 6596 8410
0775 2533 4004 5488 6717 8494
0835 2592 4036 5563 6935 8530
0993 2653 4109 5574 7001 8575
1150 2665 4337 5608 7184 8710

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 229782
2nd Prize Rs.7000/- 83564
3rd Prize Rs.3500/-
15685 33379 37242 39379 42508
50895 55848 64304 80280 87755
4th Prize Rs.200/-
0624 2242 3558 3877 4860 5514 5963
7235 7717 8356
5th Prize Rs.100/-
0019 1299 4115 4651 4912 5504 7127
7429 8187 9654
6th Prize Rs.50/-
0034 1747 2654 4150 6043 7504 8899
0160 1842 2672 4270 6211 7514 8922
0164 1890 2851 4292 6241 7772 9133
0194 1900 3001 4313 6389 7813 9147
0596 2048 3035 4655 6506 7830 9167
0701 2262 3181 4716 6635 7851 9294
1060 2278 3184 4900 6830 8107 9649
1068 2306 3232 5104 6857 8177 9756
1260 2405 3398 5112 6859 8290 9898
1313 2420 3479 5326 6893 8448 9999
1470 2425 3595 5399 6957 8451
1525 2509 3660 5487 7187 8580
1541 2544 3904 5558 7398 8632
1618 2611 3981 5587 7403 8821
1671 2649 4072 5649 7485 8835

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:09/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 491219
2nd Prize Rs.7000/- 48064
3rd Prize Rs.3500/-
10119 23315 24009 47450 56449
72405 73921 76338 77723 78464
4th Prize Rs.200/-
0019 0815 2124 2439 3189 4896 5052
5286 6331 8142
5th Prize Rs.100/-
0241 1835 2899 3388 3565 3870 4643
5627 8339 8743
6th Prize Rs.50/-
0109 2241 3735 5197 6784 7742 8971
0286 2266 3773 5260 6807 7749 9008
0432 2390 3845 5300 6850 7814 9012
0617 2466 3896 5355 6851 7984 9185
0690 2513 3967 5485 6854 8103 9252
0695 2529 4210 5520 6892 8253 9370
0733 2796 4339 5562 7124 8368 9430
1061 3022 4343 5615 7206 8378 9755
1395 3040 4371 5695 7297 8476 9796
1545 3158 4605 6131 7468 8542 9903
1712 3171 4642 6207 7567 8554
1811 3234 4877 6255 7591 8577
1834 3338 4929 6323 7614 8611
1974 3457 5001 6525 7616 8791
2194 3660 5074 6606 7689 8917

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 795332
2nd Prize Rs.7000/- 19521
3rd Prize Rs.3500/-
05306 20243 20488 25718 32437
40536 47971 56575 67404 89921
4th Prize Rs.200/-
0005 0501 0698 1341 2403 5107 5205
5610 8863 9423
5th Prize Rs.100/-
0265 1093 1458 3715 4690 5366 6981
7462 8183 8273
6th Prize Rs.50/-
0013 1027 2221 3686 5330 6814 8056
0031 1079 2252 3713 5431 6831 8119
0068 1094 2397 3818 5471 7171 8520
0073 1143 2413 3824 5715 7323 8543
0149 1279 2511 3868 6079 7359 8548
0246 1586 2536 3995 6088 7461 8616
0253 1607 2726 4092 6121 7491 8739
0279 1710 2799 4420 6134 7521 8785
0411 1771 2861 4427 6380 7588 8809
0436 1846 2897 4437 6434 7644 9451
0686 1879 3105 4525 6599 7652
0702 1888 3136 4633 6608 7728
0761 1889 3255 4699 6662 7995
0922 2126 3394 4927 6669 8021
1007 2168 3576 5170 6802 8023

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:09/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 622747
2nd Prize Rs.7000/- 57073
3rd Prize Rs.3500/-
20152 31502 54965 62286 66782
73866 75357 85751 91342 93487
4th Prize Rs.200/-
1270 2707 3608 4133 4854 4981 5479
7025 8573 8758
5th Prize Rs.100/-
1942 3459 3549 4220 4259 5335 5730
8264 8718 9021
6th Prize Rs.50/-
0142 2216 3935 5580 6644 8208 8972
0512 2223 4074 5600 6653 8382 9036
0562 2355 4137 5650 6870 8429 9116
0670 2469 4490 5793 6895 8452 9261
1037 2972 4503 5839 6903 8456 9429
1473 2989 4575 5871 6914 8469 9536
1548 3080 4618 5928 6990 8541 9541
1668 3415 4628 5986 7003 8550 9718
1693 3477 4680 6098 7115 8552 9875
1738 3705 4683 6116 7332 8643 9938
1748 3740 4824 6173 7577 8652
1803 3807 4985 6191 7788 8764
1820 3828 5184 6255 7804 8886
1864 3881 5242 6373 7942 8927
2205 3887 5359 6378 8185 8939

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 173633
2nd Prize Rs.7000/- 72710
3rd Prize Rs.3500/-
10988 33151 34558 50159 51979
53452 58477 63283 67339 98356
4th Prize Rs.200/-
1406 1503 1924 2229 3491 3567 5423
6183 7662 8952
5th Prize Rs.100/-
0311 4519 4930 4937 5311 5486 5853
6414 7293 7944
6th Prize Rs.50/-
0044 0932 2599 3746 5401 7663 9199
0205 1026 2625 3902 5567 7890 9285
0244 1081 2808 4127 5668 7896 9419
0284 1380 2809 4175 5675 8073 9454
0351 1512 2828 4212 5685 8193 9475
0463 1653 2921 4232 5774 8352 9586
0565 1759 3035 4257 5807 8482 9770
0618 1798 3153 4289 5842 8569 9786
0627 1966 3263 4339 6210 8653 9821
0635 2027 3279 4352 6221 8722 9877
0676 2187 3350 4403 6462 8758
0682 2275 3423 4492 6496 8783
0718 2302 3424 4547 6641 9061
0807 2364 3465 4585 7186 9086
0905 2491 3503 4954 7507 9133

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:09/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 822546
2nd Prize Rs.7000/- 36921
3rd Prize Rs.3500/-
16102 19087 22348 30348 30624
34981 52820 74880 78151 89244
4th Prize Rs.200/-
0547 1289 3182 3353 4483 5399 5855
6092 6380 9523
5th Prize Rs.100/-
0369 1061 3106 4138 5554 6488 6782
7356 7497 7844
6th Prize Rs.50/-
0128 1237 3523 4413 7026 8003 8825
0163 1248 3740 4648 7056 8083 8846
0195 1447 3864 4773 7146 8102 8990
0207 1483 3898 4987 7169 8183 9030
0370 1530 3902 5375 7216 8262 9224
0462 1710 3904 5527 7258 8319 9412
0530 1767 3923 5663 7285 8321 9463
0588 1811 3935 5827 7349 8369 9607
0605 2005 3944 5830 7478 8554 9616
0627 2191 3972 5873 7586 8560 9728
0911 2284 4051 6170 7612 8759
1109 2445 4105 6311 7797 8779
1145 2686 4106 6568 7859 8795
1160 2819 4139 6627 7866 8808
1229 3354 4195 6717 7885 8814

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 943361
2nd Prize Rs.7000/- 56596
3rd Prize Rs.3500/-
21950 32682 41198 41505 45204
53142 59769 64406 76250 99577
4th Prize Rs.200/-
0875 1913 2087 3701 4968 5728 6262
6508 9386 9712
5th Prize Rs.100/-
0454 0983 1561 2582 2748 3516 3996
4557 5750 9068
6th Prize Rs.50/-
0165 1328 2835 5040 5766 7078 8481
0314 1451 3124 5052 5771 7106 8501
0413 1482 3159 5129 5869 7217 8611
0439 1707 3189 5147 5871 7360 8885
0516 1807 3230 5236 6066 7558 8949
0524 1808 3332 5244 6117 7669 9184
0526 1818 3439 5415 6273 7753 9355
0551 1879 3592 5445 6297 7776 9555
0636 2004 3613 5476 6545 7890 9905
0843 2031 3838 5519 6562 7994 9929
0862 2122 3881 5522 6590 7995
0981 2359 4633 5557 6654 8098
1027 2439 4730 5644 6691 8187
1181 2565 4894 5720 6910 8304
1247 2569 4961 5729 6917 8314

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:09/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 952466
2nd Prize Rs.7000/- 85150
3rd Prize Rs.3500/-
17767 28263 28723 39438 41118
52212 63363 74223 85669 96438
4th Prize Rs.200/-
0007 0443 1109 1227 3008 5155 8367
8845 8968 9277
5th Prize Rs.100/-
0499 0693 1143 1502 2151 2781 6358
6651 6866 7587
6th Prize Rs.50/-
0023 1905 2927 4751 6075 7743 8926
0169 2109 2964 4760 6280 7755 9429
0295 2239 3018 4764 6520 7839 9432
0566 2255 3226 4868 6677 7843 9447
0819 2340 3431 4896 6700 7847 9655
1074 2443 3551 5116 6760 8021 9680
1119 2496 3559 5119 6781 8035 9757
1322 2533 3881 5156 6798 8161 9793
1413 2577 3964 5306 7212 8173 9888
1724 2591 3996 5539 7253 8351 9989
1796 2600 3997 5634 7426 8424
1811 2609 4147 5643 7504 8450
1848 2903 4174 5731 7571 8552
1877 2914 4200 5850 7649 8573
1880 2923 4640 5974 7664 8782

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 816925
2nd Prize Rs.7000/- 62107
3rd Prize Rs.3500/-
16422 27632 38937 49330 51401
62594 73229 73813 84749 95715
4th Prize Rs.200/-
0636 1721 4738 5625 6022 6494 6589
7538 7858 8333
5th Prize Rs.100/-
0405 2004 2289 2363 4221 4532 5574
5896 7207 9412
6th Prize Rs.50/-
0146 1666 3679 5360 6991 8071 9270
0372 1690 3681 5412 7014 8391 9290
0538 1754 3936 5476 7120 8399 9414
0749 1840 4149 5514 7122 8414 9415
0778 2091 4214 5712 7124 8433 9620
0784 2233 4292 5746 7149 8530 9696
1006 2239 4527 5779 7218 8585 9828
1056 2395 4622 5780 7355 8595 9836
1059 2411 4743 5878 7480 8678 9930
1153 2457 4831 5944 7550 8759 9943
1259 2535 4871 5978 7711 8835
1386 2651 4909 6107 7792 8863
1583 2702 5227 6366 7844 9102
1643 2788 5236 6514 7970 9187
1647 3499 5272 6916 8017 9269



శనివారం రాజ్‌భవన్‌లో అక్బరుదీన్ చేత ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ తమిళిసై. చిత్రంలో సిఎం రేవంత్, మాజీ స్పీకర్ పోచారం తదితరులు

# ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ప్రమాణ స్వీకారం

## హాజరైన సిఎం రేవంత్, పోచారం, హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్9:** ఎంఐఎంకు చెందిన చంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో శనివారం ఉదయం 8-30 గంటలకు గవర్నర్ తమిళిసై... అక్బరుద్దీన్‌తో ప్రమాణం చేయించారు. సాధారణంగా సీనియర్ సభ్యులకు ప్రొటెం స్పీకర్ బాధ్యతలు అప్పగిస్తుంటారు. ఇందులో భాగంగా ఆ బాధ్యతలు నిర్వహించాలని అక్బరుద్దీన్ కోరగా అందుకు ఆయన అంగీకరించారు. ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మాజీ మంత్రి హరీశ్‌రావు,సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

# సిఎం పేషీలో ప్రోటోకాల్ ఆఫీసర్ పేరిట అమాయకులకు టోకరా

## రాచకొండ పోలీసులకు చిక్కిన కేటుగాడు

**హైదరాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** ఎంటెక్ చదువుతున్న ఓ విద్యార్థి తనను తాను తెలంగాణ సిఎం పేషీలో ప్రోటోకాల్ అధికారిగా చెప్పుకుంటూ అమాయకుల ను నిండా ముంచుతున్న వైనం ఇది. దీనిపై ఫిర్యాదు అందున్న రాచకొండ పోలీసులు సదరు మోసగాడి ఆటకట్టించడంతో పాటు అతని వద్ద వున్న నకిలీ వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను వనస్థలిపురం ఎసిపి పురుషోత్తం రెడ్డి శనివారం నాడు మీడియాకు వెల్లడించారు. ఎపిలోని భీమవరం ప్రాంతానికి చెం దిన బుసి ప్రవీణ్ సాయి (23) ఎంటెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. అయితే ఇదే సమయంలో ఇతను కొంతకాలంగా వున్నట్లుండి అమాయకులను మోసం చేయసాగాడు.

ఇందుకోసం తనను తాను తెలంగాణ సిఎంఒ కార్యాలయంలో ప్రోటోకాల్ ఆఫీసర్‌గాననూ, హోం మంత్రి వద్ద ఉన్నతాధికారిగానూ చెప్పుకునే వాడు. కొ న్నిరోజుల క్రితం ప్రవీణ్ సాయి వనస్థలిపురం నివాసి అనిల్‌తో పరిచయం కాగా అతనికి కూడా తాను సిఎం కార్యాలయంలో ప్రోటోకాల్ అధికారిగా చెప్పుకున్నాడు. ఇదే సమయంలో నకిలీ నంబర్ ప్లేట్లతో వున్న కారుతో పాటు తప్పుడు ఐడి కార్డులు, పోలీసు లోగోలు ఇతర వస్తువులను అనిల్‌కు చూపించి అతన్ని బురిడి కొట్టించాడు. అ బ్దుల్లాపూర్‌మెట్‌లో ఖరీదైన సర్కారు స్థలం తక్కువ ధరకు ఇప్పిస్తానని నమ్మించి అనిల్ వద్ద నుంచి ఫోన్ పే ద్వారా రెండు లక్షల పది వేల రూపాయలు, వ్యక్తి గతంగా ఆరు లక్షల రూపాయలు తీసుకున్నాడు. అయితే ఎంతకు భూమి రాకపోవడంతో బాధితుడు అనిల్ తాను పనిచేసే టాక్స్ కన్సల్‌టంట్ వెంకటేశ్వరరావుకు ఈ విషయం చెప్పాడు. దీంతో ఆయన దీనిపై పోలీసులకు పిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన ఎల్‌బి నగర్ ఎస్‌ఒటి పోలీసులు ప్రవీణ్ సాయి గురించి వివరాలు సేకరించగా అతనో 420గా తేలింది. ప్రవీణ్ సాయిని శనివారం ఉదయం అబ్దుల్లాపూర్‌మెట్‌లో అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సిఎంఒ కార్యాలయంలో ప్రోటోకాల్ అధికారిగా చెప్పుకునే నకిలీ గుర్తింపు కార్డులు, నిఘా విభాగంలో పనిచేస్తున్నట్లు నకిలీ పత్రాలు, ఎంఎల్ఎ కార్ పాస్ స్టిక్కర్లు, హోం మంత్రి లెటర్ ప్యాడ్‌లు, పోలీసు లోగో స్టిక్కర్లు, లాప్‌టాప్, రెండు వైర్‌లెస్ సెట్లు, తప్పుడు పత్రాలతో వున్న ఇన్నోవా వాహనం, రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచా రణ నిమిత్తం అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులకు అప్పగించారు. కాగా ఈ కేటుగాడిపై ఇంతకు ముందు ఇదే తరహాలో కూకట్‌పల్లిలో రెండు, సైఫాబాద్, ఎసిబి కార్యాలయ ం. బేగంపేట్, అంబర్‌పేట్‌లో ఒక్కో కేసు వుంది. ఇక్కడ కూడా ఇదే తరహాలో అమాయకులను మోసం చేసినట్లు తేలింది.

## వారం - వర్జ్యం

తేది : 10-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
త్రయోదశి ఉ.6.54, స్వాతి ఉ.11.50,
వ.సా.5.31-7.09,
దు.సా.4.05-4.49
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆత్మీయ వర్గానికి మీవంతు సహాయ సహకారాలను అందిస్తారు. ఆర్థిక పురోగతిని సాధిస్తారు.

**వృషభం :** బాకీలను కొంత వరకు తీరుస్తారు. కీడెంచి మేలెంచమన్న విధంగా ఆలోచనలు సాగిస్తారు.

**మిథునం :** గృహ నిర్మాణ సంబంధమైన విషయాలు వేగం పుంజుకుంటాయి. వస్త్ర యోగం.

**కర్కాటకం :** వ్యక్తిగత పురోభివృద్ధిని సాధించడానికి ప్రాముఖ్యతనిస్తారు. హాస్య ప్రియత్వం కలిగి ఉంటారు.

**సింహం :** అనుకున్న చోట అనుకున్న విద్యను అభ్యసించడానికి అవకాశాలు కలిసి వస్తాయి.

**కన్య :** మిత్ర బృందాలతో కలిసి వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. క్రీడల పట్ల ఆసక్తిని కలిగి ఉంటారు.

**తుల :** భాగస్వామ్య వ్యాపారస్తులకు ప్రతి కూలం. సంస్థాపరమైనటువంటి చర్చలను సాగిస్తారు. దైవదర్శనం.

**వృశ్చికం :** పలుకుబడిని ఉపయోగించి పనులను సానుకూల పరచుకోగలుగుతారు. ధనలాభం.

**ధనుస్సు :** సుదూరప్రాంత ప్రయాణాలలో సాంకేతిక లోపాలు చోటు చేసుకుంటాయి.

**మకరం :** కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలకు ప్రాముఖ్యతనిస్తారు. రహస్య ఋణం చేస్తారు.

**కుంభం :** ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. లిఖిత పూర్వక వ్యవహారాలను సాగిస్తారు.

**మీనం :** ఇతరుల ప్రమేయం లేకుండానే ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# 'కరెంటు' లెక్కల గందరగోళం!

మాత్రం పేర్కొనకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోపక్క వ్యవసాయ ఉచిత విద్యుత్ నిమిత్తం ఏటా 12 వేల కోట్ల రూపాయలను వ్యవసాయ సబ్సిడీ కింద ప్రభుత్వం చెల్లిస్తోంది. ఇదే సమయంలో రాష్ట్రంలో 6 లక్ష వ్యవసాయ విద్యుత్ బోర్లకు ఎంత కరెంట్ ఖర్చవుతుందనేదానిపై కచ్చితమైన లెక్కలు మాత్రం సంబంధిత అధికారుల వద్ద లేకపోవడం విశేషం. తెలంగాణలో దక్షిణ విద్యుత్ తెలంగాణ పంపిణీ సంస్థ, ఉత్తర విద్యుత్ తెలంగాణ పంపిణీ సంస్థలు ఇప్పటి వరకూ వ్యవసాయానికి ఇస్తున్న విద్యుత్‌పై అంచనాల లెక్కలే చెబుతున్నాయని తప్ప స్పష్టమైన, కచ్చితమైన వివరాలను మాత్రం వెల్లడించడం లేదు.

ఈ అంచనాల ఆధారంగానే మొత్తం విద్యుత్ లో అంటే వ్యవసాయ, వ్యవసాయేతర, పరిశ్రమలు, గృహ అవసరాలు అన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఇందులో సగటున 36 శాతం మేర వ్యవసాయానికి ఇస్తున్నట్లు లెక్కకడుతున్నాయి. ఆమేరకు ప్రభుత్వం నుండి సబ్సిడీలు పొందుతున్నాయి. వాస్తవం గా వ్యవసాయానికి ఎంత కరెంట్ ఖర్చవు తుందో కచ్చితమైన లెక్కలు ఉన్నట్లయితే ఆ మేరకు సబ్సిడీ కింద ప్రభుత్వం నుండి నిర్దిష్ట మొత్తాన్ని వసూలు చేయాల్సి ఉంటుంది. కానీ ఇది జరగడం లేదని, అందుకే ఈ లెక్కలు తెలుసుకునేందుకు వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ రాష్ట్ర విద్యుత్ డిస్కంలను పలు మార్లు ఆదేశించినా వాటిని అవి పట్టించుకోవడం లేదనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. ఇక ఎత్తిపోతల పథకాలు, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇలా ప్రభుత్వ శాఖల నుండి దాదాపు 25 వేల కోట్ల రూపాయల మేర విద్యుత్ వాడకానికి సంబంధించిన బకాయిలు డిస్కంలకు రావాల్సి ఉన్నట్లు అంచనా. ఈ నేపథ్యంలో నూతన ముఖ్యమంత్రి విద్యుత్ సంస్థలపై సమీక్ష జరపడం విశేషం.

# రూ. 5.50 లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రం

నెరవేరుతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, కార్యదర్శి టి.కె. శ్రీదేవి, జాయింట్ సెక్రటరీలు కృష్ణ భాస్కర్, కె.హరిత, అడిషనల్ సెక్రటరీ ఆర్.రవి, వివిధ శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.



శనివారం అసెంబ్లీ హాల్‌లో ప్రమాణస్వీకారం చేస్తున్న కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు వరుసగా.. కాంగ్రెస్ పార్టీకి చెందిన జి.వివేక్, సుదర్శన్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, జి.ప్రసాద్, బిఆర్ఎస్‌కు చెందిన సిహెచ్ మల్లారెడ్డి, టి హారీశ్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ప్రశాంత్‌రెడ్డి, సబితాఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, సిపిఐకి చెందిన కూనంనేని సాంబశివరావు

# తొలుత హోంశాఖ ప్రక్షాళన!

## సిఎం రేవంత్ వారం రోజుల్లో డిజిపి కార్యాలయాన్ని సందర్శించే అవకాశం



**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో హోం శాఖ బాధ్యతలను సిఎం రేవంత్ రెడ్డి స్వయంగా నిర్వహించాలని నిర్ణయించడంతో ఈ విభాగం సమీక్షకు ఉ న్నతాధికారులు ఏర్పాట్లు చేయసాగారు. రాష్ట్రంలో హోం శాఖ బాధ్యతలను సిఎంగా వున్న నేత స్వయంగా పర్యవేక్షించడం తొలిసారిగా చెప్పాలి. ఆ మాటకు వస్తే ఉమ్మడి ఎపి హయాంలో కూడా దశాబ్దాలుగా హోం శాఖ బాధ్యతలను సిఎం స్వయంగా నిర్వహించిన దాఖలాలు లేవనే చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక దశాబ్ద కాలంగా హోం శాఖ బాధ్యతలను మరో నేతకు అప్పగించగా ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పాటైన కొత్త ప్రభుత్వంలో హోం శాఖ బాధ్యతల ను సిఎం రేవంత్ రెడ్డి తానే నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన ప్రతీసారి ఆయా శాఖలకు చెందిన మంత్రులు తమ విభాగాలపై సమీ క్ష జరిపే ఆనవాయితీ వుండగా ఇది ఈసారి కూడా ఇది మొదలయ్యింది. కొత్త మంత్రులకు శనివారం నాడు అధికారికంగా శాఖలు కేటాయించడం పూర్తయ్యాక ఆయా శాఖలకు చెందిన అధికారులతో మంత్రులు సమీక్షలు మొదలుపెట్టారు. హోం శాఖ వరకు వస్తే దీని బాధ్యతలను సిఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నం దున ఈ విభాగం స మీక్షను ఆయన అసెంబ్లీ సమావేశాల తరువాత పూర్తిస్థాయిలో చేబట్టే వీలుంది. ఇదే సమయంలో సిఎంతో పాటు హోం మంత్రి హోదాలో రేవంత్ రెడ్డి వారం రోజుల్లో డిజిపి కార్యాలయాన్ని సందర్శించే వీలుంది. అదే రోజున సిఎం రేవంత్ రెడ్డికి డిజిపి కార్యాలయంలో సాయుధ పోలీసుల శాల్యూట్ స్వీకరించి ఉన్నతాధికారులతో భేటీ అయ్యే వీలుంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఇద్దరు నేతలు హోం మంత్రులుగా వ్యవహరించగా ఈసారి ఏకంగా సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే ఈ విభాగం కొనసాగనుంది. తెలంగాణ రాష్ట్రంలో మొదటి హోం మంత్రిగా కార్మిక నేత దివంగత నాయిని నరసింహా రెడ్డి వ్యవహరించారు. ఆయన ఎంఎల్‌సిగా వున్నారు. ఆ తరువాత కూడా ఎం ఎల్‌సిగానే వున్న మహమూద్ అలీ హోం మంత్రిగా వున్నారు. ఇద్దరు నేతలు హైదరాబాద్‌కు చెందిన వారే కావడం గమనార్హం. నాయిని హయాంలో హోం శాఖకు స ంబంధించి ఆయన స్వయంగా కీలక నిర్ణయాలు తీసుకునే వారు. ఎన్నో సందర్భాలలో నాయిని మీడియా సమావేశాలు నిర్వహించి హోం శాఖపై తనకున్న పట్టును తె లిపేవారు, ఆయన హయాంలోనే రాష్ట్రంలో తొలిసారిగా ఎస్ఐగా భర్తీ అయి నాన్ కేడర్ ఎస్‌పి వరకు ఎదిగిన అధికారులకు జిల్లాల ఎస్‌పిలుగా నియమించే ఆనవాయి తీ ఏర్పడింది. ఇది ఇప్పటికీ కొనసాగుతోంది. అప్పట్లో అక్రమ సంబంధం కేసులో అరెస్టయిన ఇద్దరు పోలీసు అధికారులను నాయిని సస్పెండ్ చేయడంతో పాటు పోలీసు శాఖలో ఇటువంటి వాటిని సహించేది లేదని స్వయంగా తేల్చిచెప్పారు. నాయిని నరసింహా రెడ్డి హోం మంత్రిగా బాధ్యతలు చేబట్టిన మహమూద్ అలీ హోం శాఖ కు సంబంధించి ఒక్కసారి కూ డా మీడియా సమావేశం నిర్వహించలేదు. ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహించినా మీడియాకు వివరాలు వెల్లడించిన ఉదంతాలు లే వు. ఇలా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పదేళ్ల కాలంలో ఇద్దరు హోం మంత్రులు పనిచేయగా ఈసారి ఈ శాఖ బాధ్యతలను సిఎం రేవంత్ రెడ్డి స్వయంగా చేబట్టడ ంతో పోలీసు శాఖతో పాటు జైళ్లు, అగ్నిమాపక విభాగం అజమాయిషీ అంతా సిఎం పర్యవేక్షణలోనే వుండనుంది. మామూలుగా కొత్త సర్కారు ఏర్పాటు కాగానే అన్ని శాఖల పర్యవేక్షణ తరహాలో హోం శాఖను కూడా ఆ విభాగం మంత్రి సమీక్షిస్తుండగా ఈసారి సిఎం రేవంత్ ఈ విభాగాన్ని చూడనున్నారు. హోం శాఖ సమీక్ష ఎప్పుడ నే దానిపై పోలీసు, జైళ్లు, అగ్నిమాపక విభాగాల ఉన్నతాధికారులు చెప్పడం లేదు. ఇందులో పోలీసు శాఖది ముఖ్యమైన భూమిక అయినందున ఈ విభాగం సమీక్షను సిఎం రేవంత్ రెడ్డి ముందుగా చేబట్టే వీలుంది. పోలీసు శాఖలో ఇప్పటికే నిఘా విభాగానికి కొత్త అధిపతిగా శివధర్ రెడ్డిని నియమించగా అంతకు ముందే ఎన్నికల స ంఘం అప్పటి డిజిపి అంజనీ కుమార్‌ను సస్పెండ్ చేసి కొత్త డిజిపిగా రవి గుప్తాను నియమించింది. దీంతో పాటు మరికొం దరు బదలీ అయ్యే అవకాశం వుందని వార్త లు వస్తున్నాయి. బదిలీలు, నియమాకాలన్నీ సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష తరువాతే జరిగే వీలుంది.

### వారం రోజుల్లో డిజిపి కార్యాలయ సందర్శన

ఇదిలావుండగా సిఎంతో పాటు హోం మంత్రి హోదాలో రేవంత్ రెడ్డి వారం రోజుల్లో డిజిపి కార్యాలయాన్ని సందర్శించే వీలుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యా క ఇద్దరు హోం మంత్రులు పనిచేసినా వారెవరూ అధికారికంగా డిజిపి కార్యాలయాన్ని సందర్శించలేదు. అంతకు ముందు ఉమ్మడి ఎపి హయాంలో హోం మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి హోం శాఖ బాధ్యతలు చేబట్టిన తొలినాళ్లలోనే డిజిపి కార్యాలయాన్ని సందర్శించగా ఆమెకు పోలీసులు సాయుధ శాల్యూట్‌తో స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు హోం మంత్రులకు ఇలాంటి శాల్యూట్ లభించలేదు. సిఎంతో పాటు హోం మంత్రి హోదాలో రేవంత్ రెడ్డి వారం రోజుల్లో డిజి పి కార్యాలయాన్ని సందర్శించే వీలుండడంతో దీనిపై ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని సమాచారం.

# 'శ్రీమంతుడు'పై కాపీరైట్ యాక్ట్ విచారణ తప్పదు

## డైరెక్టర్ కొరటాలకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** మహేష్‌బాబు హీరోగా నటించిన శ్రీమంతుడు సినిమాకు సంబంధించి కాపీరైట్ యాక్ట్ కింద డైరెక్టర్ కొరటాల శివ విచారణను ఎదుర్కోవా ల్సి ందేనని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే ఆ మూవీ నిర్మాత ఎర్నేని రవి, ఎంబీ ఎంటర్‌టైన్ మెంట్‌లపై కాపీరైట్ యాక్ట్ చెల్లదని తెలిపింది. శ్రీమంతుడు సినిమా కాపీరైట్ యాక్ట్‌కు సంబంధించి వీరిపై ఫోర్జరీ, చీటింగ్ కేసులు నమోదు చేయాలన్న కథ రచయిత శరత్ చంద్ర అభ్యర్థనను హైకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ మేరకు దీనికి సంబంధించి జస్టిస్ సురేందర్ తీర్పు వెలువరించారు.

'చచ్చేంత ప్రేమ' పేరిట తాను రాసిన నవలలో స్వల్పమార్పులు చేసి శ్రీమంతుడు పేరిట సినిమా తీశారంటూ ఆ మూవీ డైరెక్టర్ కొరటాల శివ, నిర్మాతలు ఎర్నేని రవి, ఎంబీ ఎంటర్‌టైన్ మెంట్లపై రచయిత శరత్‌చంద్ర క్రిమినల్ కేసు పెట్టారు. దీన్ని సవాల్ చేస్తూ ఆ ముగ్గురూ వేర్వేరుగా పిటీషన్లు దాఖలు చేశారు. ఇదే సమ యంలో వారిపై చీటింగ్, ఫోర్జరీ కేసుల నమోదుకు ఉత్తర్వులు ఇవ్వాలని తన పిటీషనల్ కోరారు. శ్రీమంతుడు కథలో స్వల్పమార్పులు ఉన్నాయని 8 మంది రచయితల కమిటీ చెప్పింది. దీంతో డైరెక్టర్ కాపీరైట్ యాక్ట్ నిబంధనల ప్రకారం విచారణను ఎదుర్కోవాలి.

ఎందుకంటే దర్శకుడే కథా రచయితకు, స్క్రీన్‌ప్లేకు సొమ్ము చెల్లించారు. కథనంలో మార్పులుచేసి తన కథ అంటే కుదరదు. ఇలాంటి వ్యవహారాలపై విచారణను ఎదుర్కోవాలి. అయితే ఈ వ్యవహారంతో నిర్మాతకు సంబంధం లేదు. ఇదే సమయంలో దర్శకుడు, నిర్మాత, ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలపై చీటింగ్, ఫోర్జరీ కేసులు చెల్లవు అని హైకోర్టు తన తీర్పులో పేర్కొంది.

# 'ఆరోగ్యశ్రీ' కింద ఇక రూ. 10 లక్షలు

## నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో అమలు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేదలకు కొత్త ప్రభుత్వం శుభవార్త అందించింది. ఇకపై ఆరోగ్యశ్రీలో వైద్యం ఖర్చు మొత్తంను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పిన 6 గ్యారంటీల్లో భాగంగా చేయూతకు సంబంధించిన పథకంలోని రాజీవ్ ఆరోగ్యశ్రీని అమలు చేస్తున్నట్టు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

ఈ పథకాన్ని శనివారం నుంచే అమలులోకి తెస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద వైద్యానికి రూ. 10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నెట్‌వర్క్ ఖసుపత్రుల్లోనూ దీనిని అమలు చేయనున్నారు. 2004లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని సీఎం గుర్తు చేశారు. ఇప్పటి వరకు రూ. 5 లక్షల వరకే ఆరోగ్యశ్రీ కంద కవరేజ్ ఉండేది.. అదికాస్త రూ. 10 లక్షలకు పెంచారు. ఇకపై రూ. 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయించుకునే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో 77.19 లక్షల మందికి ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 1310 ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 293 ప్రైవేటు ఆసుపత్రులు కాగా, 198 ప్రభుత్వ ఆసుపత్రులు, 809 పీహెచ్‌సీల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యశ్రీలో 1376 శస్త్రచికిత్సలు ఉండగా.. 289 వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి.

# కూకట్‌పల్లిలో నారాయణి సిల్క్స్‌శారీ షోరూం ప్రారంభం

## మహిళలు మెచ్చే చీరలకే మా బ్రాండ్ ప్రత్యేకం: డైరెక్టర్ పివిఎస్ అభినయ్



**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో పేరుగాంచిన కంచీపురం నారాయణి సిల్క్స్ శారీ షోరూం నగర వాసులకు మరో షోరూంను అందుబాటులోని తీసుకువచ్చింది. కూకట్‌పల్లిలోని నెక్సస్ మాల్‌లో ఈ షోరూంను సంస్థ ఎండి పివిఎస్ అభినయ్ సంస్థ భాగస్వాములు ఎస్ సురేష్ , టి కేశవగుప్తా, టి రాకేష్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఇప్పటికే నగరంలో 8 షోరూంలు ఉండగా ఇప్పుడు ప్రారంభించిన షోరూం తొమ్మిదవది. 2019 లో ప్రారంభించిన షోరూంలు మహిళలను విశేషంగా అకట్టుకుంటున్నాయని ఎండి అభినయ్ ఒక ప్రకటనలో తెలిపారు. వివాహాది శుభకార్యాలు, పండుగలు, మహిళల అభిరుచులకు అనుగుణంగా చీరల ఎంపిక జరగటం షోరూం ప్రత్యేకతగా తెలిపారు. కంచీపురం, ధర్మవరం, ఆరణి, గద్వాల, కోట, పోచంపల్లి ,మహేశ్వరి, కోయంబత్తూరు, కోల్‌కొతా, బనారస్ , చందేరి సిల్క్‌చీరలకు తమ షోరూం ప్రత్యేకతగా చెప్పారు. ప్రతి చీరపై శ్రద్ధ పెట్టి ఎంపిక చేయడం తమ ప్రత్యేకతగా పేర్కొన్నారు. తమ షోరూంను సందర్శించిన వారు సంతృప్తిగా వెళతారని, ఉట్టి చేతులతో వెళ్లటం జరగదని తెలిపారు. పోటి ప్రపంచంలో మార్కెట్‌లో మారుతున్న ట్రెండ్‌లకు అనుగుణంగా తమ కలెక్షన్లు ,వెరైటీలు ఉంటాయని అభినయ్ పేర్కొన్నారు. కస్టమర్లు తమ షోరూంను సందర్శించి తమ అభిరుచులకు ఇష్టమైన వస్త్రాలు కొనుగోలు చేయాలని కోరారు.

# తలపై లైట్ ఉన్న టోపి, చేతిలో తట్ట చెమ్మస్ !

## సింగరేణి కార్మికుడి వేషధారణతో అసెంబ్లీలోకి మక్కాన్‌సింగ్

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రామగుండం శాసనసభ నియోజకవర్గం నుంచి గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ శనివారం సింగరేణి కార్మికుడి వేషధారణలో అసెంబ్లీలోకి అడుగుపెట్టారు.నెత్తిన సింగరేణి కార్మికుడి టోపి చేతిలో చెమ్మస్ తట్ట పట్టుకొని నెవిబ్లూకలర్ యూనిఫామ్ వేసుకొని కార్మికుడి తలపించేలా చట్టసభలో అడుగు పెట్టారు. సింగరేణి బెల్ట్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మక్కాన్‌సింగ్ సింగరేణి కార్మికుడి డ్రెస్‌తోనే ప్రమాణస్వీకారం చేశారు. మీడియా పాయింట్ వద్దకు వచ్చి సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు నేను కృషిచేస్తాను. రామగుండం నియోజక వర్గ అభివృద్ధికి కృషిచేస్తాను. కార్మికులకు రక్షకుడిగా వుంటాను అని ఆయన అన్నారు.

# జోనల్ క్రికెట్‌ను పునరుద్ధరించాం

## యేడాదికి కనీసం 6వేల మ్యాచ్‌లు ఆడించాలనేది లక్ష్యం

## గ్రామీణ క్రికెట్‌పై ఫోకస్.. గ్రామీణ క్రికెటర్లకు పెద్దపీట

## హెచ్‌సిఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్మోహన్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 9 :** పుష్కరకాలంగా నిలిచిపోయిన జోనల్‌క్రికెట్‌ను పునరుద్ధరించడానికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం చర్యలు తీసుకుంటుందని హెచ్‌సిఏ అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు వెల్లడించారు. శనివారం సికింద్రాబాద్ జింఖానా స్టేడియంలో పురుషుల సీనియర్ జోనల్ క్రికెట్ టోర్నమెంట్‌లోని సెక్రటరీ ఎలెవన్ వర్సెస్ సికింద్రాబాద్ ఎలెవెన్ మ్యాచ్‌ను జగన్మోహన్‌రావు టాస్‌వేసి ప్రారంభించారు. టాస్‌కు ముందు జగన్మోహన్‌రావు ఇరు జట్ల ఆటగాళ్లతో కరచాలనం చేసి ,ఆల్‌దబెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రావు మాట్లాడుతూ క్రికెటర్లను ఖాళీగా ఉంచకుండా ఏడాది పొడవునా ఏదోఒక టోర్నమెంట్‌లో ఆడించాల నేది తమ అభిమత మన్నారు. త్వరలో జూనియర్ లెవల్‌లో కూడా జోనల్ స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తామని చెప్పారు. ఏడాదికి సుమారు ఆరువేల మ్యాచ్‌లు నిర్వహించేం దుకు కసరత్తు చేస్తున్నామని ఇందుకోసం కొత్త మైదానాలను కూడా సిద్ధం చేస్తామని చెప్పారు.



**గ్రామీణ క్రికెటర్లకు అగ్రతాంబూలం..**

హెచ్‌సిఏ అంటే కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాదు, విశ్వనగరంతో పాటు 33జిల్లాల్లోనూ క్రికెట్‌ను సమర్థవంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని జగన్మోహన్‌రావు చెప్పారు. ఇకపై జిల్లాల్లోనూ క్రికెట్ టోర్నమెంట్లు, శిక్షణ శిభిరాలు ఇనర్వహిస్తామన్నారు. తాను అధ్యక్షుడిగా ఉన్నంత కాలం హెచ్‌సిఏ జట్లలో గ్రామీణ క్రికెటర్లను అగ్రతాంబుళం ఇస్తానని జట్లలో 50శాతానికి పైగా రూరల్ క్రికెట్‌కు అవకాశం దక్కేలా చర్యలఉ తీసుకుంటానని అన్నారు.

# జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో 2వ రోజు ప్రజాదర్బార్

## విజ్ఞాపనలు స్వీకరించిన నవీన్‌మిట్టల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 9:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు అనూహ్య స్పందన లభించింది. వృద్ధులు, దివ్యాంగులు,మహిళలు పెద్ద ఎత్తున ప్రజా దర్బార్‌కు వచ్చారు. వారి నుంచి ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, సిసిఎల్ఏ నవీన్‌మిట్టల్ విజ్ఞాప నలు స్వీకరించారు. సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తేనున్నట్లు తెలిపారు. హైదరా బాద్ అదనపు కలెక్టర్ మధుసూదన్, జిహెచ్ ఎంసీ అధికారులు ముషారఫ్‌అలీ, రవికుమార్ ప్రజాదర్బార్ నిర్వహణను సమన్వయం చేశారు.

## ప్రోటెం స్పీకర్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ

# రాజ్‌భవన్‌లో గవర్నర్‌కు ఫిర్యాదు

## ఆసెంబ్లీ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద బిజెపి ఎమ్మెల్యేల ఆందోళన

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ప్రొటెం స్పీకర్గా అక్బరుద్దిన్ ఓవైసి నియామకం నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని బిజెపి నేతలు గవర్నర్ తమిళి సైకి వినతి పత్రం అందించేందుకు వెళ్లగా, గవర్నర్ అందుబాటులో లేకపోవడంతో సెక్రటరీ సురేంద్రమోహన్‌ను వినతిపత్రం అందించారు. ప్రొటెం స్పీకర్ నియామకంపై ఫిర్యాదు చేశారు. సభాళక్ష సీనియర్‌లను కాదని అక్బరుద్దిన్‌కు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ప్రొటెం స్పీకర్గా అక్బరుద్దిన్ ఓవైసి నియామకాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. అసెంబ్లీ గాంధీ విగ్రహం వద్ద బైఠాయించేందుకు వచ్చిన బిజెపి ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ గేట్ రెండవ గేటు వద్ద ఎమ్మెల్యేలు బైఠాయించారు. సభలో ఎంతో మంది సీనియర్లు ఉండగా, అక్బరుద్దిన్‌కు అవకాశం ఇవ్వడం ఏమిటని మండిపడ్డారు. ఎంఐఎం రజకార్ల పార్టీ అని తెలంగాణలో రజకారులు చేసిన ఆకృత్యాలను బిజెపి ఎమ్మెల్యేలు గుర్తుచేశారు.

# జెఇఇ మెయిన్‌కు 12.30 లక్షల దరఖాస్తులు

## జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు మొదటి సెషన్

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీల్లోని ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2024 మొదటి సెషన్ రికార్డు స్థాయిలో దరఖాస్తులు వచ్చాయి. దేశ వ్యాప్తంగా 12.30 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) స్వీకరించిన విషయం తెలిసిందే. దరఖాస్తులను ఈ నెల 4 వరకు స్వీకరించగా.. వాటిలో ఎడిట్ ఆప్షన్‌ను ఈ నెల 6 నుంచి 8 వరకు ఇచ్చారు. ఎడిట్ ఆప్షన్ ముగిసిన తరువాత 12.30 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్టు అధికారులు ప్రకటించారు. మొదటి సెషన్‌కు సంబంధించిన పరీక్షలను వచ్చే ఏడాది జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించనున్నారు. జేఈఈ మెయిన్ మొదటి సెషన్‌కు సంబంధించిన అడ్మిట్ కార్డులను పరీక్షలకు మూడు రోజుల ముందు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించనున్నారు. మొదటి సెషన్ పరీక్షలు ముగిసిన అనంతరం ఫిబ్రవరి 12న ఫలితాలను విడుదల చేయనున్నారు. జేఈఈ మెయిన్ పరీక్షలను దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నందున.. 13 భాషల్లో నిర్వహించనున్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడిశా, పంజాబీ, తమిళ్, ఉర్దూ భాషల్లో పరీక్షలను నిర్వహించనున్నారు. ఇక జేఈఈ మెయిన్-2024 రెండో సెషన్‌కు సంబంధించిన దరఖాస్తులను ఫిబ్రవరి 2 నుంచి మార్చి 2 వరకు స్వీకరించనున్నారు. ఇక రెండో సెషన్‌కు సంబంధించిన పరీక్షలను వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. ఫలితాలను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నారు. మొదటి సెషన్‌కు సంబంధించి దేశవ్యాప్తంగా 12.30 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల్లో మహారాష్ట్ర నుంచి అత్యధికంగా 1.60 లక్షల దరఖాస్తులు రాగా.. ఏపీ నుంచి 1.30 లక్షలు, తెలంగాణ నుంచి 1.20 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిసింది. గత ఏడాది కంటే ఈ ఏడాది రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి.

# మెగాస్టార్ చిరంజీవిపై పరువు నష్టం దావా

## త్రిష, కుష్బూలపై కూడా కోర్టుకెక్కిన తమిళ నటుడు అలీఖాన్

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** సోషల్ మీడియా వేదికగా తనను అవమానించారంటూ తమిళ నటుడు మన్సూర్ అలీఖాన్ కోర్టు మెట్లెక్కారు. మెగాస్టార్ చిరంజీవి, నటులు త్రిష, కుష్బూలపై పరువు నష్టం కేసు పెట్టారు. సోషల్ మీడియాలో తన పరువునకు భంగం కలిగించే విధంగా ఈ ముగ్గురు నటులు చేసిన వ్యాఖ్యలపై ఈ కేసు పేసినట్లు శనివారం ఒక ప్రకటనలో అలీఖాన్ వెల్లడించారు.

మొత్తం వీడియాను చూడకుండా సమాజంలో తన పరువు, ప్రతిష్టలను దిగజార్చారంటూ వారి నుండి కోటి రూపాయలు పరువు నష్టం కింద ఇప్పించాలని మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుపై ఈ నెల 11వ తేదీన సోమవారం విచారణకు రానుంది. కాగా ఈ కేసు పూర్వాపరాలను పరిశీలిస్తే నటుడు మన్సూర్



మన్సూర్ అలీఖాన్ (ఫైల్)

అలీఖాన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ గతంలో తాను ఎన్నో రేప్ సీన్లలో నటించానని చెబుతూ లియో సినిమా షూటింగ్‌లో అటువంటి అవకాశం వచ్చినప్పుడు త్రిషతో కూడా అలాంటి సీన్ ఉంటుందని అనుకున్నట్లు వ్యాఖ్యానించారు. ఆ సీన్ లేకపోవడం వల్ల తనకు బాధ కలిగించిందన్నారు.

ఈ వీడియో సోషల్ మీడియాలో ట్రెండ్ అయి త్రిష దృష్టికి వెళ్లింది. దీంతో ఆమె సోషల్ మీడియా వేదికగా మన్సూర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారి వల్లే అందరికీ చెడ్డ పేరు వస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో త్రిషకు మద్దతుగా లియో డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్, టాలీవుడ్ మెగా స్టార్ చిరంజీవి, నితిన్, రోజా, రాధిక, సింగర్ చిన్మయి, కుష్బూ తదితరులు నిలిచారు. మన్సూర్ వ్యాఖ్యలను ఖండించారు. అయితే ఈ విషయంపై స్పందించిన మన్సూర్ ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. త్రిషపై తనకు ఎంతో మంచి అభిప్రాయం ఉందన్నారు. ఆమెను గౌరవిస్తున్నానని చెప్పారు. తాను సరదాగా చెపిపన వ్యాఖ్యలపై ఇలాంటి దుమారం రేగుతుందని అనుకోలేదని తెలిపారు. తాను ఎవరినో, ఎలాంటి వాడినో అందరికీ తెలుసునని అందులో పేర్కొన్నారు. మరోపక్క మన్సూర్ వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ సీరియస్‌గా తీసుకుంది. ఆ స్టేట్‌మెంట్‌ను సుమోటోగా స్వీకరించి మన్సూర్‌పై కేసు నమోదు చేయాలని తమిళనాడు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. మహిళల గురించి ఈ విధంగా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా మన్సూర్ అలీఖాన్ త్రిషకు క్షమాపణలు చెప్పారు. అయితే ఇదే సమయంలో తనపై సోషల్ మీడియాలో అవమానకర వ్యాఖ్యలు చేశారంటూ ఆయన చిరంజీవితో పాటు, త్రిష, కుష్బూలపై పరువు నష్టం కేసు పెట్టడం తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలో చర్చనీయాంశమైంది.

బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు, తెలంగాణలోనూ ఆగమాగం చేసి అపార నష్టాలను కలుగచేసింది. అకాల వర్షాలు అటు సామాన్య ప్రజలకు, ఇటు రైతులకు ఊహించని కష్టాలను తీసుకొచ్చింది. తుఫాను ప్రభావంకారణంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్నీ పూర్తిగా జలమయమయ్యాయి. వర్షాలు ఆలస్యంగా రావడంతో ఈసారి ఖరీఫ్‌సీజన్ కూడా ఆలస్యంగానే మొదలైంది. దాంతో సరిగ్గా పంట చేతికి వచ్చేసమయానికి తుఫాను ముంచుకొచ్చింది. పంట వర్షార్పణం కావడంతో రైతులు విషాదంలో మునిగిపోయారు. ఇక చెన్నైలోని లోతట్టుప్రాంతాలన్నీ పూర్తిగా జలమయయ్యాయి. ఆయా రాష్ట్రాల్లోని ప్రధాన రహదారులన్నీ కాల్వలను తలపించాయి. పలు చోట్ల ఇళ్లలోకి వరద నీరుచేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెన్నై నగరంతో పాటు, పొరుగున ఉన్న కాంచీపురం, చెంగల్‌పట్టు, తరువళ్లూరు సహా పలుజిల్లాల్లోనూ భారీవర్షం కురిసింది. తెలుగు రాష్ట్రాల్లోని వివిధజిల్లాల్లో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని పండించిన పంట ఇంటికొస్తున్న సమయానికి మూలిగే నక్కపై తాడికాయపడ్డ చందంగా ప్రస్తుతం మిచౌంగ్ తుఫాను ప్రభావం అన్నదాతలపై తీవ్రంగా చూపిస్తోంది. వరిపంట రైతుల చేతికొచ్చే సమయంకాగా, మరికొన్ని చోట్ల ఇప్పటికే వరికోతలు పూర్తిచేసి తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు, రహదారులు, ఖాళీస్థలాల్లో ఆరబోసుకున్నారు. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యాన్ని భద్రపరచుకునే క్రమంలో టార్పాలిన్లు కప్పిఆరబోసిన ధాన్యాన్ని రక్షించుకునే ప్రయత్నం చేసినప్పటికీ తుఫానుతీవ్రతవల్ల అవి నీటిపాలయ్యాయి. కోసిన వరిచేలు పనల మీదఉండగా, మరికొన్ని చోట్లకోతకు సిద్ధంగా ఉన్న చేలు నేలవాలి నీటిపాలయ్యాయి. దీంతో ధాన్యం నాణ్యత దెబ్బతింటోంది.

# తుఫాను బీభత్సం..అపార నష్టం..

**సిహెచ్ వి వి రఘుబాబు**

తమిళనాడు, తెలంగాణతోపాటు, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మిచౌంగ్ తుఫాను బీభత్సం సృష్టించింది. ఈ పెను తుపాను తీరందాటక ముందు, దాటిన తర్వాత అదే రీతిలో విరుచుకుపడింది. లక్షల ఎకరాల పంటలు నాశనమయ్యాయి. వేలకోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లింది. వందలాది గ్రామాలు జలమయం అయ్యాయి. పదుల సంఖ్యలో రోడ్లు తెగిపోయాయి. ప్రతీయేటాది ప్రకృతి వైపరీత్యాలు, గోదావరి వరదల కారణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రైతులు తీవ్రంగా నష్టపోవడం పరిపాటిగా మారింది. దీనికి తోడు మరోపక్క వర్షాభావ పరిస్థితులు రైతులకు తీరని ఆర్థిక సమస్యలను కలుగచేస్తున్నాయి. వాస్తవానికి వానాకాలం సీజన్ (ఖరీఫ్) ప్రారంభంలో సరైన వర్షాలు లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడి పంటలను కాపాడుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా మెట్ట, ఏజెన్సీప్రాంతాల్లో కాల్వలు, చెరువులు, కుంటల పరిధిలో ఆయిల్ ఇంజిన్లు, ట్యాంకులు, పైపుల ద్వారా పొలాలకు నీరు పెట్టుకునేందుకు తీవ్ర వ్యయ ప్రయాసలకు గురయ్యారు. తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకూ దాదాపు అన్నిజిల్లాల్లో దీని ప్రభావం చూపింది. నవంబరు నెలాఖరుకే తిరుపతి, ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లాల పరిధిలో వర్షాలు మొదలయ్యాయి. తిరుమలలోని డ్యాములన్నీ నిండిపోయాయి. నెల్లూరు జిల్లావ్యాప్తంగా రాకపోకలు స్తంభించిపోయాయి. రైలు, రోడ్డు మార్గాలకు ఆటంకం ఏర్పడింది. రేణిగుంట విమానాశ్రయంలో సర్వీసులన్నీ నిలిపివేశారు. దక్షిణ మధ్య రైల్వే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మీదుగా వెళ్లే 142 రైళ్లను రద్దు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా తుపాను ఈదురు గాలులకు వేలాది చెట్లు నేలకొరిగాయి. వందల సంఖ్యలో విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. అనేక జిల్లాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు బాధితులను రక్షించడంతో పాటు, రోడ్లకు అడ్డంగా పడిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించాయి. భారీవర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లడంతో పలు చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రాష్ట్రంలో 60 చోట్ల రోడ్లు కోతకు గురయ్యాయి. 90 చోట్ల రోడ్లపై నుండి వరదనీరు ప్రవహించడంతో రాళ్లు లేచిపోయాయి. మొత్తంగా 3వేల కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క రైతాంగానికి 7,100 కోట్ల రూపాయల మేర పంటనష్టం వాటిల్లింది. ఈ సారి వరిసాగు చేసిన పంటలో కేవలం 20 శాతం మాత్రమే ఒడ్డుకు చేరింది. మిగిలిన 80శాతం దాదాపు తుపానుకు దెబ్బతింది. వరి, పత్తి, పొగాకు, వేరుశెనగ తదితర పంటలకు



పూర్తిగా నష్టం వాటిల్లింది. ఖరీఫ్ పంట చేతికొచ్చే సమయంలో తుపాను కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. నవంబరు నెలాఖరుకే హెచ్చరికలు చేసినప్పటికీ కొన్నిచోట్ల ఆశించినంత వేగంగా ధాన్యం సేకరణ ప్రక్రియ జరగలేదు. దీంతో రైతుల పంట తడిసిముద్దయింది. ఈదురు గాలుల కారణంగా చేలల్లో ఉన్న పంటలు నేలకొరిగి నీట మునిగింది. కోసిన పంట ధాన్యం రాశుల్లో ఉండగా, వర్షపు నీటికి తడిసిముద్దయింది. బస్తాల్లో నిల్వ ఉంచిన ధాన్యం కూడా కొన్ని చోట్ల వరదల్లో చిక్కుకుంది. పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో భారీ వర్షాలకు పొగాకు పంట దెబ్బతింది. విపత్తులకు పొగాకు పంట దెబ్బతిన్నా బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలేవీ వీరికి అందడం లేదు. పొగాకు సాగు, కొనుగోలు, ఎగుమతులన్నీ కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో జరుగుతున్నా రైతులకు సహాయం అందించడం లేదు. పొగాకును పంటల బీమాలో చేర్చకపోవడంతో ఈ పరిస్థితి ఎదురవుతోంది. మరోపక్క ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వరద సహాయక చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించి పలు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా కడపలో నేలకూలిన చెట్లు తొలగిస్తూ మృత్యువాత పడిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉండటంతో పాటు, 30 లక్షల రూపాయల సహాయాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఇళ్లుకూలిన వారికి 10వేల రూపాయలు, వరదల్లో చిక్కుకున్న వారికి 2,500 రూపాయల చొప్పున తక్షణసహాయం అందిస్తున్నారు. పంట నష్ట అంచనాలు పూర్తిస్థాయిలో వచ్చిన తదుపరి రైతులకు పరిహారాన్ని అందించాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశించారు. ఇక తుపాను ప్రభావంతో తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 5.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు నీటమునిగి అన్నదాతలకు అపార నష్టం వాటిల్లింది. పంట కోతల సమయంలో వర్షాల కారణంగా కష్టమంతా నేలపాలైంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 43 శాతం వరికోతలు పూర్తయ్యాయి. మిగిలిన 52శాతం ఈనెల రెండో వారంలోగా పూర్తి కావాల్సి ఉంది. ఈలోపే వర్షాలు కురవడంతో కోతలు నిలిచి పోయాయి. మిర్చికాయలు, పత్తి రాలిపోయాయి. మొక్కజొన్న చేలు నేలవాలాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అశ్వాపురం మండలం భీమవరంలో 20 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఇంకో జిల్లాలో ఇల్లు కూలి భార్యాభర్తలు ఇరువులు ప్రాణాలు కోల్పోయారు. పలు కుంటలు, చెరువులు, కాల్వలకు గండ్లు పడ్డాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వర్షాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అతాలకుతలమైంది. ఈ జిల్లాలో దాదాపు 1.25 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. జిల్లాలోని తల్లాడ, సత్తుపల్లి, నేలకండపల్లి, కూసుమంచి, వైరా, ఏన్కూరు, జూలూరుపాడు, పెనుబల్లి, వెల్చూరు, దమ్మపేట్, అశ్వారావుపేట్, ఇల్లెందు, టేకులపల్లి, కొత్తగకూడెం, వైరా ప్రాంతాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయి. తెలంగాణలోని కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రధానంగా వరి, పత్తి, మిరప పంటలపై తుపాను ప్రభావం తీవ్రంగా కనపడుతుంది. ఇప్పటికే బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం, అశ్వాపురం, మణుగూరు, పినపాక, దమ్మపేట్, అశ్వారావుపేట్ తదితర మండలాల్లో కొన్ని చోట్ల కోతలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో కోసిన వరి పనలు వర్షానికి తడిసిపోవడం, మునిగిపోవడం వల్ల ధాన్యం రంగు మారుతోంది. ఇంకా కోయని పొలాల్లో గింజలు రాలిపోతున్నాయి. ఈదురు గాలుల ప్రాభావం వల్ల పైరు నేలవాలి వరద నీటిలో కొట్టుకుపోయాయి. వరంగల్ జిల్లాలోని 12 మండలాల్లో ములుగు జిల్లాలో నాలుగు, భూపాలపల్లి జిల్లాలో మూడు, నఆసిఫాబాద్ జిల్లాలో నాలుగు, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో ఆరేసి మండలాల్లో వరి చేలు నేల వాలగా, పత్తి, మిర్చి, మొక్కజొన్న, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. చాలా ప్రాంతాల్లో కోసి ఉన్న వరి పైరుతో పాటు, కల్లాల్లో ఉన్నధాన్యం తడిసిపోయింది. కొన్ని చోట్ల వరద నీటిలో ధాన్యం కొట్టుకుపోయింది. ప్రస్తుతం అధికారులు పంట నష్టాలను అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రాథామిక అంచనాల ప్రకారం ఖమ్మం జిల్లాలో 54వేల మంది రైతులకు చెందిన 95వేల ఎకరాల్లో పలు పంటలకు నష్టం వాటిల్లింది. ప్రధానంగా 59,690 ఎకరాల్లో వరి, 17,257 ఎకరాల్లో పత్తి, 17,500 ఎకరాల్లో మిర్చి, 5,400 ఎకరాల్లో మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. కొత్తగూడెం జిల్లాలో 7,560 మంది రైతులకు చెందిన 14,500 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా, ఇందులో వరి 9,210 ఎకరాల్లో, మిర్చి 2,500 ఎకరాల్లో, వేరుశెనగ 1,700 ఎకరాల్లో, మొక్కజొన్న 1,200 ఎకరాలు, పత్తి 400 ఎకరాల్లో దెబ్బతిన్నాయి. మహబూబాబాద్ జిల్లాలో 24,800 ఎకరాల్లో, వరంగల్ జిల్లాలో 21,400 ఎకరాల్లో, హన్మకొండ జిల్లాలో 20 వేల ఎకరాల్లో, ములుగు జిల్లాలో 19,570 ఎకరాల్లో, భూపాలపల్లి జిల్లాలో 19,540 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో తుపాను కారణంగా నష్టపోయిన సామాన్య ప్రజానీకంతో పాటు, రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలపై ఎంతైనా ఉంది. ●

# ఈశాన్య ఉషస్సు!

మిజోరం

**ఎ.వి.వి ప్రసాద్**

దేశ ప్రజలు అంతగా పట్టించుకోని ఒక చిన్న రాష్ట్రం మిజోరం. ఈశాన్య ప్రాంతంలో ఉన్న ఈరాష్ట్రం 'బరువు' కూడా చాలా తక్కువ. జనాభాఇంకా లక్షలలోనే. అయితే తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓఅద్భుత ప్రయోగం చేసింది. అందుకే ఇప్పుడు అందరి దృష్టిని ఎక్కువగా ఆకర్షిస్తోంది. దేశంలో కేరళ తర్వాత అత్యధిక అక్షరాస్యత (9శాతం) ఉన్నది కూడా ఈ రాష్ట్రంలోనే. అందుకే కాబోలు అంతచక్కని ప్రయోగం చేయగలిగిందని చెప్పాలి. మిజో తెగవారు అధికంగా ఉండడంతో రాష్ట్రంపేరు కూడా దానికి తగినట్లే ఏర్పడింది. అయితే ఇక్కడి రాజకీయ పార్టీలు కూడా ఆ 'మిజో'పదాన్ని ఆధారం చేసుకునే ఏర్పడడం గమనించవలసిన అంశం. తాజాగా జరిగిన ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీ అయిన 'జోరం పీపుల్స్ మూమెంట్' (జడ్‌పిఎం) సంచలన విజయం సాధించడంతో దేశ ప్రజలందరి దృష్టి ఒక్కసారిగా ఈ రాష్ట్రంపై పడింది. అధికార మిజోనేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్)ను ఢీకొనడమంటే సామాన్య విషయం కాదు. గతంలో పాతుకుపోయిన కాంగ్రెస్ ప్రభుత్వాలను పక్కకునెట్టి ఎంఎన్ఎఫ్ అధికారంలోకి వస్తే, ఇప్పుడు దానిని పడగొట్టి జడ్‌పిఎం అధికారాన్ని కైవసం చేసుకొంది. మొత్తం 40సీట్లు ఉండగా, అధికార ఎంఎన్ఎఫ్‌కు 10 సీట్లు మాత్రమే వచ్చాయి. 27సీట్లతో జడ్‌పిఎం ఊహించని విధంగా అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీ అధినేత అయిన లాల్దుహోమా గత శుక్రవారం (8, డిసెంబర్) ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడంతో రాష్ట్రంలో కొత్త చరిత్రకు నాంది పలికినట్లయింది. ఈ ఎన్నికల్లో బిజెపికి రెండు, కాంగ్రెస్‌కు ఒక్క సీటు మాత్రమే రావడంతో మిజోలు జాతీయపార్టీలను ఇక ఎంత మాత్రం పట్టించుకోరనే విషయం స్పష్టమవుతుంది. ఈ ఎన్నికల్లో అధికారం ఎంఎన్ఎఫ్‌కు దారుణ పరాజయం ఎదురైంది. ఆపార్టీ అధినేత అయిన జోరాంతంగకూడా ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో పోటీ చేసిన 11మంది మంత్రుల్లో ఏకంగా 9మంది పరాజయం పాలయ్యారంటే ప్రభుత్వ వ్యతిరేక పవనాలు ఎంతగా వీచాయో తెలుస్తుంది. బిజెపి 23 సీట్లలో తమ అభ్యర్థులను బరిలోకి దింపగా కేవలం రెండు సీట్లలో మాత్రమే బొటాబొటి మెజారిటీతో విజయం సాధించగలిగింది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎఫ్‌కు 26, జడ్‌పిఎంకు 8సీట్లు రాగా ఆ ఫలితాలు ఇప్పుడు తిరగబడ్డాయి. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి ఒక్క స్థానంలో మాత్రం గెలుపొందగా, ఆ పార్టీలు ఈసారి గతంకంటె వెనుకబడ్డాయి. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీకి 1982లో సెక్యూరిటీగార్డుగా ఉన్నా లాల్దుహోమా ఆరేళ్ల క్రితం స్థాపించిన రాజకీయ పార్టీ ఈ ఎన్నికల్లో ఇంతటి ఘన విజయం సాధించడం వెనుక అనేక కారణాలు కనిపిస్తాయి. 1984లో కాంగ్రెస్‌పార్టీ నుంచి ఎంపిగాను, 2018లో ఎమ్మెల్యేగాను గెలు పొందిన లాల్దుహోమా ఫిరాయింపుల చట్టం కింద గతంలో అనర్హతవేటుకు కూడా గురయ్యారు. జోరం నేషనలిస్టుపార్టీనిస్థాపించిన ఆయన తర్వాత పలు ప్రాంతీయ పార్టీల కూటమిగా ఉన్న జడ్‌పిఎంలో చేర్చారు. దాని నుంచే ఇప్పుడు ఎన్నికైన అగ్రాసనం అధిష్టించారు. నిజానికి జడ్‌పిఎం గతఎన్నికల్లోనే ఎంఎన్ఎఫ్ గట్టిపోటీ ఇచ్చినా, 8 సీట్లకంటె సాధించలేకపోయింది. అయితే ఈసారి మాత్రం గురి తప్పకుండా అధికారంలోకి రాగలిగింది. రాజధాని అయిజ్వాల్ ప్రాంతంలో 10 అసెంబ్లీ సీట్లు ఉండగా, అన్నిటిలోను జడ్‌పిఎం విజయం సాధించడం గమనించవలసిన మరో అంశం. మిజోరం అంటే ఎంఎన్ఎఫ్ అనే స్థాయికిఎదిగినా, ఆపార్టీ ఈసారి ఊహించని విధంగా దెబ్బతినడానికి మణిపూర్ విషయంలో వ్యవహరించిన విధానమే కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. బిజెపి నాయకత్వంలోని ఈశాన్య ప్రజాస్వామ్య కూటమి (ఎన్ఇడిఎ)లో ఎంఎన్ఎఫ్ భాగస్వామిగా ఉంది. మణిపూర్ విషయంలో బిజెపివైఖరిని ప్రజలందరు వ్యతిరేకిస్తుండడం వల్లనే, ఆ కూటమిలో భాగస్వామిఅయిన ఎంఎన్ఎఫ్‌ను కూడా ప్రజలు వ్యతిరేకించి ఉంటారని విశ్లేషకులు భావిస్తున్నారు. పొరుగునఉన్న మణిపూర్‌లో కుకీలపై దాడులను అడ్డుకోవడంలో బిజెపి విఫలమైందనే ఆరోపణలు ఉన్నాయి. బహుశాఅందుకే బిజెపికి గత ఎన్నికల కంటె మూడు సీట్లు తక్కువ వచ్చిఉంటాయి. ఎన్ఇడిఎలో ఎంఎన్ఎఫ్ భాగస్వామిగాఉన్నా, ఎన్నికల ప్రచారం కోసం ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడు జొరంతుంగ ఆయనకు దూరంగానే ఉన్నారు. ప్రధాని మోడీతో జొరంతుంగకు వ్యక్తిగత సంబంధాలు దెబ్బతినడం వల్లనే ఆయన అలా వ్యవహరించి ఉంటారని అంతా భావించారు. అవినీతి ఆరోపణలుకూడా జొరంతుంగపై అధికంగానే వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్, ఎంఎన్ఎఫ్‌లను అందుకే ప్రజలు తిరస్కరిస్తూ జడ్‌పిఎంను అందలం ఎక్కించారు. ఇలారాష్ట్రంలో కాంగ్రెస్, ఎంఎన్ఎఫ్ కాకుండా మరోపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం కూడా ఇదే మొదటిసారి. గతంలో పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనా, ఈసారి మాత్రం ముఖ్యమంత్రి సీటు లక్ష్యంగా లాల్దుహోమా కృషి చేసినట్లుకనిపిస్తుంది. ఎగ్జిట్‌పోల్స్‌లో ఎక్కువగా హంగ్ రావచ్చనే అభిప్రాయమే వినిపించింది. ఢిల్లీ పెత్తనం లేకుండా, పూర్తి స్వతంత్ర ప్రతిపత్తితో పాలనసాగిస్తామనీ, ఎన్డియే, 'ఇండియా' కూటమిలో చేరబోమనీ స్పష్టంగా ప్రకటించిన లాల్దుహోమా అవినీతిరహిత పాలన అందిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో పేర్కొన్నారు. అక్షరాస్యతలోముందంజ వేసినా, పారిశ్రామికంగా వెనుకబడిన ఈ రాష్ట్రాన్ని ఆయన ఏవిధంగా ముందుకుతీసుకువెళ్తారో చూడాలి. భారీమెజారిటీతో అధికారంలోకి వచ్చారు గనుక, లాల్దుహోమా స్వతంత్రంగా వ్యవహరిస్తారనే భావించాలి. రైతులకు మద్దతుధర, యువతకు ఉపాధి నినాదాలతో ఆయన ఈ మెజారిటీని సాధించగలిగారు. దీనిని నిలబెట్టుకొనడానికి తీసుకొనే చర్యలపైనే జడ్‌పిఎం, మిజోరం భవిష్యత్తు ఆధారపడి ఉంటాయి. ●



లాల్దుహోమా

# అధ్యక్షపదవిపైనే అలియేవ్ ఫోకస్!

అజర్‌బైజాన్

**గన్ని మోహన్**

సరిహద్దు ఉద్రిక్తతలు, దురాక్రమణలు, హద్దుల పరిరక్షణకోసం పోట్లాటలు యుద్ధాలు కేవలం భారత్‌కే కాదు ఇతర ప్రపంచదేశాల్లోకూడా కొనసాగుతున్నాయి. భారత్‌పరంగా అటు చైనా, ఇటు పాకిస్థాన్‌లతో అప్రమత్తంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఇపుడు రెండు యూరేసియా దేశాల్లో కూడా ఈ సరిహద్దు యుద్ధం కొనసాగుతోంది. నాగార్నోకారబాక్ ప్రాంతం తమదంటే తమదంటూ రెండు దేశాలు పోట్లాడుకుంటున్నాయి. ఒకటి అర్మేనియా అయితే మరోటి అజర్‌బైజాన్. ఈ హద్దుల తగాదాలకు స్వస్తిపలకాలని శాంతిఒప్పం దానికి రెండు దేశాలు ముందుకురావడం ఎంతో సంతోషించదగిన అంశం. అయితే ఈ వేడిలోనే తన అధ్యక్ష పదవిని కాపాడుకునేందుకు అజర్‌బైజాన్ అధ్యక్షుడు ముందస్తు ఎన్నికలను ప్రకటించారు. దేశ అధ్యక్షుడు ఇల్‌హమ్ ఆలియేవ్ దేశ అధ్యక్ష ఎన్నికల ను వచ్చే ఏడాది ఫిబ్రవరి 7వ తేదీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశ కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించారు. యూరోప్ దేశంగా ఉన్న రష్యా అధ్యక్షుడు ముచ్చటగా ఐదోసారి అధ్యక్ష పదవి కోసం వచ్చే మార్చి 17న అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని ఆదేశిస్తే మరో యూరోప్ దేశం అయిన అజర్‌బైజాన్ మరింత ముందుగానే ఎన్నికలకు వస్తోంది. అధ్యక్ష కార్యాలయం వెబ్‌సైట్‌లో కూడా ఈ ఉత్తర్వులు ప్రచురితం అయ్యాయి. అయితే ఎందుకు ముందస్తు ఓట్లకు పిలుపు ఇచ్చారన్నది మాత్రం క్లారిటీ లేదు. వాస్తవానికి 2025లో ఎన్నికలు జరగాల్సి ఉండగా ముందుగానే ఎన్నికలు నిర్వహించడం వల్ల తనకు ప్రయోజనాలు అధికం అని భావిస్తున్న ఆలియేవ్ శాంతి ఒప్పందం బాటలే తనకు మేలుచేస్తాయని భావిస్తున్నారు. నాగార్నోకారబాక్ ప్రాంతంలో కారబాక్ ప్రాంతాన్ని అజర్‌బైజాన్ పూర్తిగా అదుపులోకి తీసుకున్న తర్వాత తన పట్టు, పరపతి మరింత పెరిగిందని ఆలియేవ్ భావిస్తున్నారు. నవంబరులోనే ఆలియేవ్ ఖాన్‌కెండి ప్రాంతంలో జరిగిన మిలిటరీ పెరేడ్‌నుద్దేశించి కారబాక్‌ను స్వాధీనంచేసుకున్న అంశాన్ని ప్రస్తావించారు. అజర్‌బైజానీ ప్రజల సత్తా, స్వాతంత్ర్యస్ఫూర్తి ఏమిటన్నది తెలిసిందని ప్రకటించారు. వారసత్వానికి నాగార్నో కారబాక్‌గా పిలుచుకుంటున్న ఈప్రాంతం ఇపుడు ఖాన్‌ఖెండి రాజధానిగా కొనసాగుతోంది. అలాగే ఆర్మే నియన్లు ఈ ప్రాంతాన్ని స్టెపన్‌కెర్ట్ అని పిలుస్తారు. 1994లో ఆర్మేనియన్ల అధీనంలోకి వచ్చింది. అయితే అజర్‌బైజాన్ మళ్లీ పోరాడి ఆరువారాల యుద్ధంతో 2020లోనే ఈప్రాంతాన్ని మళ్లీ స్వాధీనంచేసుకుంది. ఈరెండుదేశాలమధ్య శాంతి నెలకొల్పేందుకు రష్యా ఒకదశలో దౌత్యం నెరపింది. రష్యా శాంతిపరిరక్షక దళాలు రంగంలోకి దిగి ఆర్మేనియాకువెళ్లే రోడ్డు మార్గాన్ని స్వేచ్ఛగా రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేయాలని భావించింది. అయితే అజర్‌బైజాన్‌మాత్రం ఈ రోడ్డును స్తంభింపచేస్తోంది. దీనితో ఆర్మేనియన్ ప్రాంతానికి మందులు, ఆహారం సరఫరా లేక తీవ్ర కొరతలు ఎదుర్కొన్నాయి. సుమారుగా లక్షకుపైగా ఆర్మేనియన్లు ఈప్రాంతం నుంచి వీడి వెళ్లాల్సివచ్చింది. ఈ ప్రాంతం ఏడాదిగా మారి తిరిగి అజర్‌బైజాన్ అదుపులోకి వచ్చింది. ఈ క్రమంలోనే అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఎన్నికలను ప్రకటించడం వెనుక ఎన్నికలపై రష్యా ప్రభావం ఉండకూడదన్న లక్ష్యంతోనే అలా ప్రకటించినట్లు తెలుస్తోంది. కారబాక్‌ను స్వాధీనం చేసుకోవడం వల్ల అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఆలియేవ్‌కు విజయం సులువవుతుందని పరిశీలకుల అంచనా. ఆయనకు ప్రజల నుంచి మద్దతుకూడా పెరుగుతుందని అంచనాలు వేస్తున్నారు. అయితే దేశంలోని విపక్షాలు మాత్రం ఈ ఎన్నికల్లో రిగ్గింగ్ భారీగా జరుగుతుందని ఆరోపిస్తున్నాయి. విపక్ష పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ అజర్‌బైజాన్ నాయకుడు ఆరి కెరిమ్లి మాట్లాడుతూ ముందస్తు ఎన్నికలకు వెళ్లడం వెనుక పదవీగండం భయాలవల్లనేనని పేర్కొన్నారు. రాజకీయంగా స్థిరత్వం ఉండకపోవచ్చన్న ఆందోళనతోనే ముందస్తు ఎన్నికలను ప్రకటించారని, ఎందుకోసం ప్రకటించారో కూడా స్పష్టం చేయలేని స్థితిలో ఆలియేవ్ కొట్టుమిట్టాడుతున్నారని ఎద్దేవా చేసారు. ప్రస్తుత అణచివేత వాతావరణంలో కూడా రాజకీయంగా ఓటమి భయాలు వెంటాడుతున్నాయని అదే ప్రభుత్వ పతనానికి పునాదులు అవుతాయని ఆయన ఘాటుగా విమర్శలు చేసారు. ఏదిఎలా ఉన్నా కారబాక్ ప్రాంతం, కాకసస్ ప్రాంతం మొత్తం తమ అదుపులోకి తీసుకోవడం ద్వారా వచ్చిన విజయంతో తనకు పెరిగిన ప్రతిష్టను సొమ్ము చేసుకునేందుకే అజర్‌బైజాన్ అధ్యక్షపదవికి ముందస్తు ఎన్నికలు ప్రకటించారన్నది నిర్వివాదాంశం. అందులోను ఆదేశ ఎన్నికలపై రష్యా ప్రభావం ఉండకూడదన్న ప్రధాన లక్ష్యం కూడా ఒకటి ఉంది. దశాబ్దాల తరబడి నాగార్నో కారబాక్ ప్రాంతం కోసం ఆర్మేనియా, అజర్‌బైజాన్ దేశాలు సరిహద్దు పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఏకకాలంలో సరిహద్దుపై దాడిచేసి కారబాక్ ప్రాంతాన్ని దక్కించుకున్నా అప్రమత్తం అయిన అజర్‌బైజాన్ మరోసారి దాడికి దిగి మొత్తం ప్రాంతం స్వాధీనంలోకి తెచ్చుకుంది. దీనితో అధ్యక్షుడు అలియేవ్ ప్రతిష్ట మరింతగా పెరిగింది. ఈక్రమంలోనే అలియేవ్ మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యేందుకు ఇదే అదను అని భావించి ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. అంతేకాకుండా శాంతి ఒప్పందానికి చొరవచూపించడం, ఇరుదేశాలనుంచి యుద్ధఖైదీలను పరస్పరం బదలీచేసుకోవడం వంట పరిణామాలు తన ప్రతిష్టను పెంచుతాయనే ఆలియేవ్ భావన. ఏది ఏమైనా ఫిబ్రవరి మాసాంతానికి ఈ యూరేసియా దేశంలో అధ్యక్షుడు ఎవరవుతారన్నది ప్రజలే నిర్ణయిస్తారు. ●




ఇల్‌హమ్ ఆలియేవ్

# మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**ఎన్ సీతారామయ్య**

ప్రతి వ్యక్తికి జన్మతః కొన్ని హక్కులు సహజంగా ప్రాప్తిస్తాయి. వీటిని కాలరాసే హక్కు ఎవరికీ లేదు ప్రతి ఒక్కరికి రంగు, జాతి, కుల, మత, దేశ, ప్రాంత, భాష, లింగభేదం లేకుండా స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా, ఇతరులకు ఇబ్బంది లేకుండా జీవించే హక్కులు ఉన్నాయి. ఇవే మానవ హక్కులు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించబడినవి. ప్రపంచంలో పౌర, రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడికల అవగాహన పెంచడానికిప్రతి సంవత్సరం డిసెంబర్ 10న'అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నాం. 1948సంవత్సరంలో మానవ హక్కుల సార్వత్రిక తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన రోజుకు గుర్తుగా 'అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని అన్ని దేశాలను, సంస్థలను ఆహ్వానించి జనరల్ అసెంబ్లీ 423(ఐ) తీర్మానం ఆమోదించింది. అప్పటి నుండి అన్ని దేశాలు డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం పాటించడం ఆనవాయితీగా మారింది. మానవ హక్కులు అనేవి మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు సంబంధించినవి. మానవ హక్కులు అనేవి సార్వత్రిక, సమసమాజ శైలికి చెందినవి. అటువంటి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. ప్రభుత్వాలలో నిరంకుశ ధోరణులు ఉన్నప్పుడే ఈ ఉద్యమాలు ప్రారంభమవుతాయి. మనదేశంలో మానవ హక్కుల పరిరక్షణచట్టం 1993లో ఆమోదించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాటి ప్రధాని పి.వి. నరసింహారావు 1993అక్టోబర్ 12న మానవ హక్కుల కమిషనను ఏర్పాటు చేశారు. అసమానతలు తగ్గించి ప్రజలంతా సకల మానవ హక్కులతో సకలంగా సమానత్వంతో జీవించడమే మానవ హక్కుల దినోత్సవం. సాంఘిక సంస్కృతిక రాజకీయ హక్కులతోపాటు సురక్షితంగా ఆరోగ్యపరమైన వాతావరణంలో జీవించడానికి అన్ని ఏర్పాటు చేయాలని ఐరాస ప్రపంచ దేశాలకు సూచిస్తుంది. 2023 సంవత్సరం థీమ్ 'అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం' యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ఆమోదం, ప్రకటనకు గుర్తుగా ఈ తేదీని ఎంచుకున్నారు. భారత రాజ్యాంగంలో రూపొందిన ప్రాథమిక హక్కులు కాపాడితే అదే నిజమైన మానవహక్కుల పరిరక్షణ భావించవచ్చు. యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ అనేది ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుండి విభిన్న చట్టపరమైన, సాంస్కృతిక నేపథ్యాలు కలిగిన ప్రతినిధులచే రూపొందించబడమేకాకుండా మొట్టమొదటిసారిగాప్రాథమిక మానవ హక్కులను విశ్వవ్యాప్తంగా రక్షించబడాలని నిర్ణయించింది. జనరల్ అసెంబ్లీ డిక్లరేషన్ ఆమోదించినప్పుడు 48 దేశాలు అనుకూలంగా, ఎనిమిది గైర్హాజరుతో ఇది అన్ని దేశాల ప్రపజలు సాధించడానికి వీలైన సాధారణ ప్రమాణంగా ప్రకటించబడింది. రాజకీయ, పౌర, ఆర్థిక, సామాజిక, సాంస్కృతి హక్కుల విస్తృతశ్రేణితో కూడిన డిక్లరేషన్ డాక్యుమెంట్ కానప్పటికీ ఇది 60కంటే ఎక్కువ మానవ హక్కుల సాధనాలను ప్రేరేపించింది. ఈ మానవ హక్కులు 30ఆర్టికల్స్‌గా పొందుపరచబడ్డాయి. ఆర్టికల్స్ 1-2గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, ప్రాథమిక భావనల హక్కుల గురించి, ఆర్టికల్స్ 6-11 మానవహక్కుల ప్రాథమిక చట్టబద్ధతను ఉల్లంఘించినప్పుడు వారి రక్షణ కోసం ఉదహరించబడిన నిర్దిష్ట పరిష్కారాల గురించి, ఆర్టికల్స్ 12-17 ప్రతిదేశం లోపల కదలిక, నివాస స్వేచ్ఛ, ఆస్తి హక్కు, జాతీయత హక్కుతో సహా సంఘంపట్ల వ్యక్తిహక్కుల గురించి, ఆర్టికల్స్ 18-21 రాజ్యాంగ పరమైన స్వేచ్ఛలు అని పిలువబడే ఆలోచనా స్వేచ్ఛ, అభిప్రాయ వ్యక్తీకరణ, మతం, వ్యక్తి శాంతియుత సహవాసం, సమాచారాన్ని స్వీకరించడం, అందించడం వంటితోపాటు ఆధ్యాత్మిక, ప్రజా రాజకీయ స్వేచ్ఛ, ఏదైనా మీడియా ద్వారా ఆలోచనలు పంచుకునే హక్కుల గురించి, ఆర్టికల్ 22-27 ఆరోగ్య సంరక్షణతో సహా వ్యక్తి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులను మంజూరు చేయడం గురించి తగినంత జీవన ప్రమాణాలకు విస్తారమైన హక్కును సమర్థిస్తుంది. మాతృత్వం లేదా బాల్యంలోవారికి ఇవ్వబడిన సంరక్షణగురించి, ఆర్టికల్స్ 28-30ఈ హక్కులను




**చట్టవిరుద్ధ చర్యల వలన భవిష్యత్తులో అమాయకులే ఎక్కువగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడతాయి. మానవ హక్కులు హరించబడే ప్రమాదం ఉంది. అందువలన ప్రతీ సమస్యకు రాజ్యాంగ పరిధికి లోబడి ఆమోదయోగ్యమైన ముగింపు పలకాలి. తక్షణమే పరిష్కారం చట్టపరిధిలోనే జరగాలి. మానవ హక్కుల సందేశాలు, అనునయిన వాక్యాలు బాధిత హృదయాలకు స్వాంతన చేకూర్చలేవు. బాధితులకు సకాలంలో న్యాయం అందినప్పుడే చట్టాలపట్ల ప్రజలకు గౌరవం పెరుగుతుంది. ప్రజలకు ఇబ్బందులు కల్గినప్పుడు మానవ హక్కుల కమిషన్‌లు కానీ ప్రత్యేక కోర్టులు పరిష్కార మార్గాలను చూపుతున్నాయి. ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలి. దేశ ప్రజలంతా ఐక మత్యంతో ఉన్నప్పుడే ఎలాంటి విపరిణాలు చోటుచేసుకోవు.**

వినియోగించుకునే సాధారణ మార్గాల గురించి నిర్దేశించడం జరిగింది. మానవహక్కులతో కూడిన ఆర్థిక వ్యవస్థ పేదరిక నిర్మూలనకు నిజమైన మార్గం. సమాజం అంటే వ్యక్తుల సమూహం. సమాజంలో ఉండే ప్రతిఒక్కరు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో జీవించిన నాడే మానవ జీవితాలకు సార్థకత. స్వేచ్ఛ అనేది కేవలం వ్యక్తితమైనదే కాదు సంఘంతో ముడిపడి ఉన్నది కూడా. మన స్వేచ్ఛస్వాతంత్ర్యాలు ఇతరులకు ఇబ్బందిగా మారితే అలాంటి స్వేచ్ఛకు అర్థంలేదు. అలాంటి స్వేచ్ఛ సమాజానికి గొడ్డలిపెట్టు. ప్రాచీనకాలం నుండి చాలా దేశాలు ఆయా దేశాలలోని కట్టుబాట్లు నియమ నిబంధనల వలన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు దూరం కావడం వలన బానిసత్వంలో నలిగిపోయారు. ఆయా దేశాల్లో కొనసాగిన అణచివేత నియంత్రత్వ భావాల వలన ప్రజలంతా బిక్కుబిక్కుమంటూ బ్రతికేవారు. యుద్ధాల వలన జాత్యాహంకార జాఢ్యాల వలన ఎన్నోదేశాలు అభివృద్ధికి నోచుకోకుండా అణగదొక్కబడ్డాయి. కాలక్రమేణ ప్రపంచంలో మార్పులు సంభవించాయి. ఆయా దేశాల్లోని విద్యావంతమైన యువత ఆలోచన ధోరణి లో మార్పు వచ్చింది. మనిషి జీవితమంటే ఇతరుల చేతిలో కీలు బొమ్మగా మారడమేనా అనే మీమాంస బయలుదేరింది. స్వేచ్ఛ, స్వతంత్ర్య కోసం, హక్కులకోసం, అనేక ఉద్యమాలు జరిగాయి. వాటి ఫలితమే భారతదేశం లాంటి అనేకదేశాలుపరాయి దేశాల పీడన నుండి విముక్తి చెందాయి. ప్రతి దేశంలో తమ దేశంలోని ప్రజల మనో భిష్టాలకు సక్రమపాలనకు అనుగుణంగా రాజ్యాంగ రూపంలోకొన్ని నియమ నిబంధనలు ఏర్పాటుచేసుకున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో లాంటి భిన్న వైరుధ్యాలుగల దేశాలలో రాజ్యాంగం లోని నిబంధనలు అమలు చేయాలంటే చాలా కష్టతరమైనప్పటికీ మనదేశంలో మేధావుల వలన ప్రాచీనకాలం నుంచి వస్తున్న సంస్కారం, సహనం వంటి భావాల వల్ల రాజ్యాంగం చాలా వరకు సంక్రమంగానే అమలు చేయబడుతున్నది. అయిన్పటికీ మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వ సిద్ధాంతం సక్రమంగానే అమలు చేయబడడం సహజం. అయిన్నటికీ మన దేశంలో భిన్నత్వంలో ఏకత్వ సిద్ధాంతం సక్రమంగానే అమలు చేయబడడం హర్షదాయకం. భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్ర్యంగా జీవించేందుకు కొన్ని హక్కులుంటాయి. కాని అనేక సందర్భాల్లో ఆ హక్కులను ఎవరూ గౌరవించడం లేదు. సాటి మనిషిని మనిషిగా కూడా చూడడంలేదు. కొన్నిసందర్భాల్లో సమాజం కూడా ఈ హక్కులను హరించివేస్తోంది. పరువు హత్య, జాతివివక్ష హత్య, అత్యాచార ఘటనలు, ఇలా అనేకరకాల వార్తలు మనం అనునిత్యం వింటూనేఉన్నాం. కొంతమంది మనుషుల్లో ఇంకా జాతి, భాష, కులమతాల జాఢ్యం వీడలేదు. వీటి కారణంగానే మానవ హక్కులు ఉద్భవించాయి. సమాజంలో ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా, గౌరవంగా సకల హక్కులతో జీవించే పరిస్థితులు లేనప్పుడు అరాచక పరిస్థితులు తలెత్తుతున్నాయి. ప్రభుత్వాలు ప్రజలు కూడా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడకూడదంటే అందుకు తగిన పరిస్థితులు సమాజంలో నెలకొల్పాలి. ప్రతిఒక్కరు చట్టాలను గౌరవించాలి. చట్టాలను గౌరవించకపోతే సమాంతర ప్రభుత్వాలు రూపుదిద్దుకుంటాయి. ఇది చాలా ప్రమాదకరం చట్ట పరిధిలోనే రాజ్యాంగానికి లోబడి అన్ని సమస్యలు పరిష్కరించబడాలి. న్యాయం కోసం సుదీర్ఘ నిరీక్షణ మంచికాదు. కాలయాపన వలన ప్రజల్లో నిరాశ నిస్పృహాలు ఏర్పడి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడేఅవకాశం ఉంది. చట్టవిరుద్ధ చర్యల వలన భవిష్యత్తులో అమాయకులే ఎక్కువగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడతాయి. మానవ హక్కులు హరించబడే ప్రమాదం ఉంది. అందువలన ప్రతీ సమస్యకు రాజ్యాంగ పరిధికి లోబడి ఆమోదయోగ్యమైన ముగింపు పలకాలి. తక్షణమే పరిష్కారం చట్టపరిధిలోనే జరగాలి. మానవ హక్కుల సందేశాలు, అనునయిన వాక్యాలు బాధిత హృదయాలకు స్వాంతన చేకూర్చలేవు. బాధితులకు సకాలంలో న్యాయం అందినప్పుడే చట్టాలపట్ల ప్రజలకు గౌరవం పెరుగుతుంది. ప్రజలకు ఇబ్బందులు కల్గినప్పుడు మానవ హక్కుల కమిషన్‌లు కానీ ప్రత్యేకకోర్టులు పరిష్కార మార్గాలను చూపుతున్నాయి. ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలి. దేశ ప్రజలంతా ఐకమత్యంతో ఉన్నప్పుడే ఎలాంటి విపరిణాలు చోటుచేసుకోవు. ●



## కొవ్వొత్తుల ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

### ఆరుగురు మృతి!

### 10 మందికి తీవ్ర గాయాలు

**ముంబయి, డిసెంబరు 9:** మహారాష్ట్రలోని పింప్రి చింప్వాడ్‌లో గల ఒక కొవ్వొత్తుల తయారీ కర్మాగారంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో ఆరుగురు మృతిచెందారు. 10 మంది గాయపడ్డారు. ఈ సమాచారాన్ని ఓ అధికారి మీడియాకు తెలియజేశారు. పింప్రి, చింప్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శేఖర్‌సింగ్ ఈ ఉదంతం గురించి మీడియాతో మాట్లాడుతూ తల్వాడేలో గల కొవ్వొత్తుల ఫ్యాక్టరీలో మంటలు సంభవించినట్లు అగ్నిమాపక శాఖకు సమాచారం అందింది. ఈ కర్మాగారంలో పుట్టినరోజు వేడుకల్లో ఉపయోగించే కొవ్వొత్తులను తయారు చేస్తుంటారని ఆయన తెలిపారు.

అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివే శారని, ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదన్నారు. పింప్రి చింప్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ యూనిట్ యజమాని సంఘటన గురించి అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారని, ఆతర్వాత వారు సంఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపుచేసి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారన్నారు. ప్రమాదంలో ఆరు మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయని, వాటిని గుర్తించడం కష్టంగా మారిందన్నారు. ప్రమాదంలో మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయని ఆయన చెప్పారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించామన్నారు.

## పాక్ సరిహద్దుల్లో డ్రోన్ కూల్చివేత

**ఫిరోజ్‌పూర్ (పంజాబ్), డిసెంబరు 9:** పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లా మబోక్‌గ్రామంలో పాకిస్థాన్‌కు చెందిన ఒకడ్రోన్‌ను సరిహద్దుభద్రతా దళం కూల్చివేసింది. ఈ డ్రోన్ చైనాలో తయారయినట్లు బిఎస్ఎఫ్ గుర్తించింది. కూల్చివేసిన డ్రోన్‌తో చిన్న పార్శిళ్లు రవాణాచేయవచ్చని బిఎస్ఎఫ్ తెలిపింది. పక్కా నిఘావేగుల సమాచారంతో డ్రోన్‌కోసం తనిఖీ ప్రారంభించామని డ్రోన్‌ను గుర్తించిన వెంటనే కూల్చివేసామని అన్నారు. పంజాబ్‌కు డ్రగ్స్ సరఫరాచేసేందుకు డ్రోన్ల ద్వారా పాకిస్థాన్‌నుంచి ఇప్పటికే చాలా ప్రయత్నాలు జరిగాయని డ్రోన్‌ల ద్వారా డ్రగ్స్ స్మగ్లింగ్ అనేది పెద్ద సమస్యగా మారిందని బిఎస్ఎఫ్ అధికారులు చెపుతున్నారు. వారం రోజులక్రితమే పాకిస్థాన్‌కు చెందిన ఒకడ్రోన్‌ను బిఎస్ఎఫ్ పంజాబ్‌పోలీసులు సంయుక్త ఆపరేషన్‌లో కూల్చివేసారు.




## 44 ప్రాంతాల్లో ఎన్ఐఏ దాడులు

### ఐసిస్ కుట్ర కేసులో 13 మంది అరెస్టు

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఐసిస్ కుట్ర కేసుకు సంబంధించి మహారాష్ట్ర, కర్ణాటకలోని 44 ప్రాంతాల్లో ఏకకాలంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) దాడులు ప్రారంభించింది. శనివారం తెల్లవారుజాము నుంచి నిర్వహిస్తోన్న ఈ దాడుల్లో 13 మంది నిందితులను అరెస్టు చేసింది. ఐసిస్ కుట్ర కేసులో భాగంగా మహారాష్ట్రలోని పుణె, ఠాణె, మీరా భయాందర్‌తోసహా పలు ప్రాంతాల్లో ఎన్ఐఎ ఈ సోదాలు చేపట్టింది. మరోవైపు కర్ణాటకలోనూ ఈ దాడులు కొనసాగుతున్నాయి. పుణెలో రెండు చోట్ల, ఠాణెలో 40చోట్ల, కర్ణాటకలో రెండు ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, పుణె ఐసిస్ మాడ్యూల్ కేసులో కీలక నిందితులైన షానవాజ్‌లను ఢిల్లీలో అరెస్టు చేసిన విషయం విదితమే. అతడి వద్ద నుంచి ఐఇడిలను తయారు చేసేందుకు ఉపయోగించే పలు రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఈ కేసుతో సంబంధమున్న వారందరినీ పట్టుకునేందుకు ఎన్ఐఎ అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. పుణె మాడ్యూల్ కేసుతో సంబంధమున్న మరో ఏడుగురిని ఎన్ఐఎ అరెస్టు చేసి గత నెలలో ఛార్జిషీట్ దాఖలు చేసింది. నిందితులు ఉగ్ర ముఠాలను ఏర్పాటు చేసి నిధులను సేకరిస్తున్నారని పేర్కొంది. వారినుంచి మారణాయుధాలు, ఐఇడి, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

# రెండేళ్లలో 5లక్షల కోట్ల ఆర్థికవ్యవస్థ!



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** భారత్ మరో రెండేళ్లలో ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతున్నదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఉత్తరాఖండ్ గ్లోబల్‌ఇన్వెస్టర్స్ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతివిభాగంలోను భారత్ గణనీయంగా అభివృద్ధిచెందిందని, గడచిన దశాబ్దకాలంతోపోలిస్తే తమ ప్రభుత్వ హయాంలో భారీ వృద్ధి నమోదుచేసిందని అన్నారు. మోడీ దూరదృష్టివల్లనే భారత్ అన్నిరంగాల్లోను అభివృద్ధి చెందుతున్నదన్నారు.

వాతావరణ మార్పులు రావాలని ప్రధానిమోడీ ఒక ఉద్యమంగా ప్రచారంచేస్తున్నారని, మేకిన్ ఇండియాతో పెట్టుబడులు భారీగావస్తున్నాయని, ఉత్తరాఖండ్‌లోకూడా అనేకఅవకాశాలున్నాయని అమిత్‌షా చెప్పారు. ప్రపంచ సగటుకు ధీటుగా భారత్ జిడిపి పెరిగిందన్నారు. ఉగ్రవాదరహిత దేశంగా తీర్చిదిద్దేందుకు మోడీ నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. జి20 సదస్సుతో భారత్ దౌత్యనీతి ప్రపంచానికి తెలిసిందని, ఇదొక గొప్ప లక్ష్యసాధన అని ఆయన అన్నారు. దేశ తలసరి ఆదాయం గడచిన పదేళ్లలో రెట్టింపు అయిందని షా అన్నారు. ఇప్పటివరకూ దేశంలో 13.5 కోట్లమంది పేదరికంనుంచి విముక్తి పొందారని చెప్పారు.

ఐఎంఎఫ్, మోర్గాన్ స్టేన్లీ సంస్థలు కూడా భారీ వృద్ధి సాధించిన రేటింగ్స్ ఇచ్చాయన్నారు. జపాన్, జర్మనీలను దాటి భారత్ మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందని చెప్పారు. ఉత్తరాఖండ్ ఇన్వెస్టర్ల సదస్సుద్వారా రెండు లక్షలకోట్ల పెట్టుబడులు లక్ష్యంగాపెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి చెప్పారు. ఇప్పటవరకూ వచ్చిన ఒడంబడికలు మూడులక్షలకోట్లు దాటాయని రెండురోజుల సదస్సులో అనేక మంది ఇన్వెస్టర్లు పాల్గొన్నారన్నారు. పెట్టుడులకు ఉత్తరాఖండ్‌లో అపార అవకాశాలున్నాయని, ఇన్వెస్టర్లు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఢిల్లీకి సమీపంలో ఉన్న ఉత్తరాఖండ్ అత్యంత శాంతియుత రాష్ట్రమని అన్నారు.

# యుద్ధ విమానాలకు ఇకపై డిజిటల్ మ్యాపులు



### హెచ్ఎఎల్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఫైటర్ జెట్లను ఇప్పుడు ప్రధానంగా వేధిస్తున్న సమస్య రూట్ మ్యాప్. గతంలో కెప్టెన్ అభినందన్ వర్ధమాన్ రూట్ మ్యాప్ సమస్య వచ్చి దాయాదుల చేతిలో చిక్కుకున్నారు. పైలట్లు కొండ ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటోంది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టనున్న హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ డైరెక్టర్ డికె.సునీల్ తెలిపారు. వీటికి పరిష్కారంగా డిజిటల్ మ్యాప్‌ను త్వరలో అన్ని యుద్ధ హెలికాప్టర్లలో అమర్చనున్నట్లు చెప్పారు. ఇవి కొండ ప్రాంతాల్లో నావిగేట్ చేయడానికి ఉపయోగపడతాయని అన్నారు. పైలట్లు ఎగురుతున్నప్పుడు వారి కాక్‌పిక్ డిస్‌ప్లేలో మ్యాప్‌ను చెక్ చేసుకోగలరని తెలిపారు. తద్వారా తాము ఉన్న ప్రాంతాన్ని, ఫైటర్ జెట్లు వెళ్తున్న దిశను ఈజీగా తెలుసుకోవచ్చన్నారు. 2019 బాలాకోట్ వైమానిక దాడుల సమయంలో శత్రుజెట్‌పై దాడి చేస్తున్న సమయంలో గ్రూప్ కెప్టెన్ అభినందన్ వర్ధమాన్‌కి చెందిన మిగ్ -21కుప్పకూలడంతో ఆయన పాకిస్తాన్ దళాలకు దొరికారు. మూడురోజుల తర్వాత పాక్ ఆయన్ని వదిలిపెట్టింది. ఇటువంటి పరిస్థితులలో డిజిటల్ మ్యాప్‌లు పైలట్ దిశను కోల్పోకుండా, సరిహద్దులో మరింత అప్రమత్తంగా ఉండేందుకు సహాయపడతాయని భావిస్తున్నారు.

భారత యుద్ధ విమానాల్లో డిజిటల్ మ్యాప్‌లను అమర్చే ప్రక్రియ కొనసాగుతోంది. "మ్యాప్2డి, 3డి టెక్నాలజీలో అందుబాటులో ఉంటుంది. పైలట్లు కొండ ప్రాంతంలో ఉంటే ముందుగానే అప్రమత్తం చేస్తుంది. దీంతో ఎత్తైన కొండ ప్రాంతాల్లో సంభవించే ప్రమాదాలు తగ్గుతాయి. డిజిటల్ మ్యాప్ శత్రు సైనిక స్థావరాలు, వాయు రక్షణ వ్యవస్థల గురించి కూడా తెలియజేస్తాయి. వీటిని ప్రతి విమానంలో అమర్చుతాం. దాని హార్డ్‌వేర్ సాఫ్ట్‌వేర్ అన్నీ భారత్‌లోనే తయారు చేశార్లు అని సునీల్ తెలిపారు. డిజిటల్ మ్యాప్‌లు రక్షణ రంగంలో స్వయం ప్రతిపత్తిని పెంచడానికి భారత్‌లో రూపొందించి, ఉత్పత్తి చేస్తున్నారు. అన్ని యుద్ధ విమానాల్లో వీటిని అమర్చనున్నట్లు వెల్లడించారు.

# తుఫాన్ బాధితులకు రూ. 6వేలు సాయం



### పరిహారాలుకూడా పెంచిన తమిళ సిఎం స్టాలిన్

**చెన్నై, డిసెంబరు 9:** మిచౌంగ్‌తో పూర్తిగా దెబ్బతిన్న కుటుంబాలకు తాత్కాలిక సాయం కింద తమిళనాడుముఖ్యమంత్రి ఒక్కొక్కకుటుంబానికి ఆరువేల రూపాయలు చొప్పున ఆర్థికసాయం ప్రకటించారు. అన్ని తుపానుపీడిత ప్రాంతాల్లో చౌకధరల దుకాణాలద్వారా పంపిణీజరుగుతుందని ఆయన అన్నారు. శనివారం కేబినెట్‌తో నిర్వహించిన అత్యున్నతస్థాయి సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా తుపానుకారణంగా మరణించిన వారి కుటుంబాలకు ప్రస్తుతం ఉన్న నాలుగు లక్షల పరిహారాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచుతున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఇందుకు సంబంధించి ఒక ప్రకటన కూడా విడుదలచేసింది. దెబ్బతిన్న గుడిసెలు మరమ్మతులు చేయించుకునేందుకు ఒక్కొక్క కుటుంబానికిఎనిమిది వేలరూపాయలు చొప్పున సాయం చేయాలని నిర్ణయించారు. ఈసాయం ఇప్పటివరకూ ఐదు వేల రూపాయలు మాత్రమేుంది. ఇందుకు సంబంధించి సమగ్ర మార్గదర్శకాలను విడుదలచేయడంజరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరించారు. ఆర్థికసాయం లబ్దిదారుల ఎంపిక జాబితాల రూపకల్పనతోపాటు మార్గదర్శకాలు విడుదలచేస్తామని ఆర్థికశాఖ కార్యదర్శి ఉదయచంద్రన్ వివరించారు. సమావేశంలో పంటనష్టపరిహారం ఇప్పటివరకూ ఉన్న 13,500 రూపాయలను 17 వేల రూపాయలకు పెంచారు. హెక్టారుకు ఈ మొత్తం అందుతుందని వివరించారు. 33శాతం పంటలు పూర్తిగా దెబ్బతిన్నయని పరిహారం ఇతర పంటలు, చెట్లు వంటి వాటికి హెక్టారుకు 22,500 చొప్పున అందచేయాలని నిర్ణయించారు. ఆరుతడిపంటలకు ఇపుడిసునతన్న 7410 రూపాయలను 8500కు పెంచారు. ఆవులు, గేదెలు 37,500కు పెంచారు. పశుసంపద నష్టపోతే వారికి ఈ నష్టం అందుతుందన్నారు. అలాగే పొట్టేళ్లు, మేకలు నష్టపోతే వారికి మూడు వేలవరకూ ఇచ్చే పరిహారం నాలుగువేలకు పెంచారు. ఇక మత్స్యకారులకు జరిగిననష్టానికి 50 వేల వంతున సాయం అందుతుంది. పాక్షికంగా నష్టపోయిన పడవలకు 15 వేల రూపాయలు ఇస్తారు. పూర్తిగా నష్టపోయిన వల్లమ్ టైప్ పడవలకు లక్షరూపాయలుగా పరిహారం చెల్లిస్తారు. అదేవిధంగా మెకనైజ్డ్ పడవలకు పూర్తిగా నష్టపోతే ఐదులక్షలపరిహారాన్ని 7.5 లక్షలకు పెంచారు. వలలు దెబ్బతింటే 15 వేల రూపాయలు చెల్లిస్తారని స్టాలిన్ సమావేశంలో వెల్లడించారు.

# ప్రతిష్ఠాపనకు అయోధ్య ముస్తాబు

### అందంగా చిత్రీకరిస్తున్న రామాయణ కాలంనాటి ఘట్టాలు!

**అయోధ్య, డిసెంబరు 9:** విగ్రహ ప్రతిష్ఠాపన వేడకలకు అయోధ్య రామయ్య ఆలయం ముస్తాబవుతున్నది. జనవరి 22న శ్రీరామ జన్మభూమి దేవాలయంలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరుగనున్నది. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. యూపీ ప్రభుత్వం సర్వాంగ సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నది. శ్రీరామ జన్మభూమి ఆలయాన్ని కలిపే ప్రధాన మార్గాలన్నింటిలో రామాయణ కాలంనాటి కీలకమైన ఘట్టాలను అందంగా చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సిఎం యోగి ఆదేశాల మేరకు అయోధ్య డెవలప్‌మెంట్ ఆథారిటీ రామజన్మభూమి ఆలయానికి వెళ్లే అన్ని ప్రధాన రహదారుల గోడలపై కళాఖండాలను అలంకరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. రామాయణ ఇతిహాసాలకు సంబంధించిన చిత్రాలతో అయోధ్య నగరాన్ని సుందరీకరించనున్నారు. టెర్రకోట కళాఖండాలు తొమ్మిది అడుగుల ఎత్తు, 20 అడుగుల వెడల్పుతో ఉండనున్నాయి. టెర్రకోట మ్యూరల్ ఇనిషియేటివ్ అయోధ్య డెవలప్‌మెంట్ హిస్టారిక్ సిటీ సర్క్యూట్స్, హెరిటేజ్ యొక్క వ్యూహానికి అనుగుణంగా ఉంటాయని అధికారులు పేర్కొన్నారు. టెర్రకోట కళాఖండాలు తొమ్మిది అడుగుల ఎత్తు, 20 అడుగుల వెడల్పుతో 50కిపైగా కుడ్య శిల్పాలు, మ్యూరల్ పెయింటింగ్స్ ఉండనున్నాయి. వీటిని రామాయణ ఘట్టాల ఆధారంగా తీర్చిదిద్దనున్నారు. నదీ గర్భంలోనుంచి సేకరించిన నాణ్యమైన బంకమట్టిని మాత్రమే ఇందుకు వినియోగించనున్నారు. ఇదిలా ఉండగా.. జనవరి22 మధ్యాహ్నం 12.20 గంటలకు మృగశిర నక్షత్రంలో అభిజిత్ ముహుర్తంలో అయోధ్య రామయ్య విగ్రహానికి ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రాణప్రతిష్ఠ జరుగనున్నది. నాలుగు దశల్లో వేడుకలను నిర్వహించనున్నారు. తొలిదశలో కార్యాచరణ సిద్ధం చేస్తారు. రెండో దశలో 10 కోట్ల కుటుంబాలకు రామయ్య అక్షింతలు, రాంలాల చిత్రం కరపత్రం అందజేస్తారు. మూడో దశలో జనవరి 22న దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించనున్నారు. నాల్గో దశలో జనవరి 26 నుంచి భక్తులకు అయోధ్య రామయ్య దర్శనం కల్పించనున్నారు.

# గాజాపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం



**న్యూయార్క్, డిసెంబరు 9:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకరపోరు సాగుతోంది. ఈ దాడులతో గాజాలోని సామాన్య ప్రజల బతుకు ఛిద్రమవుతోంది. ఈ క్రమంలో గాజాలో తక్షణమే కాల్పులు విరమణ జరగాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి డిమాండ్‌ను అమెరికా వ్యతిరేకించింది. అందుకోసం తన వీటో పవర్‌ను ఉపయోగించింది. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ కోసం భద్రతా మండలిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రతిపాదించిన ముసాయిదాకు 13 మంది అనుకూలంగా ఓటేశారు. బ్రిటన్ ఓటింగ్‌కు దూరం జరిగింది. గాజాలో మానవతా సంక్షోభ నివారణ నిమిత్తం ఇటీవల ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియా గుటెరస్ అసాధారణ అధికారాన్ని ఉపయోగించారు. యుఎన్ ఛార్టర్‌లోని ఆర్టికల్ 99ను ప్రయోగించారు. ఈ ప్రత్యేక అధికారంతో అంతర్జాతీయంగా ఆందోళనలను కలిగించే పరిస్థితుల్లో భద్రతా మండలిని సమావేశపరచవచ్చు. దీనిలో భాగంగా సమావేశమైన మండలిలో ఓటింగ్ జరిగింది. అయితే మండలిలో శాశ్వత సభ్యదేశమైన అమెరికా తన వీటో అధికారంతో తీర్మానాన్ని అడ్డుకుంది. మండలిలో మొత్తం 15 సభ్య దేశాలున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కాల్పుల విరమణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అది హమాస్ పుంజుకునేందుకు ఉపయోగపడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే గాజాలో పౌరుల రక్షణ కోసం, బందీల విడుదల కోసం యుద్ధంలో స్వల్ప విరామాలకు మాత్రం అమెరికా అనుకూలంగా ఉంది. ఆ దేశ ప్రతినిధి రాబర్ట్ వుడ్ మాట్లాడుతూ, 'ఈ తీర్మానం వాస్తవికతకు దూరంగా ఉంది. దానివల్ల క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం ఉండదు. ఇజ్రాయెల్, పాలస్తీనా ప్రజలు శాంతిభద్రతల మధ్య జీవించాలని అమెరికా బలంగా కోరుకుంటోంది. అయితే ఈ అస్థిరమైన కాల్పుల విరమణకు అంగీకరిస్తే, హమాస్ మరో యుద్ధానికి ప్రణాళిక రచిస్తుంది.

శాంతిపై, రెండు దేశాల సిద్ధాంతంపై హమాస్‌కు విశ్వాసం లేదు' అని అన్నారు. ప్రస్తుత ముసాయిదాలో సవరణలు చేయాలని అమెరికా సూచించింది. అక్టోబర్ ఏడున ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని ఖండించాలని డిమాండ్‌చేసింది. ఆ నరమేధంలో 1200 మంది అసువులు బాసారు. 240 మంది బందీలుగా మారారని ఇజ్రాయెల్ వెల్లడించిన విషయం విదితమే. హమాస్ చర్యల పట్ల ఎలాంటి ఖండన లేకపోవడంతో ఓటింగ్‌కు దూరమయ్యామని బ్రిటన్ తెలిపింది.



## సూరత్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద ఆఫీస్ కాంప్లెక్స్

### 17న ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**సూరత్, డిసెంబరు 12:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆఫీసు కాంప్లెక్స్ గుజరాత్‌లోని సూరత్‌లో నిర్మించారు. సుమారు 3500 కోట్ల నిర్మాణ వ్యయంతో 67 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ కాంప్లెక్స్‌ను నిర్మించారు. ప్రధానిమోడీ ఈనెల 17వ తేదీ ఈ కాంప్లెక్స్‌ను ప్రారంభించనున్నారు. ఈ కాంప్లెక్స్‌లోనే సుమారుగా 4500 వరకూ వజ్రాల ట్రేడింగ్ కార్యాలయాలు ఉంటాయి. గత ఏడాది ఆగస్టులో ఈ భవనం డ్రీమ్‌సిటీగా నిర్మాణం ప్రారంభించారు. డైమండ్ రీసెర్చి అండ్ మెర్కంటైల్ సిటీగా గిన్నిస్ బుక్‌ప్రపంచ రికార్డుల్లోకి ఎక్కింది. 35.54 ఎకరాల్లో ఈ మెగా కాంప్లెక్స్‌ను నిర్మించారు. తొమ్మిదిటవర్లు, 15 అంతస్తుల్లో ఉన్నాయి. 300 చదరపు అడుగులనుంచి లక్ష చదరపు అడుగులవరకూ ఆఫీస్‌స్పేస్ ఉంది. తొమ్మిది టవర్లు కూడా ప్రత్యేకతలు సంతరించుకున్నాయి. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌నుంచి ప్లాటినమ్ ర్యాంక్ కూడా సాధించింది. ప్రారంభోత్సవ వేడుకకకు సుమారు 70 వేలమందికి ఆహ్వానాలు పంపించారు. అనేక వజ్రాల వ్యాపార సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలుప్రారంభించాయి. మొత్తం 65వేలకుపైగా వజ్రాల నిపుణులకు ఈ కాంప్లెక్స్ కేంద్రంగా ఉంటోంది. సేఫ్ డిపాజిట్ వాల్ట్స్, సమావేశపు హాళ్లు, మల్టీపర్పస్ హాల్స్, రెస్టారెంట్లు, బ్యాంకులు, కస్టమ్స్ క్లియరెన్స్ హౌస్, కన్వెన్షన్ సెంటర్, ఎగ్జిబిషన్ సెంటర్లు, శిక్షణా కేంద్రాలు, వినోదకేంద్రాలు, క్లబ్ సెక్యూరిటీ విభాగాలు ఉన్నట్లు నిర్వాహకులు చెప్పారు.



## బిఎస్‌పి ఎంపి డ్యానిష్ ఆలీ సస్పెన్షన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** టిఎంసి ఎంపి మహువా మైత్రేయిపై లోక్‌సభ బహిష్కరణ వేటు వేయడంపై బిఎస్‌పి సభ్యుడు డ్యానిష్ ఆలీ తీవ్రంగా విమర్శించడంతో బిఎస్‌పి అధినేతి మాయావతి ఎంపిని పార్టీ నుంచి సస్పెండ్‌చేసారు. పార్టీవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బిఎస్‌పి ఆయన్ను సస్పెండ్‌చేసింది. పార్టీ ఉత్తరప్రదేశ్ యూనిట్ ఇందుకు సంబంధించి ప్రకటన విడుదలచేస్తూ అమ్రోహా ఎంపి డ్యానిష్ ఆలీ పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నందున సస్పెండ్‌చేసినట్లు వివరించింది. ఇతర విపక్ష సభ్యులతో కలిసి ఆలీ లోక్‌సభ సమావేశాలనుంచి వాకౌట్‌చేసారు. టిఎంసి సభ్యురాలు మహువా మోయిత్రా అనైతికంగా వ్యవహరించారని చెపుతూ సస్పెండ్‌చేయడంపై ఆగ్రహావేశాలు వ్యక్తంచేసిన విపక్షాలతోకలిసి ఆలీ వాకౌట్‌చేసారు. బిజెపి వాటి విధానాలపై నిప్పులు చెరుగుతున్నారు. బిఎస్‌పి అధినేత్రి మాయావతి ఆలీ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించింది. 2018 వరకూ ఆలీ హెచ్‌డి దేవెగౌడ్ జెడిఎస్‌లో ఉన్నారని మిశ్రా గుర్తుచేసారు. దేవెగౌడ విజ్ఞప్తి మేరకే మీకు అమ్రోహా టికెట్ లభించిందని, పార్టీ సిద్ధాంతాలు పాటిస్తారని ఆనాడే దేవగౌడ స్పష్టంచేసారని, అందుకు విరుద్ధంగా వ్యవహరించారని అంటున్నారు.

## అసోం అప్పుడు మయన్మార్‌లో భాగమే

### కపిల్ సిబల్ వ్యాఖ్యలు, ఘాటుగా స్పందించిన హిమంత



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9:** 'అసోం'పై సీనియర్ న్యాయవాది, ఎంపి కపిల్ సిబల్ చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి తెరలేపాయి. సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సందర్భంగా 'అసోం ఒకప్పుడు మయన్మార్‌లో భాగమే' అంటూ సిబల్ వ్యాఖ్యానించారు. దీంతో ఇది కాస్తా రాజకీయ దుమారం రేపింది. ఈ వ్యాఖ్యలపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్రంగా మండిపడ్డారు. 1955 పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కపిల్ సిబల్ తన వాదనలు వినిపిస్తూ, 'వలసలపై ఎలాంటి రికార్డులు ఉండవు. ఒకవేళ మీరు అసోం చరిత్రను చూసినట్లయితే, ఎవరు ఎప్పుడు వచ్చారనేది గుర్తించడం అసాధ్యమని మనకు అర్థమవుతుంది. వాస్తవానికి అసోం ఒకప్పుడు మయన్మార్‌లో భాగం. 1824లో బ్రిటిష్ వారితో చేసుకున్న ఒప్పందంలో భాగంగా అసోంను మయన్మార్ వారికి అప్పగించింది' అని వ్యాఖ్యానించారు. కపిల్ వాదనలకు సంబంధించిన జాతీయ మీడియాల్లో కొన్ని కథనాలు రావడంతో ఇది కాస్తా వివాదాస్పదంగా మారింది. ఈనేపథ్యంలోనే అసోం సిఎం హిమంత బిశ్వ శర్మ తాజాగా స్పందిస్తూ, సిబల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 'అసోం చరిత్ర గురించితెలియని వారు మా రాష్ట్రం గురించి మాట్లాడొద్దు. అసోం ఎప్పుడూ మయన్మార్‌లో భాగం కాదు. కొంతకాలం పాటు దీని గురించి గొడవలు జరిగాయి. అంతే తప్ప, అసోం మయన్మార్‌లో భాగమేనంటూ చెప్పే ఏ డేటాను ఇంత వరకూ నేను చూడలేదు' అంటూ సిఎం ఘాటుగా బదులిచ్చారు.

## జబల్‌పూర్ రైల్వే స్టేషన్‌లో అంధకారం

### సామాన్ల చోరీ.. పడిపోయిన ప్రయాణికులు



**భోపాల్, డిసెంబరు 9:** అది మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ రైల్వేస్టేషన్.. తాము ఎక్కబోయే రైలు కోసం ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు. ఇంతలో హఠాత్తుగా స్టేషన్‌లో కరెంటు పోయింది. ప్రయాణికులకు మొదట ఏమీ అర్థం కాలేదు. చాలాసేపు ఇదే పరిస్థితి నెలకొనడంతో స్టేషన్‌లో గందరగోళం ఏర్పడింది. జబల్‌పూర్ ప్రధాన స్టేషన్‌లోని విద్యుత్ వ్యవస్థ మొత్తం కుప్పకూలడంతో ప్లాట్‌ఫాం నంబరు 1 నుంచి 6 వరకు స్టేషన్ ఆవరణ అంతా అంధకారమయం అయ్యింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో టికెట్ కౌంటర్ కూడా మూతపడింది. ఇది చూసిన ప్రయాణికులు నానా హంగామా చేశారు. ఈ ఘటన జరిగి రెండు రోజులైనా దీనికి బాధ్యులెవరనేది అధికారులు తేల్చలేదు. స్టేషన్ మొత్తంమీద గంటల తరబడి విద్యుత్ లేకపోవడంతో చాలామంది ప్రయాణికుల సామాను చోరీకి గురయ్యింది. చీకటిమాటున దొంగలు రెచ్చిపోయారు. చీకటిలో ఎదుట ఏమున్నదో తెలియ పలువురు ప్రయాణికులు నడిచేటప్పుడు పడిపోయారు. ఈ ఘటన తర్వాత సంబంధిత శాఖ ఇంజినీర్లు మరమ్మతు చేపట్టారు. గంట తర్వాత తిరిగి విద్యుత్ పునరుద్ధరణ జరిగింది. స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్యానెలలో లోపం కారణంగా, ప్లాట్‌ఫారంతో పాటు మొత్తం స్టేషన్ ప్రాంగణం, వివిధ రైల్వే విభాగాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జనరేటర్‌ను ఉపయోగించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఎట్టకేలకు ప్యానెల్‌కు మరమ్మతులు చేసిన తర్వాత విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగింది.

# సోనియాగాంధీ పుట్టినరోజు తెలంగాణకు పండుగ రోజు

- ఆమె రూపంలో తెలంగాణ తల్లి భరోసా
- ఇందిరమ్మ రాజ్యస్థాపన కోసం నా బాధ్యత నిర్వర్తిస్తా
- జన్మదిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



శనివారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా గాంధీభవన్‌లో మాజీ ఎంపి విహెచ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి, మాణిక్‌రావుఠాక్రే తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** సోనియాగాంధీ పుట్టిన రోజు తెలంగాణ ప్రజలకు పండగరోజు, 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ఆమె చొరవతో ప్రారంభమైంది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో సోనియాగాంధీ 78 పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎంపి వి. హనుమంతరావు 78 కిలోల కేక్‌ను సిద్ధం చేయగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ఎఐసిసి ఇంచార్జీ మాణిక్ రావు ఠాక్రే మంత్రులు కేక్ కట్‌చేసి సంబరాలు జరిపినారు.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లా డుతూ తెలంగాణ తల్లి ఎలా వుంటుందో మనం చూడలేదని కానీ సోనియాగాంధీ మాత్రం ఆ తల్లి రూపంలో మనకు భరోసాను ఇచ్చిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేయాలనే ఉక్కు సంకల్పంతో సోనియాగాంధీ ఉండటం వల్లే 60 ఏళ్ళ స్వప్నం సాకారమైందని ఆయన చెప్పారు. ప్రజల ఆకాం క్షలు నెరవేర్చుతూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వేగిరపరుస్తూ ఇంది రమ్మ రాజ్యం స్థాపించి ప్రజలు నాకిచ్చిన బాధ్యతను సంపూర్ణంగా నెర వేర్చుతానని ఆయన హామి ఇచ్చారు.

తెలంగాణ ప్రజలు కృతజ్ఞతపూర్వకంగా వుంటా రని మొన్నటి ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని ఆయన భాష్యం చెప్పారు. ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని ఆయన తెలిపారు. ప్రజల ఆకాం క్షలకు అనుగుణంగానే పరిపాలన కొనసాగుతుంది. కార్యకర్తల కష్టం, త్యాగంతోనే అధికారంలోకి వచ్చామని అన్నారు. కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారికి కాంగ్రెస్ అండగా ఉంటుందని రేవంత్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, మంత్రులు కొమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండ సురేఖ, తుమ్మల నాగేశ్వ ర్ రావు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్, కోదండరెడ్డి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

**సిఎం హోదాలో**

**తొలిసారి గాంధీభవన్ వచ్చిన రేవంత్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలిసారి గాంధీభవన్‌కు సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చారు. ఉదయం తొమ్మిదిన్నరకు ఆయన గాంధీభవన్‌కు చేరుకోగా సేవాదళ్ కార్యకర్తలు ఆయనకు గౌరవ వందనం ఇచ్చారు.

**గాంధీభవన్‌లో సోనియా జన్మదిన వేడుకలు**

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు గాంధీభవన్‌లో జరిగాయి. మధ్యాహ్నం 12గంటలకు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నాగర్‌కర్నూల్ మాజీ లోక్‌సభ సభ్యులు మల్లు రవి కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు.

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుక**

గాంధీభవన్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి ఆధ్వర్యంలలో జరిపారు. తెలంగాణలలో సూర్యచంద్రులు వున్నంతకాలం సోనియాగాంధీ ప్రజల గుండెల్లో వుంటారని శివసేనరెడ్డి అన్నారు. స్వరాష్ట్ర ఏర్పాటుకు పునాది పడ్డరోజు ఇది అని ఆయన అన్నారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆసుపత్రులలో పండ్లు పాలు పంపిణీచేశారు.

# రూ.670 కోట్లను సేకరించిన ఇండియా గ్రిడ్

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** విద్యుత్ నిర్వహణా సంస్థ ఇండియా గ్రిడ్ ట్రస్ట్ సంస్థాగత ప్లేస్‌మెంట్ ద్వారా 670 కోట్ల రూపాయలు సమీకరించింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో వీటి వివరాలను వెల్లడించింది. ఈ నెల 5వ తేదీ ప్రారంభించిన ఐపీ ద్వారా పెట్టుబడిదారుల నుండి బలమైన డిమాండ్‌ను అందుకుంది. ఇంతకు ముందుకు సెప్టెంబరు నెలలో ఇండియా గ్రిడ్ ట్రస్ట్ ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా 400 కోట్ల రూపాయలకు పైగా సేకరించింది. తాజాగా ముగిసిన ప్లేస్‌మెంట్ ద్వారా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 1,070 కోట్ల రూపాయల మేర ఈక్విటీ ఫండ్‌లను విజయవంతంగా సేకరించినట్లయింది. ఈ నిధుల సమీకరణ చాలా వరకూ తమ రుణాలను తగ్గించడానికి ఉపయోగపడుతుందని స్పష్టం చేసింది. అలాగే తమ యూనిట్ హోల్డర్ బేస్‌ను మరింత విస్తరించడానికి సహాయపడ తాయని ఇండియా గ్రిడ్ ట్రస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హర్ష్‌షా వెల్లడించారు.

# మెయిన్స్‌కు అర్హత సాధించిన వారికి జనవరిలో ఇంటర్వ్యూలు

**ఇంటర్వ్యూలకు 2844 మంది అర్హత**

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ దేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సివిల్ సర్వీసెస్-2023 మెయిన్ పరీక్షల ఫలితాలను ప్రకటించారు. ఇంటర్వ్యూలకు అర్హత సాధించిన వారి ఫలితాలను యూపీఎస్సీ ప్రకటించింది.

సివిల్ సర్వీసెస్-2023కి సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్షను ఈ ఏడాది మే నెలలో నిర్వహించగా.. ఆ పరీక్షకు సుమారు 5.5 లక్షల మంది హాజరయ్యారు. కాగా వారిలో మెయిన్‌కు 14,624 మంది అర్హత సాధించగా.. వారికి మెయిన్ పరీక్షలను నిర్వహించారు. అందులో ఇంటర్వ్యూలకు అర్హత సాధించిన వారి ఫలితాలను యూపీఎస్సీ ప్రకటించింది. వారికి వచ్చే ఏడాది జనవరిలో ఇంటర్వ్యూలను నిర్వహించనున్నారు. ఈ సారి ప్రకటించిన ఫలితాల్లో సుమారు 90 మంది వరకు తెలుగు అభ్యర్థులు ఉండే అవకాశం ఉంటుందని విద్యారంగ నిపుణులు చెబుతున్నారు.

# పారిశ్రామిక, ఐటి రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతాం

మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని పారిశ్రామిక, ఐటి రంగాల లో అగ్రగామిగా నిలుపుతామని పరిశ్రమలు, ఐటి, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు వీలైనంత ఎక్కువ కల్పించడమే ధ్యేయంగా చర్యలు తీసుకుం టామని అన్నారు. గతంలో యుపిఏ ప్రభుత్వం ప్రకటించిన ఐటిఐఆర్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు.

# నేడు ఆర్‌అండ్‌బి మంత్రిగా కోమటిరెడ్డి బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** కేబినెట్‌లో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రోడ్లు భవనాలు శాఖ కేటాయించారు. కోమటిరెడ్డి ఆదివారం ఉదయం 9గంటలకు ఐదో అంతస్తులో 5ఎఫ్, 11, 12, 13 రూమ్‌లో పూజలు నిర్వహించాక బాధ్యతలు స్వీకరిస్తారు. ముఖ్యఫైల్స్‌పై సంతకాలు చేస్తారు.

# వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి స్వీప్ చేస్తుంది!

మాజీమంత్రి ఈటల రాజేందర్

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలలో బిజెపి స్వీప్ చేస్తుందని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలు విమర్శలు వచ్చినా, తప్పుడు ప్రచారం చేసినా బిజెపికి ప్రజలు ఎనిమిది సీట్లు కట్టబెట్టారన్నారు. బిజెపికి ఓట్లు, సీట్లు పెంచేందుకు కృషి చేసిన కార్యకర్తలకు దన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంచుకున్నారని అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో నాలుగు స్థానాలు సాధించామని, వచ్చే ఎన్నికల్లో బిజెపి స్వీప్ చేస్తుందన్నారు. బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి అని నిరూపించామన్నారు. మోడి గత తొమ్మిది సంవత్సరాలలో భద్రతతో పాటు, భరోసానే కాదు ప్రపంచవ్యాప్తంగా దేశ గొప్పతనాన్ని చాటిన వ్యక్తి అన్నారు. కరోనాను తట్టుకుని ఆర్థిక పురోగతి సాధిస్తున్న దేశం భారతదేశం అన్నారు. భారతదేశం చుట్టూ ఉన్న దేశాలు ఆర్థికంగా చితికిపోయాయన్నారు. వాటిని ఆదుకున్న వ్యక్తి ప్రధాని మోడి అన్నారు. మోడీ వచ్చిన తరువాత కశ్మీర్‌వంటి ప్రాంతాల్లో కాల్పులు తగ్గిపోయాయన్నారు. భారతదేశం బార్డర్‌లో ఇంచు స్థలం కూడా కబ్జా కాకుండా జెండాలు పాతిన వ్యక్తి మోడి అన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌లలో బిజెపి సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ విజయాన్ని ఆస్వాదిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు మిగితా రాష్ట్రాలలో ఈవీఎంలు ట్యాంపర్ అవుతున్నాయని ఆరోపిస్తున్నారు. వచ్చే పార్లమెంటులో 400 స్థానాలు గెలవడమే లక్ష్యంగా మోడి పనిచేస్తున్నారన్నారు. అయోధ్యలో అందరిని ఒప్పించి రామాలయం కట్టిస్తున్న వ్యక్తి మోడి అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో ఓటేస్తామని ప్రజలు చెబుతున్నారని, రాష్ట్రంలో జరగుతున్న అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతో చేస్తున్నవే అన్నారు. పేదలకు సొంతింటి కళ నెరవేర్చే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

# ఐఎన్‌టియుసి సింగరేణి ఎన్నికల మేనిఫెస్టో విడుదల

- పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు



శనివారం మంత్రి శ్రీధర్‌బాబును ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ కలిసి ఆయనతో మేనిఫెస్టోను విడుదల చేయిస్తున్న దృశ్యం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల మంత్రిగా నియమితులైన దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసికి సంబంధించిన మేనిఫెస్టోను మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పూర్తి సహాయ, సహకారాలు ఐఎన్‌టియుసికి ఉంటాయని, కోల్‌బెల్ట్ వ్యాప్తంగా సింగరేణి కార్మికులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను భారీ మెజారిటీతో గెలిపించినందుకు యావత్ కార్మిక లోకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసి అన్ని ఏరియాలలో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ఎనర్జీ మంత్రి బట్టి విక్రమార్క నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరిం చటంలో ఐఎన్‌టియుసి ఎల్లప్పుడూ ముందుం టుందని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ జాతీయ కార్యదర్శి ఆర్‌డి.చంద్రశేఖర్, ఐఎన్‌టియుసి సెంట్రల్ క్యాంపెనింగ్ ఇన్‌ఛార్జి వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రారంభమైన ప్రజాపాలన

## పథకాల అమలులో సిఎం రేవంత్ మార్క్

## ఆర్టీసి ప్రయాణం ఫ్రీపై మహిళా లోకం హర్షం

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** ఎన్నికల మేనిఫేస్టోలో శ్రీమతి సోనియాగాంధీ ప్రజలకు హామి ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ప్రమాణ స్వీకారం రోజే ఆరు గ్యారంటీల ఫైల్‌పై సంతకం చేసిన సీఎం, వెనువెంటనే ప్రగతి భవన్‌ను జ్యోతిరావుపూలే ప్రజాపరిపాలన భవన్‌గా మార్చి ప్రజా దర్బార్‌ను నిర్వహించగా తెలంగాణ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. కాగా శనివారం అసెంబ్లీలో శాసన సభ్యులు ప్రమాణ స్వీకారం జరగగా అసెంబ్లీ సాక్షిగా మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు పథకాలను సీఎం కేసిఆర్ ప్రారంభించడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణంపై మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తుంది. అంతేకాకుండా సీఎం రేవంత్ తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యతనిస్తూ ఉద్యమ సమయంలో ఉద్యమ కారులపై నమోదైన కేసులను రద్దు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించడంతో పాటు జీవో జారీ చేయడం పట్ల తెలంగాణ ఉద్యమనేతలు, మేధావులు, ప్రజాసంఘాల నేతలు, హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలోనే చెప్పిన విధంగానే సీఎం రేవంత్ ప్రజాస్వామిక సుపరిపాలన అందిస్తున్నారనే సంకేతాలను పంపడంలో సక్సెస్ అయ్యారని రాజకీయ పరిశీలకులు సైతం సదాభిప్రాయాన్ని వ్యక్త పరుస్తున్నారు.

**సిఎం రేవంత్ ప్రజాపాలనపై ఓరుగల్లు మేధావుల స్పందన**

ప్రజాస్వామ్యయుత పాలన అందిస్తామనే హామీతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఆరు గ్యారంటీలు ఇవ్వడం వలన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో విజయం సాధించి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లుగానే కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. తిరునహరి శేషు అన్నారు.

**నిరంకుశ కుటుంబ పాలన నుండి విముక్తి**

సాధించిన తెలంగాణ ఒక నిరంకుశ కుటుంబ పాలనలో చిక్కి అన్ని విధాలా దోపిడికి గురికాగా, దానినుంచి విముక్తి కలిగించారని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు.

**సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలి**

ప్రజాస్వామ్య పాలనలో ప్రజల సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత, తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూనే అభివృద్ధిపై దృష్టి సారించాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర సమన్వయకర్త సాయిని నరేందర్ అభిప్రాయపడ్డారు.

**ప్రజాదర్బారు గొప్ప మార్పుకు నాంది**

రాష్ట్రంలో ప్రజా దర్బారు ఏర్పాటు చేయడం శుభ పరిణామని, గొప్ప మార్పునకు నాంది అని పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు బనుక సిద్దిరాజ్‌యాదవ్ అన్నారు.

# కెటిపిఎస్ టర్బైన్ జనరేటర్‌లో అగ్నిప్రమాదం

- మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది
- తప్పిన పెనుప్రమాదం



**కొత్తగూడెం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** పాల్వంచలోని కేటీపీఎస్ ఆరోదశ 11వ యూనిట్‌లో ఓవరాల్ పనులు పూర్తి చేసుకొని లైటప్ చేసే క్రమంలో టర్బైన్ జనరేటర్‌లో అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడ్డాయి. అసలు ఏం జరిగింది... ఇది ఎలా సంభవించిందో అర్థం కాక అధికారులు ఒక్కసారిగా అవాక్కయ్యారు... వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో మంటలను అదుపు చేశారు... ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... కేటీపీఎస్ ఆరో దశ 11వ యూనిట్‌లోని 500 మెగావాట్ల ఉత్పత్తిని నవంబర్ 16వ తేదీన ఆపివేసి యూనిట్‌లో ఓవరాల్ పనులు చేపట్టారు. యూనిట్‌లోని అన్ని విభాగాల్లో పనులన్నీ పూర్తి చేసి యూనిట్ సక్రమంగా నడుస్తుందని నిర్ధారణకు వచ్చిన తర్వాత ఉత్పత్తికి శ్రీకారం చుట్టారు. ప్రధానంగా బాయిలర్, టర్బైన్, జనరేటర్, ఈఎస్‌టీ విభాగాల్లో గతంలో తలెత్తిన సాంకేతిక సమస్యలను పరిగణలోకి తీసుకొని 22 రోజుల పాటు ఈ పనులన్నింటిని పూర్తి చేశారు. ఓవరాల్ పనుల సమయంలో జనరేటర్ చుట్టుపక్కల యూనిట్‌కు సంబంధించిన ఆయిల్ పడిపోయింది. దీంతో వేస్టు మెటీరియల్‌కు ప్రమాదశాత్తు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన అధికారులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి వాటిని ఆర్పివేశారు. యూనిట్‌లో పొరపాటున మంటలు అంటుకున్నాయని, ఎలాంటి ప్రమాదం లేదని, యూనిట్‌ను తిరిగి రన్నింగ్‌లోకి తెచ్చామని సీఈ మీడియాకు చెప్పారు.

# అప్పు తీర్చలేదని భర్త దారుణ హత్య

## విషయం పొక్కకుండా భార్యనూ కడతేర్చిన దుండగులు

## ఫిల్మ్‌నగంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

## చాకచక్యంగా ఛేదించిన ఫిల్మ్‌నగర్ పోలీసులు



మృతులు ఫాతిమా, ఖాద్రి దంపతులు (ఫైల్)

**హైదరాబాద్ (ఫిల్మ్‌నగర్), డిసెంబరు 9, ప్రభాతవార్త:** అప్పు తీర్చలేదన్న సాకుతో భార్యభర్తలను దారుణంగా హతమార్చిన సంఘటన ఒకటి ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఖాద్రి, ఫాతిమా దంపతులు సత్యనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. మృతురాలు ఫాతిమా రెయిన్బో హాస్పిటల్‌లో డైటిషియన్‌గా పనిచేస్తుండగా, మృతుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ గొర్రెల పామ్ నడుపుతున్నాడు. గొర్రెల ఫామ్‌లో పెట్టుబడి కోసం మృతుడు ఖాద్రి నిందితుల వద్ద 20లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. ఎంతకు ఆ డబ్బులు ఇవ్వకపోవడంతో డబ్బులు విషయమై నదీమ్ కాలనీకి మృతుడు ఖాద్రిని తీసుకువచ్చి నిలదీయడం జరిగింది. దీంతో ఖాద్రి నిందితులకు మధ్య మాట మాట పెరిగి ఖాద్రిని దారుణంగా హతమార్చారు. ఈ సంఘటన గత నెల 28న జరిగింది. తన భర్త కనిపించకపోవడంతో ఖాద్రి భార్య నదీమ్ ఆందోళనకు గురైంది. ఇదిలా ఉండగా మృతదేహాన్ని పాతిపెట్టిన నిందితులు భర్తను చంపిన విషయం భార్య ద్వారా ఎక్కడ పొక్కుతుందోనని భయంతో నిందితులు సత్యనగర్‌లో నివాసం ఉంటున్న మృతుని ఇంటికి (29.11.2023)మరుసటి రోజు వచ్చి మృతుడి భార్య ఫాతిమాను ఆ ఇంట్లోని ఒక రూమ్‌లోకి లాగి అత్యంత కిరాతకంగా తుదముట్టించారు. మృతురాలు కనిపించకపోవడంతో ఫాతిమా సోదరి ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటికే మృతుల దంపతుల మధ్య గొడవలు ఉన్న విషయాన్ని మృతురాలు సోదరి పోలీసులకు చెప్పడంతో ఆ కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. 400 సీసీ కెమెరాలు పరిశీలించగా అసలు విషయం బయటకు వచ్చి హంతకుల కోసం గాలింపు ముమ్మరం చేశారు. హత్య తరువాత నిందితులు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి పరారీలో ఉన్న విషయాన్ని గ్రహించారు. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితులు ముంబైకి చెందిన ఏ1, ఏ2 నిందితులు అజ్గర్ సమీర్, మణికొండకు చెందిన ఏ3 మహమ్మద్ సల్మాన్‌లను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఫిల్మ్‌నగర్ సీఐ రామకృష్ణ తెలిపారు.

# వైద్యుని నిర్లక్ష్యంతో వేములవాడ ఆస్పత్రిలో పసికందు మృతి

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా గర్భంలోనే మరణించిన ఘటన వేములవాడలో చోటు చేసుకుంది. వైద్యుల కారణంగానే శిశువు మరణించాడని బంధువులు ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. బోయినపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామానికి చెందిన అమూల్య కాన్పు కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి మూడు రోజుల క్రితం వచ్చింది. ఆపరేషన్ చేసి డెలివరీ చేయాలని బంధువులు వైద్యులను కోరగా డాక్టర్ బందుబాటులో లేదని సిబ్బంది చెప్పినట్లు బంధువులు ఆరోపించారు. అప్పటికే తీవ్ర కడుపునొప్పితో బాధ పడుతున్న అమూల్యను వైద్యులు గమనించి ఆపరేషన్‌చేసి శిశువును బయటకు తీయడంతో కడుపులోనే శిశువు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో కోపోద్రిక్తులైన బంధువులు వైద్యుల నిర్లక్ష్యం కారణగానే శిశువు మృతి చెందిందని ఆస్పత్రిముందు నిరసనవ్యక్తం చేశారు. బాధ్యులైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎమ్మెల్యే కడియం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: రఘునందన్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలను బిజెపి ఖండిస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత రఘునందన్‌రావు అన్నారు. శనివారం మీడి యాతో మాట్లాడారు. కడియం శ్రీహరి సీనియర్ శాసనసభ్యుడిగా ఈ వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం అన్నారు.

ఎంఐఎంతో బిఆర్ఎస్ అంటకాగితే మాకు సంబంధం లేదన్నారు. ప్రజస్వామ్య యుతంగా బిజెపి ప్రతిపక్ష పాత్రను పోషిస్తుంద న్నారు. సోషల్ మీడియాలో సొంత పార్టీ కార్యకర్తలు వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేయకూడ దన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పెడుతున్న పోస్టులను పార్టీ గమనిస్తుందన్నారు. తాను చేసిన పోస్టు కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు పెట్టానని, దానిలో తప్పు అర్థం తీసుకోవాల్సి పనిచేయలేదన్నారు.

# బిసిలకు మంత్రివర్గంలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలి

## తొలగించిన 26 కులాలను మళ్లీ బిసి జాబితాలో చేర్చాలి

ఎంపి ఆర్.కృష్ణయ్య పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో రామకృష్ణ, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 9, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం బిసి జాబితా నుంచి తొలగించిన 26 కులాలను నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిరిగి బిసి జాబితాలో చేర్చాలని రాజ్య సభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. రేవంత్‌రెడ్డికి ఆర్.కృష్ణయ్యతోపాటు 13 బిసి సంఘాలు సంపూర్ణంగా మద్దతు ప్రకటిం చాయి. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్రం తొలగించిన 26 బిసి కులాల పోరాట సమితి అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం వల్ల 26 బిసి కులాలకు తీరని అన్యాయం జరిగిందని, న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొం దని, ఆ ప్రకారంగా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రేవంత్‌రెడ్డి సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత ఆయన హుందాతనం, ప్రవర్తి స్తున్న తీరు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజా దర్బారు వంటి పనులు ప్రజా ప్రభుత్వ గొప్పతనానికి నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం నిరంకుశంగా, ప్రజావ్యతిరేకంగా ప్రవర్తించడంతో పాటు, బిసిలను పూర్తిగా అణగదొక్కిందని, బిసి సంఘాలు, నిరుద్యోగులు అనేక పోరా టాలు చేసి కెసిఆర్ ప్రభుత్వాన్ని ఓడించి తగిన బుద్ధి చెప్పారని ఆయన గుర్తు చేశారు.

రేవంత్‌రెడ్డి తన మంత్రి వర్గంలో బిసిలకు తగిన న్యాయం చేయాలని, జనాభా ప్రాతిపదికన మంత్రి పదవులు కేటాయించాలని, పంచాయితీరాజ్ రిజర్వేషన్‌లు 20 శాతం నుంచి 40 శాతంకు పెంచాలని, జనాభా గణనలో కులగణన చేపట్టాలని కోరారు.

చట్ట సభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13, 14 తేదీలలో 'చలో ఢిల్లీ' ఆందోళన చేపడుతున్నామని చెప్పారు.

ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ కెసిఆర్ తొలగించిన 26 కులాల ప్రజలు విద్యా, ఉద్యోగ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అందక దశాబ్దం పాటు తీవ్ర ఇబ్బందులకు గురైనారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, కోట్ల శ్రీనివాస్, వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణస్వీకార కార్యక్రమానికి బిజెపి ఎమ్మెల్యేలు దూరం

- ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఉంటే ప్రమాణస్వీకారం చేయమన్న ఎమ్మెల్యేలు
- రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డితో ఎమ్మెల్యేల సమావేశం
- ప్రమాణస్వీకారంపై రాజాసింగ్ వ్యాఖ్యలపై విభేదించిన పలువురు ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బిజెపికి ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దిన్ వ్యవహరిస్తే తాము ప్రమాణ స్వీకారం చేయని స్పష్టం చేశారు. దీంతో శనివారం బిజెపికి చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేయలేదు. ఉదయం బిజెపి ఎమ్మెల్యేలు, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి చార్మినార్‌లోని భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శుకున్నారు. ఆ తరువాత రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన బిజెపిఎల్పి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారిని కిషన్‌రెడ్డి సన్మానించారు. అనంతరం శాసనసభా సమావేశాలపై ఎమ్మెల్యేలతో చర్చించారు. ఈ సమావేశం వాడీవేడిగా జరిగింది. అసెంబ్లీకి హాజరయ్యే అంశంపై ఎమ్మెల్యేల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. జాతీయ నాయకత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేయలేదు.

ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దిన్ ఉంటే ప్రమాణ స్వీకారం చేయబోమని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పష్టం చేశారు. అయితే రాజాసింగ్ వ్యాఖ్యలను ఇతర ఎమ్మెల్యేలు విభేదించారు. అసెంబ్లీకి వెళ్లేందుకు మొగ్గుచూపారు. చివరకు ఈ ఎమ్మెల్యే కూడా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కాలేదు. రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు మొదట అసెంబ్లీకి వెళ్లాలని భావించారు. కానీ అధ్యక్షులు, సహచర ఎమ్మెల్యేల నిర్ణయంపై రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యేలతో కలిసి కిషన్‌రెడ్డి భాగ్యలక్ష్మి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోపంతో వెళ్లిపోయిన రాజాసింగ్ భాగ్యలక్ష్మి ఆలయానికి కూడా రాలేదు. జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా నుంచి కిషన్‌రెడ్డికి ఫోన్ రావడంతో పార్టీ కార్యాలయానికి వచ్చారు. ఎమ్మెల్యేలు ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి అనంతరం రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. అయితే అక్బరుద్దిన్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయవద్దని నడ్డా సూచించినట్లు తెలిసింది. ఇదే విషయాన్ని పార్టీ ఎమ్మెల్యేలకు కిషన్‌రెడ్డి చెప్పారు. అనేక మంది సీనియర్ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఏ ప్రాతిపదికన అక్బరుద్దిన్ ఓవైసిసి ప్రొటెం స్పీకర్ చేశారో స్పష్టం చేయాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మజ్లీస్ ఎమ్మెల్యే అక్బరుద్దిన్ ఓవైసి సమక్షంలో బిజెపి ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేయని, రెగ్యుల్ స్పీకర్ ఎన్నికైన తరువాతే బిజెపి ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేస్తామని స్పష్టం చేశారు.



శనివారం గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు

# బిఆర్‌ఎస్ శాసనసభాపక్ష నేతగా కెసిఆర్ ఏకగ్రీవ ఎన్నిక

## అసెంబ్లీకి వెళ్లే ముందు గన్‌పార్క్ వద్ద బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల నివాళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 9:** బిఆర్‌ఎస్ శాసనసభా పక్ష నేతగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆ పార్టీ సభ్యులు ఎన్నుకున్నారు. పార్టీ సీనియర్ నేత కేశవరావు అధ్యక్షతన కొత్తగా ఎన్నికైన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు శనివారం తెలంగాణ భవన్‌లో సమావేశమై ఈ మేరకు తీర్మానం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో 39 అసెంబ్లీ స్థానాలను గెలుచుకొని బిఆర్‌ఎస్ ప్రధాన ప్రతిపక్ష హోదాలో ఉంది. పార్టీ అధినేత కెసిఆర్‌కు శస్త్రచికిత్స జరిగిన కారణంగా శనివారంనాటి సమావేశానికి హాజరు కాలేదు. కెసిఆర్‌తో పాటు ఆసుపత్రిలోనే ఉన్న కెటిఆర్ కూడా భేటీకి హాజరు కాలేదు. ఈ సమావేశంలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి కెసిఆర్ పేరును బిఆర్‌ఎస్‌ఎల్పీ నేతగా ప్రతిపాదించారు. దాన్ని కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాస్ యాదవ్ బలపరిచారు.

బిఆర్‌ఎస్ శాసనసభ పక్షం మిగతా కమిటీని ఎంపిక చేసే బాధ్యత కెసిఆర్‌కు అప్పగిస్తూ అలాగే బిఆర్‌ఎస్‌ఎల్పీ నేతగా ఎన్నుకుంటూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ్యులందరూ ఆమోదించారు. అనంతరం ఎమ్మెల్యేలందరూ అసెంబ్లీకి బయలు దేరారు. వ్యక్తిగత కారణాల వల్ల ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, ముఠాగోపాల్ సమావేశానికి హాజరు కాలేదు. అసెంబ్లీకి వెళ్లే ముందు మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, మల్లారెడ్డితో సహా బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం అందరూ కలిసి అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. సభలో ప్రస్తుతం బిఆర్‌ఎస్‌కు 39 సీట్లు ఉండటంతో ప్రధాన ప్రతిపక్ష హోదా లభించనుంది. ప్రతిపక్ష పాత్రలో నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తామని బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ ఫలితాలు వచ్చిన మరుసటి రోజే ప్రకటించారు. కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇద్దామని... ఆ తర్వాత వారి వైఫల్యాలను ఎత్తి చూపుతామని తెలిపారు. కాగా, గురువారం అర్ధరాత్రి సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌తో కెసిఆర్.కింద పడటంతో ఆయనకు తుంటి శస్త్రచిక్సిత అనివార్యమైంది. శుక్రవారంనాడు సర్జరీ విజయవంతంగా పూర్తి చేశారు. కెసిఆర్ కోలుకునేందుకు 6 నుంచి 8 వారాల సమయం పడుతుందని వైద్యులు ఇప్పటికే తెలిపారు.

# కాంగ్రెస్, మజ్లిస్ రెండూ ఒక్కటే

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్రష అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్, మజ్లీస్ రెండు ఒక్కటేనని మేము ఇంతకు ముందు అనేక సార్లు చెప్పామని, ఇప్పుడు కూడా మరోసారి చెప్పుతున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు రోజుల్లోనే కాంగ్రెస్, మజ్లీస్ ఒక్కటేనన్న విషయం బయటపడిందన్నారు. కాంగ్రెస్, మజ్లీస్ మధ్య జరిగిన లోపాయకారి ఒప్పందంతోనే సీనియర్ ఎమ్మెల్యేలను కాదని కాంగ్రెస్ మజ్లీస్ ఎమ్మెల్యేలను ప్రొటెం స్పీకర్ చేయాలని భావించిందన్నారు. ప్రొటెం స్పీకర్‌గా సీనియర్ ఎమ్మెల్యేలను నియమించుకునే సాంప్రదాయం ఉన్నదని, కానీ మజ్లీస్ పార్టీ చేసుకున్న ఒప్పందం మేరకు మజ్లీస్ ఎమ్మెల్యే ఓవైసిని ప్రొటెం స్పీకర్‌గా చేయాలని కాంగ్రెస్ భావిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి శాసనసభలో బోటాబోటీగా మెజారిటీ ఉందన్నారు. తుమ్మినా, దగ్గినా తమ ప్రభుత్వం ఎక్కడ కూలిపోతుందేమేనని మజ్లీస్ మద్దతు కోసం ఆ పార్టీకి ప్రొటెం స్పీకర్ అవకాశం ఇచ్చిందన్నారు. ఇతర సీనియర్ ఎమ్మెల్యేలను కాదని, మజ్లీస్ పార్టీకి ప్రొటెం స్పీకర్‌గా అకవాశం ఇవ్వడాన్ని బిజెపి ఖండిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు రోజులు కాకముందే మజ్లీస్‌తో తన పాత విధానాలను కాంగ్రెస్ మళ్లీ అవలంబిస్తుందన్నారు. కాంగ్రెస్, మజ్లీస్ రెండు ఒక్కటేనని ఇంతుకుముందు ఎన్నోసార్లు చెప్పామని ఇప్పుడు అదే నిజమైందన్నారు. ఇప్పు డు కాంగ్రెస్ పార్టీ అసలు రంగు బయట పడిం దన్నారు. రెగ్యులర్ స్పీకర్ బాధ్యతలు చేపట్టాకే బిజెపి ఎమ్మె ల్యేలు ప్రమాణ స్వీకారం చేస్తార న్నారు. శాసనసభ నిబంధనలు ఉల్లంఘించి ప్రొటెం స్పీకర్ బాధ్యతలు మజ్లీస్ ఇవ్వడంపై గవర్న ర్‌కు ఫిర్యాదు చేస్తామని గవర్నర్ పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీలుగా పల్లా, కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి రాజీనామా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 9:** ఎమ్మెల్సీలుగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి రాజీనామా చేశారు. ఈ మేరకు వారు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి తమ రాజీనామా పాత్రలను అందజేశారు. వెంటనే వారి రాజీనామాను మండలి చైర్మన్ ఆమోదించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వీరు వరుసగా జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, హుజురాబాద్ నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. నిబంధనల ప్రకారం 15 రోజుల లోపు ఏదో ఒక సభ్యత్వానికి రాజీనామా చేయాలి, ఖాళీ అయిన స్థానిక ఎన్నికల కమిషన్ ఆరు మాసాలలోపు ఎన్నికలు నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని కలిసి ఎమ్మెల్సీలుగా రాజీనామా చేస్తున్నట్లు లేఖలు అందజేశారు. వీరి రాజీనామాలను మండలి చైర్మన్ ఆమోదించారు. కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి 2021లో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో ఎమ్మెల్యే కోటాలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఖరారయ్యారు.



మాజీ సిఎం కెసిఆర్‌ను పరామర్శించడానికి శనివారం యశోదా ఆస్పత్రికి వచ్చిన చినజీయర్‌స్వామి

# వాకర్ సాయంతో కెసిఆర్ అడుగులు

- ఆరోగ్యం కాస్త మెరుగుపడిందన్న వైద్యులు
- కెటిఆర్‌తో మాట్లాడిన అసదుద్దీన్, అఖిలేష్
- మాజీ సిఎంను పరామర్శించిన చినజీయర్ స్వామి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 9:** బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు క్రమంగా కోలుకుంటున్నారు. శుక్రవారం జరిగిన తుంటి ఎముక మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం కావడంతో... వైద్యుల పర్యవేక్షణలో అయన నడవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం యశోద ఆసుపత్రి వైద్యులు రెండో రోజు హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. కెసిఆర్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉంది. ఆయన్ను నిత్యం వైద్య బృందం పర్యవేక్షిస్తోందని, బెడ్ మీద నుంచి లేచి ఆయన నడవగలుగుతున్నారని వైద్యులు పేర్కొన్నారు. ఆర్తోపెడిక్, ఫిజియోథెరపీ వైద్యుల పర్యవేక్షణలో కెసిఆర్ నడుస్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్య పురోగతి పట్ల సంతృప్తిగా ఉన్నామని వైద్యులు వెల్లడించారు. కెసిఆర్ మానసికంగా ధృఢంగా ఉన్నారని, శరీరం ఇలాగే సహకరిస్తే రెండు, మూడు రోజుల్లో డిశ్చార్జి చేసే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు. సుమారు ఆరు నుంచి ఎనిమిది వారాల విశ్రాంతి అవసరం ఉంటుందన్నారు. కెసిఆర్ సాధారణ అహారం తీసుకుంటున్నారని, శ్వాసకు సంబంధించిన వ్యాయామం కూడా చేయిస్తున్నారని తెలిపారు. కొన్ని రోజుల పాటు ఫిజియోథెరఫీ కొనసాగించాల్సి ఉంటుందని వైద్యులు వివరించారు. ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసి యశోద ఆసుపత్రికి వెళ్లారు. కెటిఆర్‌ను కలిసి కెసిఆర్ అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సమాజ్‌వాద్ పార్టీ నేత, ఉత్తరప్రదేశ్ మాజీ సిఎం అఖిలేష్ యాదవ్, కెటిఆర్‌కు ఫోన్ చేసి కెసిఆర్ ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకున్నారు. కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టరన సంజయ్ ఆధ్వర్యంలో కెసిఆర్‌కు 20 మంది వైద్యుల బృందం సర్జరీ పూర్తి చేసిన విషయం తెలిసిందే. కాగా, కెసిఆర్‌ను శ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి శనివారంనాడు యశోద ఆసుపత్రికి వచ్చి పరామర్శించారు. అనంతరం అక్కడే ఉన్న కుటుంబసభ్యులతో చిన్నజీయర్ స్వామి కొంతసేపు మాట్లాడినట్లు తెలుస్తోంది.

# అసెంబ్లీ సమావేశాలు వాయిదా

## 14న స్పీకర్ ఎన్నిక, స్పీకర్‌గా ప్రసాద్‌కుమార్

## 15 నుంచి మండలి సమావేశాలు ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 9:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 14(గురువారం)కు వాయిదా పడ్డాయి. పునఃప్రారంభమైన తొలిరోజున అసెంబ్లీ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. ఆ మరుసటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగిస్తారు. తర్వాత రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టి చర్చిస్తారు. ఆ తర్వాత ఎన్ని రోజులు సభ నిర్వహించాలనేది స్పీకర్ ఎన్నిక అనంతరం జరిగే బిఏసీలో నిర్ణయిస్తారు. శనివారం ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ఎంఐఎంకు చెందిన చంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ప్రమాణం చేయించారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తర్వాత డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆ తర్వాత వరుసగా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రమాణం చేశారు. మాజీ సిఎం కెసిఆర్‌కు సర్జరీ దృష్ట్యా ప్రమాణ స్వీకారానికి కెటిఆర్ రాలేదు. ప్రమాణ స్వీకారానికి తనకు మరో రోజు సమయం ఇవ్వాలని అసెంబ్లీ సెక్రటరీని ఆయన కోరారు. కాగా, సభ వాయిదా వేసే ముందు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభ కార్యక్రమం ఉందని, మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా పాల్గొనాలని ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసి ప్రకటించారు. సభ్యులకు సూచించారు. ఇదిలా ఉండగా, స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ ఎన్నికయ్యే అవకాశం ఉంది. స్పీకర్ ఎన్నిక నోటిఫికేషన్ రాగానే గురువారం ఉదయం నామినేషన్ దాఖలు చేయనున్నారు. 15వ తేదీ నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆ రోజు ఉదయం 11 గంటలకు ప్రారంభం అయ్యేందుకు గవర్నర్ తమిళిసై సమ్మింగ్ నోటిఫికేషన్ జారీ చేశారు.

## మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటుపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించండి

### హైకోర్టులో కాంగ్రెస్ నేత నిరంజన్ పిల్

**హైదరాబాద్, డిసెంబరు 9 , ప్రభాతవార్త :** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (కెఎల్ ఐఎస్ ) లో భాగమైన మేడిగడ్డ ప్రాజెక్ట కుంగుబాటు, నిధుల దుర్వినియోగంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ( సిబిఐ ) తో విచారణకు ఆదేశించాలని అభ్యరిస్తూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్ ) దాఖలైంది. టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు జి నిరంజన్ ఈ పిల్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర జల్‌శక్తి శాఖ, ది నేషనల్ డ్యా సేఫ్టీ అథారిటీ, నేషనల్ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటిని ప్రతివాదులుగా చేర్చారు. డ్యాం కుంగు బాటుతో తిరిగి మొదట్నుంచి పనులు మొదలు పెట్టాల్సి న అవసరం ఉందని డ్యా సేఫ్టీ అథారిటీ చెబుతోందని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఆ పరిస్థితి వచ్చిందని కోర్టు దృష్టికి తెచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట కార్పోరేషన్ పేర రూ. 86 వేల కోట్లు సేకరించిన వ్యవహారంపై దర్యాప్తు అవసరమని పిల్ లో పేర్కొన్నారు.

## మక్తల్ ఎమ్మెల్యే మానవత్వం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 9, ప్రభాతవార్త:** మక్తల్ ఎమ్మెల్యే మానవత్వం చాటుకున్నారు. కళ్లెదుట ఎక్కడ ప్రమాదం జరిగిన దగ్గరుండి దవాఖానలో చేర్పించే వరకు సాయం చేయడం ఆయన నైజం. సరిగ్గా అదే జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండల కేంద్రంలో ఫ్లై ఓవర్ వద్ద వ్యవసాయ కూలీ గిరిజన మహిళను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అదే సమయంలో ప్రమాణ స్వీకారం ముగించుకొని మక్తల్ నియోజకవర్గ కేంద్రానికి బయలు దేరిన ఆయన జడ్చర్ల మండల కేంద్రానికి చేరుకున్నారు. గిరిజన మహిళను గాయాలు కావడం చూసి వెంటనే తన వాహనం దిగి ఆమెతో మాట్లాడారు. తన సొంత కారులో మహిళను తీసుకొని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్‌వీఎస్ దవాఖానలో చికిత్స అందించి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి, మెరుగైవన చికిత్స అందించాలని వైద్యులకు సూచన చేసి మరీ అక్కడి నుంచి బయలు దేరారు.

# రైతులకు బోనస్, రైతుబంధు ఎప్పుడిస్తారో చెప్పాలి

- మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రకటించిన రైతు హామీలను ఎప్పుడు అమలు చేస్తారని మాజీమంతి హరీష్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈమేరకు శనివారం శాసనసభలో ప్రమాణస్వీకారాలు ముగిసిన తర్వాత అసెంబ్లీ మీడియాపాయింట్ వద్ద మాజీ మంత్రి జగదీశ్వర్‌ంరెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నలు సందించారు.

సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వం నిర్ణయం కోసం రైతులంతా నిరీక్షిస్తున్నారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో రూ.500బోనస్ ఇచ్చి వడ్లను కొనుగోలు చేస్తామని ,రూ.15వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని రైతులకు బోనస్, రైతుబంధు ఎప్పుడిస్తారో తెలపాలన్నారు.

అలాగే ధాన్యాన్ని అమ్మవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బోనస్‌తో పాటు కొనుగోలు చేస్తామనిని ప్రచారంలో చెప్పారన్నారు. ఆహామీలు ఎప్పుడు అమలవుతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తుఫాన్ వలన్ల వడ్లు తడిసిపోయి నష్టపోయిన రైతులను అద్దుకోవాలని హరీష్‌రావు కోరారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్

**కాంగ్రెస్, సిపిఐ పొత్తును రాష్ట్ర ప్రజలు ఆదరించారు : కూనంనేని**

కాంగ్రెస్, సిపిఐ పొత్తును రాష్ట్ర ప్రజలు ఆదరించారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కూనంనేని మాట్లాడుతూ రాష్ట్ర పరిణామాల దృష్ట్యా పొత్తుకు వెళ్ళామన్నారు.

ప్రజలందరూ ఒక్కరైన కమ్యూనిస్టుపార్టీ నుంచి అసెంబ్లీలో ఉండాలని అనుకున్నారని అందుకే మెజార్టీతో తనను గెలిపించారని అన్నారు. అసెంబ్లీలో అన్నివర్గాల ప్రజల వాణి వినిపించాల్సిన బాధ్యత తనపై ఉందని పోరాటాలకు తాము ఎప్పుడూ ముందుంటామని వెల్లడించారు. పదేళ్ల నుంచి ఉక్కిరి, బిక్కిరి అయిన ప్రజలు ఇప్పుడు స్వేచ్ఛ వాయువు పీల్చుకుంటున్నారని అన్నారు. ఉపా కేసులు కూడా గతంలో పెట్టారని గుర్తుచేశారు. సమస్యలు పరిష్కారం కాని తెలంగాణగా మిగిలిందని గత ప్రభుత్వం చేసిన తప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేయకుండా చూసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తూ ప్రభుత్వం పనిచేయాలని ఆకాంక్షించారు.

**సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం : రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్**

గడీల పాలను అంతం పలికామని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల గౌరవం కాపాడుతామని, సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్నారు. గడీల పాలను ప్రజలు చరమగీతం పాడి నాకు భారీ మెజార్టీ ఇచ్చిన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా సింగరేణి ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. 25ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లబించిందన్నారు.

**నియోజకవర్గాన్ని అభివృద్ధి జైవీర్‌రెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే**

మాతాతగారు, నాన్నగారిని అదర్శంగా తీసుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీలోని మీడియాపాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చిన ఏఐసిసి పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. నావంతు కృషిగా ఎస్ఎల్‌బిసి కాలువను మరో తొమ్మిది కిలోమీటరున్న పొడిగించే విధంగా కృషి చేస్తానన్నారు.

## వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి, డిఎంఇపై హైకోర్టు సీరియస్

### ఇకపై ప్రతిసారి స్వయంగా హాజరుకావాలని ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డైరక్టర్ ఆఫ్ మెడికల్(డీఎంఈ) పోస్టులో సీనియారిటీ ప్రకారం నియామకం చేపట్టాలని కోరుతూ హెల్త్‌కేర్ రీఫామ్స్ డాక్టర్స్ అసోసియేషన్(హెచ్‌ఆర్‌డీఏ) ప్రెసిడెంట్ డాక్టర్ మహేష్ వేసిన పిటిషన్‌లో కోర్టు ధిక్కరణ చేసినందుకు వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, డీఎంఈ రమేష్ రెడ్డిపై హైకోర్టు సీరియస్ అయింది. కోర్టు ధిక్కరణకు పాల్పడిన నేపథ్యంలో ఇకపై ప్రతి వాయిదాకు స్వయంగా హాజరు కావాలని ఆదేశించింది. డీఎంఈ పోస్టులో వైద్య, ఆరోగ్య శాఖలో ఉన్న సీనియారిటీ ఆధారంగా డీఎంఈని నియమించాలని.. కానీ ఇన్‌చార్జ్‌గా ఉన్న వ్యక్తి సీనియర్ మోస్ట్ కాదని పిటిషనర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కోర్టు దీనిపై వివరణ ఇవ్వాలని తగిన చర్యలు తీసుకోవాలని గతంలో ఆదేశించింది. దీంతో సీరియస్ అయిన హైకోర్టు ఇకపై ఎప్పుడు వాయిదా జరిగిన స్వయంగా రిజ్వీ, రమేష్ రెడ్డి హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది.

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసిన సింగరేణి

- 84 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు
- 27వ తేదీనే 12 కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 39,738 మంది కార్మికులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో ఈ నెల 27న జరుగనున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది. శనివారం సాయంత్రం జారీ చేసిన సర్క్యులర్‌లో పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వివరాలను వెల్లడించారు. సింగరేణి వ్యాప్తంగామొత్తం 11 ఏరియాలకు గాను 84 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, పోలింగ్ ముగిసిన తరువాత ఆయా రీజియన్లలో 12 చోట్ల కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం పేర్కొంది. సింగరేణి సంస్థలోని కార్పొరేట్‌లో 5 పోలింగ్ కేంద్రాలు, కొత్తగూడెంలో 6 పోలింగ్ కేంద్రాలు, ఇల్లందులో 3, మణుగూర్‌లో 7, రామగుండం డివిజన్ 1లో 11, రామగుండం డివిజన్ 2లో 6, రామగుండం డివిజన్ 3లో 6, భూపాలపల్లిలో 9, బెల్లంపల్లిలో 5, మందమర్రిలో 11, శ్రీరాంపూర్‌లో అత్యధికంగా 15 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సింగరేణి యాజమాన్యం పేర్కొంది. రామగుండం రీజియన్‌లోని ఆర్జీ 1, 2, 3 ఏరియాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియను గోదావరిఖనిలోని ఆర్జీ 1 కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు సర్క్యులర్‌లో పేర్కొంది.

# యాసంగిలో 40 శాతం సన్నాల సాగు భేష్

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనులో మొత్తం వరి సాగు విస్తీర్ణంలో 40 శాతం సన్న రకాలు వేస్తే మంచిదని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వానాకాలంలో దేశ వ్యాప్తంగా ధాన్యం ఉత్పత్త తగ్గిపోవడం, మార్కెట్‌లో బియ్యానికి డిమాండ్ ఉండటంతో తెలంగాణలో ఈ యాసంగి సీజనులో వరి సాగుకు ప్రాధాన్యం పెరిగింది. దొడ్డు రకాలతో పోలిస్తే సన్న కాలకు మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగా ఉంది. వానాకాలంలో పండించిన సన్నాలను మార్కెట్లలో క్వింటా మద్దతు ధరను మించి 2,600 రూపాయల నుండి 3,400 రూపాయల వరకూ కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సన్నాలపై దృష్టిసారించాలని శాస్త్రవేత్తలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ యాసంగిలో రాష్ట్రం మొత్తం మీద దాదాపు 50 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని అంచనా వేస్తున్నారు. ఇందులో సన్న రకాలకు సంబంధించి 8 రకాల వంగడాలను సాగు చేయాలని రైతులకు సూచిస్తున్నారు. వీటిలో తెలంగాణ సోనా, కూనారం-1638, వరంగల్-962, జగిత్యాల-24423, కూనారం సన్నాలు, ఆర్ఎస్ఆర్-10754, కాటన్ దొర సన్నాలు, జగిత్యాల సాంబ రకాలను ఈ యాసంగి సీజనులో సాగు చేస్తే మేలని చెబుతున్నారు.






ప్రముఖ ఓటిటి మాధ్యమాల్లో ఒకటైన నెట్‌ఫ్లిక్స్ సంస్థ అధినేత టెడ్ సారండోస్ ప్రస్తుతం హైదరాబాద్‌లో తన బృందంతో కలిసి పలువురు సినీ ప్రముఖులను కలుస్తున్నారు. ఇప్పటికే సూపర్‌స్టార్ మహేష్‌బాబు, మెగాస్టార్‌చిరంజీవి, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, నాగచైతన్య ,రాజమౌళి వంటి ప్రముఖులను కలిశారు. అనంతరం ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్‌లను కూడ ప్రత్యేకంగా కలిశారు. ప్రభాస్‌తో కల్కి 2898 ఏడీ కూడా ఉండగా, అల్లు అర్జున్‌తో పుష్ప2 టీం ఉంది.. వీరందరినీ ఈ టీం కలిసిన ఫొటోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతునాయి.

# సెకండ్ సింగిల్ రిలీజ్ డేట్

విక్టరీ వెంకటేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం సైంధవ్..ఈచిత్రంలో శ్రద్ధశ్రీనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది ..యువదర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందుతోంది.. యాక్షన్, థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రంలో బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ విలన్‌గా నటిస్తున్నారు. కీలకపాత్రల్లో ఆర్య, రుహాని శర్మ, ఆండ్రియా, జయప్రకాష్ నటిస్తున్నారు. ఇప్పటికే




ఈమూవీనుంచి విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్‌కు , ఫస్ట్‌సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈ మూవీనుంచి సరదా సరదాగా అనే పల్లవితో సాగే సెకండ్ సాంగ్‌ను డిసెంబర్ 11న విడుదల చేయనున్నట్టు మేకర్స్ శనివారం రాత్రి తెలిపారు. ఈమేరకు ఒక పోస్టర్‌ను కూడ విడుదల చేశారు. వెంకటేష్ పవర్‌ఫుల్ రోల్‌లో కన్పించనున్న ఈమూవీని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయినపల్లి నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# సందీప్ కిషన్ మళ్లీ ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి..

హీరో సందీప్ కిషన్ , క్రియేటివ్ డైరెక్టర్ విఐ ఆనంద్‌దర్శకత్వంలో ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో చేస్తున్న చిత్రం 'ఊరు పేరు భైరవకోన'తో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగా ఉన్నారు. ఇపుడు ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం 26 కోసం మళ్లీ జతకట్టారు. సందీప్ కిషన్‌తో సివి కుమార్ ఈప్రాజెక్టుకు దర్శకత్వం వహిస్తునాననరు. ప్రాజెక్ట్ జెడ్, మాయవన్ వరల్డ్‌లో సెట్‌చేయబడిన ఈ సైన్స్ యాక్షన్ థ్రిల్లర్ ..దీనికి సీక్వెల్ ఈచిత్రానికి మాయావన్‌అని టైటిల్ పెట్టారు. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లి సమర్పణలో రాంబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని



నిర్మిస్తున్నారు. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ధర్మ ప్రొడక్షన్స్ మొదటి ఓటిటి చిత్రం గిల్టీతో తన నటనను ప్రారంభించి , ఆ తర్వాత విమర్శకుల ప్రశంసలు పొందిన అంథాలజీ సిరీస్ రే. స్ట్రీమింగ్‌సిరీస్ మోనికా ఓ మై డార్లింగ్‌లో నటించి గుర్తింపు తెచ్చుకున్న ఆకాంక్ష రంజన్ కపూర్ . ఈచిత్రంలో సందీప్‌కిషన్‌కు జోడీగా నటిస్తున్నారు. పైన పేర్కొన్న ఒటిటి కంటెంట్‌తో ఇప్పటికే తన నటనా నైపుణ్యాన్ని నిరూపించుకున్న ఆకాంక్ష రంజన్ కపూర్ మాయావన్‌తో వెండితెర ఎంట్రీ ఇస్తున్నారు. టాప్‌క్లాస్ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్‌నడ్స్‌తో హైబడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. సూపర్‌విలన్‌తో ఒక సామాన్యుడి ఘర్షణ కథగా ఉండ బోతోంది. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. మరిన్నివివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.




లేటెస్ట్ ఫోటో షూట్: ఊర్వశీ రౌతేలా

# నాగచైతన్య 'తండేల్' మూవీ ప్రారంభం

యువసామ్రాట్ నాగచైతన్య అక్కినేని, దర్శకుడు చందూ మొండేటి గీతాఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసునిర్మించనున్న క్రేజీ ప్రాజెక్టు 'తండేల్' .. కోసం ముచ్చట గా మూడోసారి చేతులు కలిపారు. నాగచైతన్యకు హయ్యస్ట్ బడ్జెట్ చిత్రమిది. తండేల్ శనివారం గ్రాండ్ ముహూర్తం వేడుకను జరుపుకుంది. కింగ్ నాగార్జున , విక్టరీ వెంకటేష్ , పలువురు సినీ ప్రముఖులు ఈ పూజాకార్యక్రమానికి హాజరయ్యారు. తొలి సన్నివేశానికి నాగార్జున కెమెరా స్విచ్చాన్ చేయగా, వెంకటేష్ క్లాప్ ఇచ్చారు. అల్లు అరవింద్ స్క్రిప్టును దర్శకుడికి అందజేశారు. మూవీ గ్రాండ్ లాంచింగ్ ఈవెంట్‌లో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడారు. ఈచిత్రం ఇవాళ ప్రారంభం కావటం ఆనందంగా ఉందన్నారు. మా హీరో దర్శకుడు ఎపుడు షూటింగ్ అనే కంగారు లేకుండా ఈకథని మనం అనుకున్న స్థాయిలో అద్భుతంగా చూపించాలనే దానిపై దృష్టిపెట్టారన్నారు. ఈ కథని ఒక వరల్డ్ లోకి తీసుకెళ్లి చూపించాలన్నారు. ఆవరల్డ్ క్రియేట్ చేయటానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నా మన్నారు. ఒక సినిమాహిట్ అయితే దర్శకుడికి చాలా అవకాశాలు వస్తాయని, కానీ ఎన్ని ఆఫర్లు వచ్చినా ఇచ్చిన కమిట్‌మెంట్ కోసం గీతాఆర్ట్స్ లోనే సినిమా చేయాలని నిర్ణయించుకుని , ఈకథకు నాగచైతన్య సరిపోతారని ఆయన్ని దగ్గరకి తీసుకెళ్లినపుడు ఆయన ఎక్సయిట్ అయ్యారన్నారు. హీరో నాగచైత న్య మాట్లాడుతూ, ఏడాదిన్నరగా ఈ కథతో ట్రావెల్ అవుతూవస్తున్నామన్నారు. ప్రీప్రొడక్షన్‌లో ప్రతి అడుగుని చాలా ఎంజాయ్ చేశానని అన్నారు. చాలా కొలబరేటివ్‌గా పనులు జరిగాయన్నారు. శ్రీకాకుళం వెళ్లి మత్స్యకార కుటుంబాలని కలవటం ,చందూ,నేను కథపై చర్చించటం ,శ్రీకాకుళం యాసపై వర్క్ అవుట్‌చేయటం చాలా విషయాలపై ప్రత్యేక దృష్టితో పనిచేశా మన్నారు. ఏసినిమాకు



ఇంత ప్లానింగ్‌తో ముందుకు వెళ్లలేదన్నారు. ఈ ప్రాసెస్‌ను చాలా బాగా ఎంజాయ్ చేస్తూవచ్చానన్నారు. ఇది ప్రతిసినిమాలా కాదని, చాలా ప్రత్యేకమైందన్నారు. బలమైన కథ, కావాల్సిన సమయం తీసుకుని పక్కాగా ప్లాన్ చేసుకునివెళ్దామని అరవింద్‌గారు ముందు నుంచి మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహించారన్నారు. కథకు కావాల్సిన బడ్జెట్ సపోర్ట్ ఇస్తున్న అరవింద్‌గారికి ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో నిర్మాత బన్నీవాసు, సాయిపల్లవి, దర్శకుడు చందూ మొండేటి తదితరులు మాట్లాడారు.

# 'గుంటూరు కారం' రెండో పాట విశేషాలు

సూపర్‌స్టార్ మహేష్‌బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ గుంటూరు కారం..ఈచిత్రంలో రమ్యకృష్ణ, ప్రకాష్‌రాజ్, జయరాం, జగపతి బాబు ,రఘుబాబు ,సునీల్, బ్రహ్మానందం వంటివారు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. హారిక, హాసిని క్రియేషన్స్ సంస్థ ఈమూవీని గ్రాండ్‌గా నిర్మిస్తోంది. శ్రీలీల, మీనాక్షిచౌదరి హీరోయిన్లుగా నటిస్తు న్నారు. ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల విడుదలైన తొలిసాంగ్ థమ్ మసాలా అందరినీ ఎంతో ఆకట్టుకుంది .ఓ మై బేబీ..అనే పల్లవితో సాగే సెకండ్ సాంగ్ ప్రోమోను డిసెంబర్ 11న సాయంత్రం 4.04 గంటలకు అలాగే, ఫుల్ లిరికల్ వీడియోను డిసెంబర్ 13న విడుదల చేయనున్నట్టు మేకర్స్ శనివారం సాయంత్రం ఒక పోస్టర్ ద్వారా అనౌన్స్‌చేశారు. సూపర్‌స్టార్ మహేష్‌బాబు బుగ్గపై శ్రీలీల ముద్దుపెడుతున్న ఈ సెకండ్ సాంగ్ రొమాంటిక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది .ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 12న భారీస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# 'పిండం' మూవీ మరో ఎత్తు:

ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవిజంటగా నటించిన చిత్రం పిండం... ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈచిత్రాన్ని నిర్మించారు. ఈసినిమా డిసెంబర్ 15న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల కానుంది.ఈనేపథ్యంలో దర్శకుడు సాయికిరణ్ దైదా మీడియాతో మాట్లాడారు.

**అసలు ఈసినిమా కథ ఎలా ఉండబోతుంది?**

నల్గొండజిల్లాలో ఒక ఘటన జరిగింది.. అది మా నాయనమ్మ చెప్పటంవల్ల నాకు గుర్తిండిపోయింది.దానిచుట్టూ కథ అల్లుకుని ,ఎలాంటి సినిమా తీస్తే బాగుంటుందని అన్పించింది. దీనికిహారర్ జానర్‌లో తోడైతే బాగుంటుందనే ఆలోచనతో పిండం సినిమా స్టార్ట్‌చేశాను. యదార్థ సంఘటన చుట్టూ కల్పిత కథ అల్లుకోవటం జరిగింది. ప్రేక్షకులు హారర్ జానర్ చిత్రాలు చూడటానికి వచ్చేది భయపడటం కోసమే.. ఆ హారర్ అనుభూతిని కల్గించి, భయం ఇవ్వాలి.. ఇది నా మొదటి సినిమాకాబట్టి భారీ తారాగణం ఉండదు. కథ బలంగా ఉండాలి. దాన్ని దృష్టిలోపెట్టుకుని స్క్రిప్టును ఎంతో శ్రద్ధగా



రాసుకోవటం జరిగింది. హారర్ సినిమా కాబట్టి ప్రేక్షకులను భయపెట్టే సన్నివేశాల మీద ప్రత్యేక దృష్టిపెట్టాను. సినిమా మొత్తం పూర్తయ్యాక సినిమా చూసుకుని విజయం పట్ల మరింత నమ్మకం కలిగింది. అపుడే ప్రచార క్యాక్రమాలను స్టార్ట్‌చేశాం.

**'పిండం' అనే టైటిల్ పెట్టాటానికి కారణం?**

పిండం అంటే రెండు అర్థాలు ఉన్నాయి. కడుపులో బిడ్డ పెరుగుతున్నపుడు పిండాకారం అంటారు. అలాగే ఒక మనిషి చనిపోయాక పెట్టేది పిండం అనే అంటాం.. అసలు అది ఏంటి అనేది సినిమా చూస్తే తెలుస్తుంది. ఎందుకంటే కథలో కోర్‌పాయింట్ అదే . నేను కథ రాసుకున్నపుడే పిండం టైటిల్ అనుకున్నాం. ఇలాంటి నెగటివ్ టైటిల్ ఎందుకు ,అసలే ఇండస్ట్రీలో సెంటిమెంట్స్ ఎక్కువ అని నా టీం కూడ టైటిల్ మార్చమంది. అయితే ఒక మూఢ నమ్మకాన్ని పట్టుకుని, కథకిసరిగ్గా సరిపోయే టైటిల్‌ను కాదని వేరే టైటిల్‌పెట్టటం నాకు కరెక్టు కాదని అన్పించింది. సినిమా చూశాక అందరూ అంటారు. ఇదే ఈ సినిమాకు కరెక్ట్‌టైటల్‌అని .. భవిష్యత్‌లో కూడ నేను ఏ సినిమా చేసినా కథకు సరిపోయే టైటిల్ పెడతాను.

**మొదటి సినిమా కోన వెంకట్‌తో చేయాల్సిఉంది కదా?**


కోన వెంకట్‌గారు నాకు యుఎస్‌లో పరిచయం .ఒకసారి ఆయనకు నేను రాసుకున్న క్రైమ్‌కామెడీ కథ చెప్పాను. ఆ కథ కోనగారికి నచ్చింది. అన్నీ ఆయనే దగ్గరుండి చూసుకున్నారు. దానికి సిద్దు జొన్నలగడ్డ హీరో .డల్లాస్‌లోనే షూటింగ్ జరగాల్సి ఉంది. కానీ అపుడు కోవిడ్‌కారణంగా కుదరలేదు. ఆతర్వాత డీజే టిల్లు సినిమా వచ్చి సిద్దు ఇమేజ్ మారిపోయింది.

**శ్రీరామ్‌ను తీసుకోవాలనే ఆలోచన ఎవరిది?**

నాకు మూడు నాలుగు కాస్టింగ్ అప్షన్లు ఇచ్చారు. అందులో శ్రీరామ్ పేరు చూడగానఎగ్జయిట్‌అయ్యాను. ఆయన నటించిన సినిమాలు చూసి ఉన్నాను. ఆయన ఎలా నటిస్తారో తెలుసు. ఈ పాత్రకిశ్రీరామ్‌గారు నూటికి నూరుశాతం సరిపోతారు. ఆయనలో ఒక వింటేజ్ లుక్ ఉంటుంది. 1990ల కథకి ఆయన బాగా సెట్ అవుతారు.

# 'డంకీ' కోసం యుఎఇలో స్పెషల్ సాంగ్

కింగ్‌ఖాన్ షారూక్, దర్శకుడు రాజ్‌కుమార్ హిరాని కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం డంకీ.. ప్రపంచవ్యాప్తంగా ఈసినిమా డిసెంబర్ 21నవిడుదలకానుంది.. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి అంచనాలను పెంచుతున్న ఈమూవీ నుంచి డంకీ డ్రాప్ 4 అంటూ ట్రైలర్‌ను విడుదలచేశారు. దీంతో అంచనాలు నెక్ట్స్ రేంజ్‌కు చేరుకున్నాయి.. డైరెక్టర్‌రాజ్ కుమార్ హిరాని అందరి హృదయాలను ఆకట్టుకునేలా ఈచిత్రాన్ని తెరకెక్కించిన తీరుని అందరూ ప్రశంసిస్తున్నారు. ఈ అంచనాలను మరింత పెంచేలా డంకీ సినిమా కోసం స్పెషల్‌సాంగ్‌ను యుఎఇలో చిత్రీకరించినట్టు మేకర్స్ తెలిపారు. మూవీ ప్రమోషన్స్ కోసం ఈ డాన్స్ నెంబర్‌ను మేకర్స్ చిత్రీకరించారని సమాచారం. షారూక్ హిరాని కలిసి ఈ స్పెషల్‌సాంగ్ ప్లాన్ చేశారు. దీనికోసం వారు మూడు



రోజులపాటు విలువైన సమయాన్నికేటాయించారు. సుహానా సినిమా ప్రీమియర్ కోసం పాట చిత్రీకరణను పూర్తిచేసుకుని మంగళవారం రాత్రి తిరిగి ఇండియా వచ్చేశారు. పరిమితమైన క్రూ సాయంతో అబుదాబి సరిహద్దు ప్రాంతాల్లో పాటను చిత్రీకరించారు. యుఎఇలో షారూక్‌కి మంచి ఫ్యాన్‌ఫాలోయింగ్ ఉండటంతో భారీ సంఖ్యలో అభిమానులు అక్కడకు చేరుకున్నారని యూనిట్ వర్గాలు తెలిపాయి. డంకీ చిత్రంలో టాలెంటెడ్‌ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు. బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్ ,అనీల్ గ్రోవర్‌సహా బాలీవుడ్‌బాద్‌షా షారూక్ ప్రేక్షకుల హృదయాలను దోచుకోనున్నారు. ఏ జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్‌ఎంటర్‌టైన్‌మెంట్, రాజ్‌కుమార్‌హిరాణి ఫిల్మ్స్ బ్యానర్స్ సమర్పణలో రాజ్‌కుమార్ హిరాణి, గౌరి ఖాన్ నిర్మిస్తున్నారు. అభిజీత్‌జోషి, రాజ్‌కుమార్ హిరాణి, కణిక థిల్లాన్ ఈచిత్రానికి రచయితలు. ఈచిత్రం క్రిస్మస్‌కానుకగా ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున డిసెంబర్ 21న రిలీజ్‌కానుంది.

# 'నమో' పెద్ద విజయం సాధించాలి: భీమనేని

వినోదాత్మక చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తూ ఉంటారు. చిన్నసినిమానా? పెద్ద సినిమానా? అన్నతేడా చూడకుండా. నవ్వులు పంచే సినిమాఅయితే చాలుహిట్‌చేస్తామని ప్రేక్షకులు పలుమార్లు నిరూపించారు. సర్వైవల్ కామెడీ జానర్‌లో పూర్తివినోదాత్మక చిత్రంగా నమో..ను తెరకెక్కిస్తున్నారు. విశ్వంత్ దుద్దంపూడి అనురూప్ కటారి హీరోలుగా ,విస్మయ హీరోయిన్‌గా శ్రీ నేత్ర క్రియేషన్స్‌ఆర్ట్స్ ఫిల్మ్‌ఫ్యాక్టరీ బ్యానర్లపై ఏ.ప్రశాంత్ ఈమూవీని నిర్మిస్తున్నారు. ఈచిత్రంతో ఆదిత్య రెడ్డి కుందూరు దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. శనివారం మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లాంచ్‌ను నిర్వహించారు.



ప్రముఖ దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు. ఆదిత్య తన వద్ద అసిస్టెంట్‌గా పనిచేశారని, ఎంతో సిన్సియర్‌గా పనిచేస్తాడని అన్నారు. రెండు మూడేళ్లు తనవద్ద ఎంతో అకింతభావంతో పనిచేశాడని అనాననరు. ఏదో చేయాలని, ఏదో నేర్చుకోవాలన్న తపన ఉంటే అవకాశాలు వస్తాయన్నారు. నమో అనే పేరు వినగానే, నరేంద్రమోడీగారి మీద కథ అనుకున్నానని, కానీ నగేష్ ,మోహన్ హీరోల పాత్రలపేర్ల మీద టైటిల్ పెట్టారని తెలిసిందన్నారు. ఈమూవీ పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ఆదిత్య రెడ్డి కందూరు మాట్లాడుతూ, నా కథను ఒప్పుకున్న మా హీరో విశ్వంత్, హీరోయిన్ విస్మయకు థాంక్స్ అన్నారు.సినిమా బాగావచ్చిందన్నారు. కార్యక్రమంలో హీరో విశ్వంత్ దుద్దంపూడి ,అనుదీప్ కటారి, హీరోయిన్ విస్మయ తదితరులు మాట్లాడారు.

ఈ కాలం ఎక్కువగా దొరికేవాటిల్లో సీతాఫలాలొకటి. నోరూరించే రుచే కాదు.. మనకు సాయపడే పోషకాలెన్నో వీటిల్లో దాగున్నాయని తెలుసా?



- ఈ పండులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది కంటి చూపుని మెరుగు పరచడమే కాదు.. చర్మం, కురులనూ ఆరోగ్యంగా ఉంచుతుంది. ఎక్కువ మోతాదులో ఉండే మెగ్నీషియం, సోడియం, పొటాషియం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# పోషకాల సిరి సీతాఫలం

ఇతర పోషకాలు శరీరంలో పేరుకున్న చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించి, మంచి కొవ్వులను వృద్ధి చేస్తాయి. క్యాల్షియం ఎముకల్ని దృఢంగా చేస్తుంది.

- మహిళల్లో రక్తహీనత తరచుగా కనిపిస్తుంది. ఇలాంటివారు సీతాఫలాన్ని తింటే మంచిది. దీనిలోని ఐరన్ హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుతుంది. ఎనీమియాకి అడ్డుకట్ట వేస్తుంది.
- విటమిన్ బి6 కడుపు ఉబ్బరాన్ని, అజీర్తి, అల్సర్లను తగ్గిస్తుంది. జీర్ణసంబంధిత సమస్యలున్నవారూ దీన్ని ప్రయత్నించొచ్చు. ముఖ్యంగా నెలసరి అసౌకర్యానికీ ఇది చక్కని మందుగా పనిచేస్తుంది.
- పిసిఓఎస్ ఈ మధ్య ఎక్కువమందిలో కనిపిస్తోన్న సమస్య. హార్మోన్ల అసమతుల్యతతో అలసట, నీరసం, చికాకు.. వంటివి అదనం. ఈ పండుని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోండి. ఈ సమస్యలన్నీ తొలగుతాయి. మహిళల్లో గర్భధారణ అవకాశాలూ పెరుగుతాయి. దీనిలోని పీచు గర్భిణుల్లో మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. యాంటీకాక్సిడెంట్లు వికారం, వాంతులను తగ్గిస్తాయి.
- సీతాఫలంలో ఫ్లేవనాయిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి అనేక రకాల కణతుల్ని, క్యాన్సర్‌ను నివారించడంలో సాయపడతాయి. ఆల్కలాయిడ్లు, ఎసిటోజెనిన్లు ఫ్రీరాడికల్స్‌నీ తొలగిస్తాయి. ❑

# స్టార్టప్‌లపై ఆసక్తి, అవగాహన కలిపిస్తూ..

**మంచిమాట.. మాటగానే మిగిలిపోదు. ఆ మాటలోని సారాంశం ఇంధనమై ముందుకు నడిపిస్తుంది. విజయం చేతికి అందేలా చేస్తుంది. కెరీర్ కోచ్‌గా ఎంతోమందికి స్టార్టప్‌లపై ఆసక్తి, అవగాహన కలిగిస్తోంది. నిష్ఠా త్రిపాఠీ. అమెరికాలో రకరకాల స్టార్టప్‌లతో కలిసి పనిచేసిన త్రిపాఠీ ఇండియాకు తిరిగి వచ్చిన తరువాత ఎడ్-టెక్ స్టార్టప్ 24 నార్త్‌స్టార్‌తో విజయం సాధించింది.**



మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన నిష , తండ్రి, తాతలు ప్రభుత్వ ఉద్యోగులు వ్యాపారం అనే మాట వారికి అపరిచితం. అయితే కథలు, కవితల పుస్తకాలు ప్రచురించేవారు. పుస్తకాలపై ఆసక్తి తాత తండ్రి నుంచి నిష్ఠకు వారసత్వంగా వచ్చింది. ఇనష్ట పుస్తకాల పురుగు, చిన్న వయసులోనే స్కూల్ లైబ్రరీలోని పుస్తకాలన్నీ చదివేసింది. యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయస్‌లో కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్ డిగ్రీ చేసిన తరువాత ఎన్నో స్టార్టప్‌లతో కలిసి పనిచేసింది. ఉద్యోగాల కోత ఉధృతంగా ఉన్న రోజులవి. ఎప్పుడు ఎవరి ఉద్యోగం పోతుందో తెలియని పరిస్థితి. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ఉద్యోగాలలో ప్రమోషనలతో మంచి పేరు తెచ్చుకుంది నిష్ఠ. ఆ సమయంలో తన మీద తనకు నమ్మకం ఏర్పడడంతో ఎంటర్‌ప్రెన్యూర్ కలలు మొదలయ్యాయి. ఏ రోజైనా సరే స్టార్టప్ స్టార్ట్ చేస్తాను అనే నమ్మకంతో ఉన్న నిష్ఠ న్యూయార్క్ యూనివర్సిటీలో ఎంబిఎ ప్రోగ్రామ్‌లో చేరి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ క్లబ్‌లో ముఖ్యమైన కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రారంభించింది.

ఇందులో భాగంగా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్‌ను నిర్వహించే అవకాశం వచ్చింది. నలుగురితో కలిసి మాట్లాడడానికి ఇబ్బంది పడే స్వభావం ఉన్న నిష్ఠకు ఈ సదస్సు ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది. తన బలహీనతలను అధిగమించే బలాన్ని ఇచ్చింది. మన దేశానికి తిరిగి వచ్చిన తరువాత.. వైవాహిక జీవితంలో తలెత్తిన సమస్యలతో అశాంతికి గురైన నిష్ఠత్రిపాఠీకి అక్షర స్నేహం సాంత్వన ఇచ్చింది. ఎన్నో అధ్యాత్మిక పుస్తకాలు, తత్వశాస్త్ర పుస్తకాలు చదివింది. సెవెన్ కన్వర్‌సేషన్స్) పేరుతో మొదటి పుస్తకం రాసింది. ఈ పుస్తకానికి అద్భుతమైన స్పందన వచ్చింది. స్కూలు ఫ్రెండ్స్, నుంచి యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు వరకు తనను అభినందించారు. ఆ తరువాత సంక్లిష్టమైన బిజినెస్ కాన్సెప్ట్‌లను సులభతరం చేసి అందరికీ అర్థమయ్యేలా పుస్తకాలు రాసింది. పుస్తకాలు చదవడానికి ఇష్టపడే వాళ్లతో పాటు పుస్తకం పేరు వినబడగానే పారిపోయే వారు కూడా ఉంటారు. అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని ఎంజాయ్ చేస్తూ హాయిగా చదువుకునేలా పుస్తకాలు రాసింది. బిజినెస్ బుక్ అనగానే గంభీ తరమైన భాష వాడాలనే రూల్ లేదు. అని చెబుతుంది నిష్ఠ. సంప్రదాయ ఆలోచనలు భిన్నంగా ఉండే వ్యూహాలు స్టార్టప్‌ల విజయానికి కారణం అవుతాయి. అంటున్న నిష్ఠ ఎడ్-టెక్ స్టార్టప్ 24 నార్త్‌స్టార్ అనే స్టార్టప్‌కు శ్రీకారం బట్టి విజయం సాధించింది. డబ్బు బాగా సంపాదించాలనే అత్యాశతో స్టార్టప్‌ను మొదలు పెట్టకండి. స్టార్టప్‌కు తమవైన సవాళ్లు ఉంటాయి. ఆ సవాళ్ల అర్థం చేసుకుంటూ ఓపిగ్గా ప్రయాణం మొదలుపెట్టాలి. ఒక స్టార్టప్ స్టార్ట్ చేసే ముందు కేవలం నా ఆసక్తి వల్లే ఇది మొదలు పెట్టానా? మార్కెట్‌లో విజయం సాధించే అవకాశాలున్నాయా? అనే కోణంలో సిరియస్‌గా విశ్లేషణ చేసుకోవాలి. నేను మొదట ఫ్యాషన్ స్టార్టప్ మొదలుపెట్టి కొద్ది కాలంలో మూసివేయాల్సి వచ్చింది. దీనికి కారణం ఫ్యాషన్‌పై నాకు అంతగా అవగాహన లేకపోవడమే అంటుంది నిష్ఠా త్రిపాఠీ. సంప్రదాయ ఆలోచనలకు భిన్నంగా ఉండే వ్యూహాలు స్టార్టప్‌ల విజయానికి కారణం అవుతాయి. ❑

**గోరువెచ్చని నూనెతో మాడుకు నెమ్మదిగా మర్దన చేసుకుంటుంటే ఎంత హాయిగా ఉంటుందో కదూ!**
ఈ విధంగా మర్దన చేసుకోవడం వల్ల కేవలం మాడుకు రక్తప్రసరణ సక్రమంగా జరగడమే కాకుండా జుట్టు ఎదుగుదల కూడా బాగుంటుంది. ఈ క్రమంలో మర్దన చేసుకోవడం వల్ల కలిగే ఇతర లాభాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోవడం కూడా తప్పనిసరి. లేదంటే జుట్టు ఎదగడం కాదు కదా.. ఉన్న జుట్టు కూడా వూడిపోతుంది. అందుకే ఆ విలువైన సమాచారం తెలుసుకుందాం..

# జుట్టు ఎదుగుదలకు మర్దన



**కుదుళ్లకు పోషణ అందిస్తూ.**
మాడుకు మర్దన చేసేటప్పుడు ఉపయోగించే నూనె జుట్టుకు పోషణనందించే జోజోబా లేదా బాదం వంటిదైతే మంచిది. దీనివల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సాఫీగా జరగడమే కాకుండా కురులకు పోషణ కూడా లభిస్తుంది. ఇలా తరచూ మర్దన చేయడం వల్ల జుట్టు ఎదుగుదల బాగుంటుంది.

**కురులు మెరిసేలా..** నూనెతో తరచూ మర్దన చేసుకోవడం వల్ల కురులు మిలమిలా మెరుస్తాయి. అలాగే ఒత్తుగా కూడా కనిపిస్తాయి. చివుర్లు చిట్లడం వంటి సమస్యలను సైతం దూరంగా ఉంచడంలోనూ మసాజ్ ఉపయోగపడుతుంది.

**చుండ్రు రానీయకుండా..** తరచూ మర్దన చేసుకోవడం ద్వారా తలలో చుండ్రు చేరకుండా జాగ్రత్తపడచ్చు. శిరోజాలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ప్రకాశవంతంగా మెరుస్తుంటాయి.

**ముఖం ప్రకాశవంతంగా...** ఏంటీ? తలకు మర్దన చేస్తే ముఖం ఎందుకు ప్రకాశవంతంగా కనిపిస్తుందాని ఆశ్చర్యపోతున్నారా? మాడుకు మృదువుగా మర్దన చేయడం వల్ల ఒత్తిడి తగ్గ రక్తప్రసరణ సక్రమంగా ఉంటుందని చెప్పుకున్నాం కదా! అలాగే తలకు మర్దన చేయడం వల్ల ముఖానికి కూడా రక్తప్రసరణ సవ్యంగా జరిగి మోము కాంతివంతంగా మారుతుంది.

**ఈ జాగ్రత్తలు ..**
- మర్దన చేసే క్రమంలో ఎక్కువ మొత్తంలో నూనె ఉపయోగించి, ఆ తర్వాత సరిగా శుభ్రం చేసుకోకపోతే తల జిడ్డుగా మారడమే కాదు. కేశ సంబంధిత సమస్యలను కూడా కొనితెచ్చుకున్నట్లు అవుతుంది.
- మర్దన చేసే క్రమంలో స్ట్రోక్స్ సరిగా ఇవ్వకపోతే తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది.
- చేతివేళ్లతో మర్దన చేసుకుంటాం కాబట్టి వాటికి గోళ్ల లేకుండా జాగ్రత్తపడాలి. లేదంటే అవి మాడుకు గీసుకుపోయే అవకాశం ఉంటుంది.

తలకు మర్దన చేసుకున్న తర్వాత ముఖానికి కూడా కాస్త మృదువుగా మసాజ్ చేసుకుంటే మరిన్ని సత్ఫలితాలు పొందవచ్చు. ❑

# దేవుడి దయ చాలు

అంతర్వాణి



'ఆయన కోపము నిమిషమాత్ర ముండును, ఆయన దయ ఆయు ష్కాలమంతయు నిలుచును. సాయం కాలమున ఏడ్పు వచ్చి, రాత్రి యుండి నను, ఉదయమున సంతోషము వచ్చును' (కీర్తన 30:5), నిజమే దేవుడి దయ మన జీవితకాల మంతయు ఉంది కాబట్టే మనం ఈలోకంలో జీవించ గల్గుతున్నాం. అయితే మనం దేవుడికి వ్యతిరేకమైన పనులు చేస్తూ, ఆయనకు కోపం పుట్టించినప్పుడు మనపై దేవుడు కోపపడతాడు. ఆ కోపం కేవలం 'నిమిషం' మాత్రమే. కానీ దేవాదిదేవుడు తన కోపాన్ని మరింతగా పెంచుకుంటే మాత్రం ఆ నిమిషకాలం చాలు మనం నశించిపోయేందుకు. దేవుడి దయ తప్పనిసరిగా మనపై ఉంటుంది. అలాగని ఆయన దయను ఆధారం చేసుకుని, పాపంలో జీవిస్తూ, దేవుడికి అయిష్టమైన పనులు చేస్తుంటే మాత్రం దేవుడు ఉగ్రత మనపై తప్పనిసరిగా ఉంటుంది. కాబట్టి దేవుడి దయను ఆధారం చేసుకుని జీవిస్తున్న మనం తప్పనిసరిగా ప్రతిదినం మన ప్రవర్తనను సరిచేసుకుంటూ, సరిదిద్దుకుంటూ జీవించాలి. విశ్వాసం, ప్రార్థన, ప్రేమ ఇవన్నీ దేవుడితో మనం అన్యోన్నంగా ఉండేందుకు దోహదపడతాయి. దేవుడిపై ప్రేమను ఎప్పుడైతే చూపుతామో, ఇతరులను కూడా తప్పకుండా ప్రేమిస్తాం, ఎదుటివారు తప్పులు చేస్తే, క్షమించకుండా ఉండలేం. ఇది దేవుడి సహజగుణం. ఆ గుణమే మనలో కూడా ప్రవహిస్తుంది. ఆ ప్రేమ మనల్ని విశ్వాసంలోను, ప్రార్థనలోను కొనసాగేం దుకు దోహదం చేస్తాయి. దేవుడిని బాధపరచే పనులు మనం చేయకూడదు. పరిశుద్ధత, సాయం, మంచితనం, మెత్తటిమనసు, ఆత్మ నిగ్రహం, క్షమాగుణం ఇవన్నీ దేవుడితో మనకున్న అనుబంధాన్ని పెంచుకునేందుకు సాయం చేసే ఆధ్యాత్మిక మెట్లు. మన భక్తి ఇతరుల మెప్పుకోసం కాదుకానీ, దేవుడి మెప్పుకోసమే ఉండాలి. 'ఎవడైనను వట్టివాడైయుండి తాను ఎన్నికైన వాడనని యెంచుకొనిన యెడల తన్నుతానే మోసపరచుకొనును' (గలతీ 6:3). కాబట్టి దేవుడి దయను ఆధారం చేసుకుని జీవిస్తున్న మనం ఏవిషయం లోనూ గర్వించకుండా, దీనమనస్సుతో దేవుడిని సేవిద్దాం. 'నీయందు భయభక్తులుగలవారి నిమిత్తము నీవు దాచియుంచిన మేలు యెంతో గొప్పది' (కీర్తన 31:19). నిజమే దేవుడిపై భయంతోను భక్తితోను జీవించినప్పుడు మన జీవితాన్ని దేవుడే నడిపిస్తాడు. అంతేకాదు, మన తదనాంతరం మన పిల్లల్ని కూడా ఆయన జ్ఞాపకం చేసుకుంటాడు. తప్పనిసరిగా వారి సంతానాన్ని దేవుడు ఆశీర్వదిస్తాడు. పరలో కభాగ్యాన్ని ఇవ్వడం మాత్రమే కాదు, అసలు మనం ఊహకు అందని మేలులను మనం అనుభవించగలం. పాపం చేసి, దేవుడికి దూరం అయ్యేందుకు మనపై ఎన్నో దుష్టశక్తులు పనిచేస్తుంటాయి. వాటన్నిటిని జయించేశక్తి మనకు లేదుకానీ, దేవుడిపై ఆధారపడినప్పుడు దేవుడే వాటిపై జయాన్ని అనుగ్రహిస్తాడు. అందుకే ఎల్లప్పుడూ దేవుడి కృపను, దయను ఆశ్రయిస్తూ ఉండాలి. అప్పుడే విజయవంత మైన క్రైస్తవ జీవితం మనకు సాధ్యమవుతుంది.

-పి.వాణిపుష్ప

## చెలి చిట్కా



క్యాబేజీ ఉడికేట ప్పుడు వచ్చే వాసన నచ్చక పోతే, దానిలో చిన్న అల్లం ముక్క వేస్తే సరి. ❑

# కట్టా.. మీఠా.. రుచులు

కొంచెం తీపి.. కొంచెం పులుపు కలిస్తే చిరుతిళ్ళు కూరలు.. భలే రుచిగా ఉంటాయి. ఈ ఎవర్‌గ్రీన్ కాంబినేషన్‌లో చేసుకునే మరికొన్ని రుచులు చూసేద్దాం !

## చికెన్



**కావాల్సిన పదార్థాలు** : బోన్‌లెస్ చికెన్ - పావుకేజీ, పైనాపిల్- పావుకప్పు, తరిగిన క్యాప్సికం, ఒకటి, పైనాపిల్ గుజ్జు ఒకకప్పు, తరిగిన ఉల్లికాడులు- కొద్దిగా, తేనే-చెంచా, వెనిగర్-ఒక చెంచా, తరిగిన వెల్లుల్లి ఒకచెంచా, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా, కార్న్‌ఫ్లోర్ రెండు చెంచాలు. మైదా-పావుకప్పు, ఉప్పు-తగినంత,కారం -తగినంత, మిరియాలపొడి-ఒకచెంచా, పంచదార-ఒకచెంచా, సోయాసాస్, టొమాటోసాస్-ఒకచెంచా చొప్పున, గుడ్డు ఒకటి.

**తయారీ** : చికెన్ శుభ్రంగా కడిగి ఒక గిన్నెలోకి తీసుకొని దాంట్లో ఉడ్డు సొన, మైదా, కార్న్‌ఫ్లోర్ రెండు చెంచాలు. మిరియాలపొడి వేసి కలిపి పెట్టుకోవాలి. కడాయిలో డీప్ ఫ్రైకి సరిపోయేంత నూనె వేసైఇ అది వేడయ్యాక దాంట్లో చికెన్‌ను పకోడిల్లా వేసుకోవాలి. ఎర్రగా వేగాక తీసి పక్కన పెట్టుకోవాలి. ఇంకో కడాయిలో రెండు చెంచాల నూనె వేసి అందులో క్యాప్సికం, పైనాపిల్ ముక్కలు వేసి విడివిడిగా దోరగా వేయిచుకోవాలి అవి తీసి పక్కన పెట్టుకోవాలి. ఇంకో కడాయిలో రెండు చెంచాల నూనె వేసి అందులో క్యాప్సికం, పైనాపిల్ ముక్కలు వేసి విడివిడిగా దోరగా వేయించుకోవాలి. అవి తీసి పక్కన పెట్టుకొని అందులోనే తరిగిన వెల్లుల్లి వేసి వేగనివ్వాలి. తర్వాత పైనాపిల్ గుజ్జు, టొమాటో సాస్, సోయా సాస్, వెనిగర్, ఉప్పు, మిరియాల పొడి, కారం, కొద్దిగా నీళ్ల వేసి బాగా కలపాలి. తర్వాత తేనె పంచదార వేసి అయిదు నిమిషాలు ఉడికించాలి. ఆపై చికెన్‌ను అందులో వేసి కలియతిప్పాలి. నిమిషం పాటు ఉడికించి ఉల్లికాడలు వేసుకొని సర్వ్ చేసుకుంటే సరిపతుంది.

## వంకాయతో..



**కావల్సిన పదార్థాలు** : వంకాయలు- పావుకేసజీ, నూనె తగినంత. ఉప్పు-తగినంత,. కారం తగినంత, ఆవనూనె-రెండు చెంచాలు. పసుపు-కొద్దిగా , ధనియాల పొడి-ఒకచెంచా, అల్లం, పచ్చిమిర్చి పేస్టు -రెండు చెంచాలు టొమాటో గుజ్జు ఒక కప్పు, కరివేపాకు కొద్దిగా, గరంమసాలా ఒక చెంచా, పచ్చికొబ్బరి పేస్టు రెండు చెంచాలు బెల్లం - 50 గ్రాములు, నల్లఉప్పు కొద్దిగా, చింతపండు గుజ్జు-పావుకప్పు, కొత్తమీర - కొద్దిగా.

**తయారీ** : ముందుగా వంకాయలను నాలుగు భాగాలుగా మధ్యలోకి గాటు పెట్టుకోవాలి. కడాయిలో కొద్దిగా నూనె వేఇ వేడయ్యాక వంకాయలు వేసి వేయించుకోవాలి. అవి తీసి పక్కన పెట్టుకొని అదే బాండీలో ఆవనూనె వేసి అల్లం, పచ్చిమిర్చి పేస్టును వేసి వేగనివ్వాలి. తర్వా గరంమసాలా,ఉప్పు ధనియాల పొడి, పసుపు కారం, వేసి దాంట్లో కొద్దిగా నీళ్ల వేసి వేగనివ్వాలి. దాంట్లో టొమాటో గుజ్జువేసి నీళ్ల మొత్తం ఇగిరే వరకూ మగ్గనివ్వాలి. తర్వాత వంకాయలు వేసి బాగా కలపాలి. ఇప్పుడు పచ్చికొబ్బరి, బెల్లం తురుము, కరివేపాకు నల్లఉప్పు, చింతపండు గుజ్జు వేసిఉడకనివ్వాలి. చివర్లో కొత్తిమీర, కరివేపాకు వేసి సర్వ్ చేసుకోవాలి.


## మినప వడియాల పులుసు



నప వడియాలు - ఒక కప్పు, తరిగిన ఉల్లిపాయ-ఒక కప్పు, పచ్చిమిర్చి-మూడు, కారం-తగినంత, ఉప్పు-తగినంత, కరివేపాకు-కొద్దిగా, పోపుదినుసులు- కొద్దిగా, టొమాటో ముక్కలు- ఒక కప్పు, కొత్తిమీర-కొద్దిగా, చింతపండు గుజ్జు-పావుకప్పు, బెల్లం-50 గ్రాములు, నూనె-తగినంత, ధనియాల పొడి - ఒక చెంచా.

**తయారీ** : కడాయిలో కొద్దిగా నూనె వేసుకొని కాగనివ్వాలి. దాంట్లో వడియాలు వేసి ఎర్రగా వేగనిచ్చి పక్కన పెట్టుకోవాలి. అదే కడాయిలో పోపుదినుసులు, కరివేపాకు, ఉల్లిపాయలు, తగినంత ఉప్పువేసి వేగనివ్వాలి. తర్వాత పసుపు, పచ్చిమిర్చి టొమాటో ముక్కలు వేసి మగ్గనివ్వాలి. కారం, చింతపండు గుజ్జు, కొద్దిగా నీళ్ల పోసి మూత పెట్టి ఉడకనివ్వాలి. ఇప్పుడు దీంట్లో బెల్లం, వడియాలు, కొత్తిమీర, ధనియాల పొడి వేసి నిమిషం పాటు ఉడికించి దింపుకోవాలి. అంతే సర్వ్ చేసుకోవటమే.

## కలగూర



**కావాల్సిన పదార్థాలు** : క్యాప్సికం -ఒకటి, బంగాళదుంపలు-రెండు, క్యారెట్-ఒకటి బీన్స్-కొద్దిగా, క్యాలిఫ్లవర్-కొద్దిగా, పనీర్-100గ్రాములు, పచ్చి బఠానీ-పావుకప్పు, బేబీకార్న్-పావుకప్పు, టొమాటో ముక్కలు- ఒకకప్పు, ధనియా పొడి-ఒక చెంచా, గరంమసాలా-ఒకచెంచా, నూనె తగినంత, ఉప్పు తగినంత కారం-తగినంత, కత్తిమీర-కద్దిగా, చింతపండు గుజ్జు-పావు కప్పు, బెల్లం-50 గ్రాములు, మీగడ- రెండు చెంచాలు, అల్లం, వెల్లుల్లి పేస్టు-ఒక చెంచా, ఉల్లిపాయలు పెద్దవి-రెండు, పచ్చిమిర్చి=-మూడు.

**తయారీ** : ముందుగా కూరగాయలను తరిగి కడాయిలో తగినంత నూనె వేసి పచ్చివాసన పోయేంత వరకూ వేయించుకోవాలి. అవి తీసి పక్కన పెట్టి అదే మూకుట్లో పనీర్ ముక్కలు వేసి వేగనివ్వాలి. వాటిని గిన్నెలోకి తీసుకొని కడాయిలో సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేసుకొని వేగనివ్వాలి. దాంట్లో అల్లం వెల్లుల్లి, టొమాటో ముక్కలు ఆపై ఉప్పు, కారం, ధనియాలపొడి, గరంమసాలా వేసికలుపుకోవాలి. దాంట్లో కూరగాయ ముక్కలు, చింతపండు గుజ్జు బెల్లం, కొద్దిగా నీళ్ల వేసి కలిపి మూత పెట్టుకోవాలి. అవి ఉడికిన తర్వాత చివర్లో మీగడ, కొత్తిమీర వేసికలపాలి. అంతే మిక్స్‌డ్ వెజ్ కర్రీ రెడీ.

## చిలగడదుంప పులుసు




**కావలిసిన పదార్థాలు** : చిలగడదుంపలు పావుకేజీ, ఉల్లిపాయలు-రెండు పచ్చిమర్చి నాలుగు, టొమాటో ముక్కలు-కొకప్పు, పెరుగు-రెండు చెంచాలు, కారం-తగినంత, ఉప్పు-తగినంత, ధనియాలపొడి-అరచెంచా, గరంమసాలా- అరచెంచా, నూనె-తగినంత, ఆవాలు-కొద్దిగా, జీలకర్ర-కొద్దిగా, కరివేపాకు-రెండు రెబ్బలు కొత్తిమీర తరుగు కొద్దిగా బెల్లం- 50 గ్రాములు.

**తయారీ** : చిలగడదుంపలను పొట్టుతీసి, ముక్కలుగా కోసి నీళ్లలో వేసుకోవాలి. కడాయిలో కూరకి సరిపడా నూనె వేసి ఆవాలు, జీలకర్ర, పచ్చిమర్చి ఉల్లిపాయలు, కరివేపాకు వేసి వేగనివ్వాలి. తర్వాత ఉప్పు, కారం, మసాలా పొడులు వేసి కలపాలి. టొమాటో ముక్కలు, గిలకొట్టిన పెరుగు వేసి మగ్గనివ్వాలి. తర్వాత చిలగడదుంప ముక్కలు వేసి మెత్తగా ఉడికిన తర్వాత చింతపండు గుజ్జు వేయాలి. చివర్లో బెల్లం, కొత్తిమీర వేసి ఒక నిమిషం ఉడికించి సర్వ్ చేసుకోవటమే. ❑

# విటమిన్ల లోపం..

విటమిన్ల లోపం కొన్ని లక్షణాల ద్వారా బయటపడుతూ ఉంటుంది కాబట్టి ఆ లక్షణాల పట్ల అవగా హన ఏర్పరుచుకుని, ఆ విటమిన్ పరిమాణాన్ని పెంచి డెఫిసియన్సీని అరికట్టాలి.

**నోటి చివర్లలో :** నోటి చివర్లలో పగుళ్ల ఏర్పడుతుంటే జింక్, ఐరన్, బి విటమిన్లు (నయాసిన్, రైబోఫ్లోవిన్, విటమిన్ బి120 లోపంగా భావించాలి.



**చర్మం :** చర్మం మీద ఎర్రని, పొట్టుతో కూడిన రాషెస్‌తోపాటు, వెంట్రుకల రాలుతూ ఉంటే నీటిలో కరిగే బయోటిన్ (విటమిన్ బి7) లోపంగా గుర్తించాలి. **తిమ్మిర్లు :** అరచేతులు, పాదాల్లో చురుక్కుమనడం, తిమ్మిర్లు ఉన్నా, మొద్దుబారినా బి విటమిన్ల (ఫోలేట్, బి6, బి12) లోపమని అర్థం చేసుకోవాలి. **కండరాల నొప్పులు:** కాలి బొటనవేళ్ళు, పిక్కలు, పాదాలు, కాళ్లలో పోట్లు ఉంటే మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం లోపం ఉందని తెలుసుకోవాలి. ❑



# దక్షిణాఫ్రికాతో తొలి టి20కి టీమిండియా రెడీ

## నేడు సౌతాఫ్రికాలో తొలిమ్యాచ్

**డర్బన్:** దక్షిణాఫ్రికా పర్యటనకువెళ్లి టీమిండియా తొలిపోరుకు సిద్ధం అవుతోంది. మూడు టి20ల సిరీస్‌లోభాగంగా ఆదివారం జరిగే తొలిమ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికాతో అమీతుమీ తేల్చుకోనుంది. సొంతగడ్డపై ఆసీస్‌తో జరిగిన ఐదు టి20ల సిరీస్‌ను 4-1తో గెలిచిన టీమిండియా సఫారీ గడనడపై అదేజోరును కొనసాగించాలనుకుంటోంది. ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా సఫారీ గడ్డపై అడుగుపెట్టిప్రాక్టీస్ ప్రారంభించింది. పరిమిత ఓవర్ల సిరీస్‌లకు సీనియర్ ఆటగాళ్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, మహ్మద్‌షమీ, జస్‌ప్రీత్‌బుమ్రా, హార్థిక్ పాండ్యాలు దూరంగా ఉన్నారు. వన్డేప్రపంచకప్ అనంతరం రెస్ట్ తీసుకున్న శుభ్‌మన్‌గిల్,రవీంద్ర జడేజా, మహమద్‌సిరాజ్, కుల్దీప్‌యాదవ్‌లు రీఎంట్రీ ఇచ్చారు. టీమిండియా తుదిజట్టు ఎంపిక హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్‌కు తొలనొప్పిగా మారింది. శ్రేయస్ అయ్యర్ జట్టులోకి రావడంతో తిలక్‌వర్మను బెంచ్‌కే పరిమితం చేయాల్సి ఉంటుంది. ఓపెనింగ్ స్లాట్‌తోపాటు మిడిలార్డర్‌లో చోటులేక ఇషాన్‌కిషన్‌ను కూడా ఆడించలేని పరిస్థితి ఉంది. వికెట్‌కీపర్‌గా తొలిప్రాధాన్యత ఇస్తేనే ఇషాన్‌కిషన్ తుదిజట్టులో ఉంటాడు. లేదంటే జితేశ్‌శర్మ జట్టులోకి వస్తాడు. ఓపెనర్‌గా ఆడాలనుకున్నా ఇషాన్‌కిషన్‌కు ప్లేస్ ఉంటుంది. ఆసీస్‌తో జరిగిన చివరి రెండు టి20ల్లో జితేశ్‌శర్మ సత్తా చూపించాడు. జట్టులోకి రీ ఎంట్రీ ఇస్తున్న శుభ్‌మన్‌గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్నాడు. ఆతనికి తోడుగా యశస్విజైస్వాల్ ఆడతాడు. దాంతో రుతురాజ్ గైక్వాడ్ బెంచ్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది. నాలుగుస్థానాల్లో శ్రేయస్ అయనయర్, సూర్యకుమార్‌యాదవ్ ఆడతారు. ఐదోస్థానంలో జితేశ్‌శర్మ రావచ్చు. వికెట్‌కీపర్‌గా ఇషాన్‌కే ప్రాధాన్యత ఇస్తే జితేశ్ బెంచ్‌కేపరిమితం. అప్పుడు ఇషాన్ మూడోస్థానంలో బానయటింగ్‌కువస్తాడు. ఆరోస్థానంలో రింకూసింగ్ బ్యాటింగ్‌చేస్తుంటే ఏడోస్థానంలో రవీంద్రజడేజా బమరిలోకి వస్తాడు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్, రవిబిష్ణోయ్‌లమధ్య పోటీ ఉంటంది.

ఈ ఇద్దరిలో ఒకరికే ఛాన్స్. బ్యాటింగ్ సతానత ఉన్న రవిబిష్ణోయ్‌కే ఛాన్స్ ఎక్కువ. పేస్‌విభాగం మహ్మద్ సిరాజ్ లీడ్‌చేస్తాడు. అర్ష్‌దీప్‌సింగ్, ముకేష్‌కుమార్‌లతో సిరాజ్ పేస్‌బాధ్యతలు తీసుకుంటాడు. తుదిజట్టుపరంగా శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, ఇషాన్‌కిషన్/జితేష్‌శర్మ, శ్రేయస్ అయనయర్, సూర్యకుమార్‌యాదవ్, రింకూసింగ్, రవీంద్రజడేజా, రవిబిష్ణోయ్/కుల్దీప్‌యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ముఖేష్‌కుమార్, మహ్మద్ సిరాజ్‌లు ఉంటారని అంచనా.



# మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ నిర్వహణకు రంగం సిద్ధం

**ముంబయి:** మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్‌నిర్వహణకు రంగం సిద్ధం అవుతోంది. శనివారం మినీ వేలం కూడా జరిగింది. మొత్తం 165మంది అమ్మాయిలు, 104 మంది భారత క్రికెటర్లు 61 మంది విదేశీయులు వేలంలో నిలిచారు. గుజరాత్ జెయింట్స్ పదిమంది, ఆర్సీబీ ఏడుగురు, యుపి వారియర్స్ ఐదుగురు, ముంబయి ఇండియన్స్ ఐదుగురు ఢిల్లీకేపిటల్స్ ముగ్గురు ఆటగాళ్లను వేలంలో కొనుగోలుచేసాయి. ఆసీస్ ఆల్‌రౌండర్ అనాబెల్ సదర్‌ల్యాండ్‌కనీసధర రూ.30 లక్షలధరలో ఉన్న ఆమెను ఢిల్లీకేపిటల్స్ రెండుకోట్లకు కొనుగోలుచేసింది. ప్రొటీస్ పేసర్ షబ్నిమ్ కనీస ధర 40 లక్షలను ముంబయి ఇండియన్స్ 1.2 కోట్లకు కొనుగోలుచేసింది. బేస్‌ధర 30 లక్షలు ఉన్న ఆసీస్ బానయటర్ లీచ్‌ఫీల్డ్‌ను దక్కించుకోడంకోసం గుజరాత్‌జెయింట్స్ యూపి వారియర్స్ పోటీపడానడయి. చివరకు ఒక కోటికి ఆమెను గుజరాత్ కొనుగోలుచేసింది. ఆసీస్ ఆల్‌రౌండర్ జార్జియా వేర్‌హామ్‌ను కనీసధర రూ.30 లక్షలకు ఆర్సీబీ సొంతంచేసుకుంది. ఇంగ్లండ్ బ్యాటర్ డానీ వాట్‌ను 30 లక్షలకు వారియర్స్‌కొనుగోలుచేసింది. భారత స్పిన్నర్ ఏక్తాబిష్త్‌ను 60 లక్షలకు ఇంగ్లండ్ పేసర్ కేట్‌క్రాస్‌ను బేస్‌ధర 30 లక్షలకు బెంగళూరు సొంతంచేసుకుంది. ఆసీస్ ఫాస్ట్ బైలర్ లారెన్ చీటిల్‌ను 30 లక్షలు, సానకట్లాండ్ ఆల్‌రౌండర్ కాథరిన్‌బ్రెస్‌ను పదిలక్షలకు భారత ఆల్‌రౌండర్ మన్నత్‌కశ్యప్‌ను పదిలక్షలకు గుజరాత్ జట్టు దక్కించుకుంది. ఆల్‌రౌండర్ అశ్వినికుమారిని పదిలక్షలకు ఢిల్లీకేపిటల్స్, భారత ప్లేయర్లు ఫతిమా జాఫర్, కీర్తన బాలకృష్ణలను బేస్‌ధర పదిలక్షలకు ముంబయి ఇండియన్స్, సుభా సతీష్‌ను కనీసధర పదిలక్షలకు ఆర్సీబీ కొనుగోలుచేసాయి. భారత బ్యాటర్ వేద కృష్ణమూర్తినిబేస్‌ధర 30 లక్షలకు గుజరాత్ జెయింట్స్ దక్కించుకుంది. ఎస్ మేఘన సిమ్రాన్ బహదూర్, ఆసీస్ ఆల్‌రౌండర్ సోఫీ మోలినెక్స్‌లను ఆర్సీబీ 30 లక్షలచొప్పున కొనుగోలుచేసింది. గౌహెర్ సుల్తానాను యూపి వారియర్స్ 30 లక్షలు, తరన్నుమ్ పఠాన్‌ను పదిలక్షలకు గుజరాత్‌కొనుగోలుచేసింది. ఇక అన్‌క్యాప్డ్ ప్లేయర్లలో కాష్వీగౌతమ్ రికార్డుధర పలికింది. ఈ ఆల్‌రౌండర్‌ను రెండుకోట్లకు గుజరాత్ సాధించింది. మరొక అన్‌క్యాప్డ్ బ్యాటర్ విద్రా దినేశ్‌కు భారీ ధర పలికింది. యూపి వారియర్స్ 1.3 కోట్లకు సొంతంచేసుకుంది. భారత ఆల్‌రౌండర్లు అమన్‌దీప్‌కౌర్ సైమా ఠాకూర్‌లు కనీసధరలకే వెళ్లారు. మరో ఆల్‌రౌండర్ సంజనను 15 లక్షలకు ముంబయి తీసుకుంది. ఆన్‌క్యాప్డ్ భారత స్పిన్నర్‌ప్రియా మిశ్రా గుజరాత్‌జెయింట్స్ 20 లక్షలకు సాధించింది.



# ద్రావిడ్ సార్‌నే ఫాలో అవుతా!

## మిడిలార్డర్ బ్యాటర్ రింకూసింగ్

**న్యూఢిల్లీ:** భారత్ దక్షిణాఫ్రికా జట్లమధ్య ఆదివారంనుంచి సిరీస్‌ప్రారంభం అవుతోంది. ఇపుడు అందరి దృష్టి మిడిలార్డర్ బ్యాటర్ రింకూసింగ్‌పైనే ఉంది. నయా ఫినిషర్‌గా గుర్తింపు తెచ్చుకోడానికి ప్రయత్నిస్తున్న ఆతడు ఆసీస్‌తో పొట్టిసిరీస్‌లో అదరగొట్టాడు. దక్షిణాఫ్రికా పరనయటనలోనూ కీలకపాత్ర పోషించాలనిచూస్తున్నాడు. టీమిండియా ప్రధానకోచ్ రాహుల్‌ద్రవిడ్ తనతో సంభాషించినట్లురింకూసింగ్ తెలిపాడు. ఐదు లేదా ఆరోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ సిరీస్‌కోసం ఆసక్తిగా ఉన్నానని, మా తొలిప్రాక్టీస్ సెషన్ అద్భుతంగా సాగిందని, వాతావరణంకూడా బాగుందని, రాహుల్‌ద్రవిడ్‌తోపనిచేసే ఛాన్స్ రావడం నా అదృష్టం అన్నాడు. సహజంగా నువ్వు ఎలా ఆడతావో ఆలాగే షాట్లు కొట్టేయ్ అనిసందేశం ఇచ్చారని ఐదు లేదా ఆరోప్లేస్‌లో ఆడాల్సి ఉంటుందని కూడా చెప్పారన్నాడు. అయితే ఆత్మవిశ్వాసంతో ఉండాలని ద్రవిడ్ హితబోధ చేసాడు. యుపి తరపున ఇదేస్థానంలో చాన్నాళ్లు ఆడా. నాకెంతో కలిసొచ్చిన స్థానం. నాలుగైదు వికెట్లు పడిన తర్వాత ఆడటమంటే ఎలాంటి బ్యాటర్‌కైనా కష్టమే. కానీ దూకుడుగా ఆడటం ఇంకనఆ కష్టమని దక్షిణాఫ్రికా సిరీస్‌లో కూడా ద్రవిడ్‌సార్‌నే ఫాలో అవుతానని రింకూసింగ్ చెప్పాడు.

# బిసిసిఐ సంపద రూ.18,700 కోట్లు!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి బిసిసిఐ ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన క్రికెట్‌బోర్డు. ఒంటిచేత్తో ప్రపంచ క్రికెట్‌ను శాసిస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌సైతం భారతక్రికెట్ బోర్డు కనుసన్నల్లోనే పనిచేస్తోంది. అందుకే ఏ క్రికెట్ బోర్డు కూడా బిసిసిఐతో కయ్యాన్ని కోరుకోదు. తమ రాబడి రెట్టింపుచేసుకునేందుకు భారత్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడేందుకు ఆసక్తిచూపిస్తాయి. భారత్‌లో క్రికెట్‌ను ఒకమతంలా భావించడం బిసిసిఐకి కలిసి వచ్చింది. అభిమానుల పిచ్చి బోర్డుకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఐపిఎల్‌తో బిసిసిఐ ఆదాయం పదిరెట్లుపెరిగింది. బ్రాడ్‌కాస్టింగ్ రైట్స్ ద్వారానే బిసిసిఐకి 70శాతం ఆదాయం వస్తోంది. ప్రస్తుతం బిసిసిఐ నికర సంపద 18,700 కోట్లు. బిసిసిఐ దగ్గరా మరే క్రికెట్‌బోరక్డు లేకపోవడం గమనార్హం. బిసిసిఐ తర్వాత క్రికెట్ ఆస్ట్రేలియా 658 కోట్లతో రెండోస్థానంలో ఉంది. ఆసీస్ కంటే బిసిసిఐ సంపద 28 రెట్లు ఎక్కువ ఉంది. ఐపిఎల్ రాకతోనే బిసిసిఐ ఆదాయం ఒక్కసారిగాపెరిగింది భారత్‌కు ఆతిథ్యం ఇస్తున్న దక్షిణాఫ్రికా 45 మిలియన్ అమెరికా డాలర్లతో ఆరోస్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా నికర ఆదాయం బిసిసిఐన ఎట్‌వర్త్‌లో రెండుశాతం మాత్రమే. ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్‌బోర్డు 59 మిలియన్ అమెరికా డాలర్లతో నాలుగోస్థానంలో ఉంది. క్రికెట్ దక్షిణాఫ్రికాకు భారత్ వర్సెస్‌సౌతాఫ్రికా సిరీస్‌లతో భారీ ఆదాయం సమకూరుతోంది. మూడు టి20లు, మూడు వన్డేలు రెండు టెస్ట్‌లతో క్రికెట్‌సౌతాఫ్రికాకకు 68.7 మిలియన్ డాలర్ల రాబడి వస్తుందని తెలిపింది. మూడేళ్లుగా ప్రొటీస్ వరుసగా ఏడాదికి 6.3 మిలియన్, 10.5 మిలియన్, 11.7 మిలియన్ డాలర్ల ఆదాయం కోల్పోయింది. భారత పర్యటనతో ఈ నష్టం భర్తీచేసుకుంటుందని పరిశీలకుల అంచనా.

# చూపుమందగించడంవల్లనే రిటైర్మెంట్



## ప్రొటీస్ స్టార్ బ్యాటర్ ఎబిడివిలియర్స్

**న్యూఢిల్లీ:** మైదానంలో అన్నివైపులా షాట్లు బాదే ఎబిడివిలియర్స్‌కు 360 డిగ్రీల ఆటగాడని పేరు. భీకర ఫామ్‌లో ఉన్నపుడే అకస్మాత్తుగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి ఆశ్చర్యపరిచాడీ దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్. తన వీడ్కోలుకు కారణం మందగించిన తన కంటిచూపే అనిచెప్పాడు ఎబిడి. ఒకరోజు మా అబ్బాయి పాదం నా కంటికి బలంగా తగిలింది. అప్పటినుంచే కుడికంటిచూపు నెమ్మదిగా తగ్గడం మొదలయింది. శస్త్రచికిత్స కూడా అవసరమైంది. ఇలాంటి కంటితో ఎలా ఇన్నిరోజులు ఆడావు అని డాక్టర్‌కూడా ఆశ్చర్యపోడాడు. కానీ అదృష్టం కొద్దీ కెరీర్‌లో చివరి రెండేళ్లు నా ఎడమకంటికి ఎలాంటి ఇబ్బంది రాలేదని డివిలియర్స్ చెప్పాడు. 2018లో అంతర్జాతీయ క్రికెట్‌నుంచి తప్పుకున్న ఎబిమిడి 2021లో ఐపిఎల్‌కు కూడా వీడ్కోలుపలికాడు.

# మహిళా లీగ్‌లో అన్‌సోల్డ్ హీరోయిన్లు!



**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్‌కు రికార్డుస్థాయిలో ధరలు పలికిన క్రీడాకారులు కొందరైతే అసలు వేలంలో పట్టించుకోని అన్‌సోల్డ్ హీరోయిన్‌లు కూడా ఉన్నారు. భారత జట్టులో కీలక ఆల్‌రౌండర్‌గా ఉన్న దేవిక వైద్యను ఏ ఫ్రాంచైజీకూడా తీసుకోలేదు. ఆరంభసీజన్‌కోసం ఆమెను రూ.1.4 కోట్లుపెట్టియూపివారియర్స్ దక్కించుకుంది. కానీ రాణించకపోవడంతో వదులుకుంది. టీమిండియా స్టార్‌ప్లేయర్లు సుష్మవర్మ, భారతి పుల్మాలి, మోనామెశ్రామ్, పూనమ్ రౌత్‌లకు నిరాశే ఎదురైంది. వీరిని ఏ ఫ్రాంచైజీకూడా కొనుగోలుచేయలేదు. భారీ ధరకు వసానతరని భావించిన ఆసీస్ ఆల్‌రౌండర్ కిమ్‌గార్థ్ రూ.50 లక్షలు, వెస్టిండీస్ ఆల్‌రౌండర్ డాటిన్ రూ.50 లక్షలు, శ్రీలంక ఆల్‌రౌండర్ చమరి ఆటపట్టు రూ.30 లక్షలన ఉతీసుకోడానికి ఏ ఫ్రాంచైజీకూడా ఆసక్తి చూపించలేదు.

# స్విగ్గీ, జొమాటోతోనే మాకు పోటీ: ఎడెల్వీస్ సిఇఒ

**ముంబై, డిసెంబరు 9:** భవిష్యత్ అవసరాల కోసం ఎంతో కొంత దాచుకోవాలని ఒకప్పటి తరం యువతకు సూచించేది. ఇప్పుడంటే అనేక పెట్టుబడి సాధనాలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో నెలనెలా ఎంతో కొంత మొత్తాన్ని క్రమానుగత పెట్టుబడి విధానంలో ఇన్వెస్టర్లు సిప్ పద్ధతిలో వివిధ మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎడిల్వీస్ మ్యూచువల్ ఫండ్స్ సిఇఒ, ఎండి రాధికా గుప్తా కీలక వ్యాఖ్యలు చేశారు. తమకు స్విగ్గీ, జొమాటో, నెట్‌ఫ్లిక్స్‌తోనే పోటీ అంటున్నారు. ఒక మ్యూచువల్ ఫండ్ సంస్థకు అధినేత అయిన ఆమె ఎందుకలా అన్నారు? బాంబే షేవింగ్ కంపెనీ వ్యవస్థాపకుడు శంతను దేశ్‌పాండే 'ది బార్బర్‌షాప్ విత్ శంతను' పేరిట నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో రాధికా గుప్తా తాజాగా మాట్లాడారు. యువతకు పొదుపు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ స్విగ్గీ, జొమాటో, నెట్‌ఫ్లిక్స్ వంటి కంపెనీలతో పోటీ పడుతోందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఎవరైనా నెలకు రూ.50-60 వేలు సంపాదిస్తూ ఉంటే అందులో నెలకు ఎంతో కొంత పొదుపు చేయండి. చాలా మంది తగినంత మొత్తం లేక సిప్ విధానంలో కనీసం రూ.100 కూడా పెట్టుబడి పెట్టలేకపోతున్నామని నాతో చెబుతుంటారు. కానీ నెట్‌ఫ్లిక్స్‌కు నెలకు రూ.100 కడుతుంటారు. దేశంలో ఓటిటి ప్లాట్‌ఫాంలు, స్విగ్గీ, జొమాటోకు 40 కోట్ల మంది కస్టమర్లు ఉంటే, మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీలో కేవలం 4 కోట్ల మంది మాత్రమే పెట్టుబడి పెడుతున్నారు. అందుకే స్విగ్గీ, జొమాటోతోనే మా పోటీ' అని రాధికా గుప్తా అన్నారు. 'ఒకప్పటి తరం బతకడానికి చాలా కష్టపడే వారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఆదాయాలు పెరిగాయి. ఇప్పటి తరానికి ఆదాయానికి కొదవలేదు. కానీ వారిలో పొదుపు చేయాలన్న భావన కనిపించడం లేదు' అని రాధికా గుప్తా ఆందోళన వ్యక్తం చేశారు. తమ భవిష్యత్తు కోసం యువత ఎంతో కొంత ఇన్వెస్టర్లు చేసుకోవాలని సూచించారు.



# వాణిజ్యం

## వరల్డ్ నంబర్ 2 అదానీ గ్రీన్ ఎనర్జీ


**ముంబై, డిసెంబరు 9:** గ్రీన్ ఎనర్జీ విభాగంలో అదానీకి చెందిన కంపెనీ అత్యుత్తమ స్థానంలో నిలిచింది. క్లీన్‌ఎనర్జీ కమ్యూనికేషన్, రీసెర్చ్ సంస్థ మెర్‌కామ్ కేపిటల్ డేటా ప్రకారం, భారీ స్థాయి సోలార్ పివి అభివృద్ధిలో అదానీ గ్రీన్ ఎనర్జీ 18.1 జిడబ్ల్యూతో రెండవ స్థానంలో ఉంది. జులై 2022 నుంచి జూన్ 2023 వరకు ఉన్న డేటా ఆధారంగా ఈ ర్యాకుంను కేటాయించారు. ప్రాజెక్ట్‌ల కార్యాచరణ సామర్థ్యం పిపిఎ ఒప్పందాలు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, ఒక మెగావాట్ లేదా అంతకంటే ఎక్కువ ఉన్న భారీ స్థాయి ప్రాజెక్టులను పరిశీలించి ఈ డేటాను రూపొందించినట్లు మెర్‌కామ్ కేపిటల్ తెలిపింది. ఈనివేదికలో 41.3 జిడబ్ల్యూ సామర్థ్యంతో ఫ్రాన్స్‌కు చెందిన టోటల్ ఎనర్జీస్ మొదటిస్థానంలో ఉంది. ఇది ప్రపంచంలోనే టాప్ సోలార్ పివి డెవలపర్‌గా నిలిచింది. ఈ ర్యాంకుపై అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'మెర్‌కామ్ కేపిటల్ ర్యాంకులో పెద్దస్థాయి సోలార్ పివి డెవలపర్‌లలో ప్రపంచ వ్యాప్తంగా రెండవ స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉంది. ఈ గుర్తింపు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పునరుత్పాదకశక్తి సాధనాల్లో మమ్మల్ని ఒకటిగా చేస్తుంది. 2030 నాటికి 45 జిడబ్ల్యూ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేస్తామని' ఆయన అన్నారు.

# అమ్మకానికి సహారా కంపెనీ..



**ముంబై, డిసెంబరు 9:** ఇటీవల సహారా గ్రూప్ అధినేత సుబ్రతారాయ్ మృతి చెందిన సంగతి విదితమే. అయితే ఆయన మరణం తర్వాత కంపెనీలో పెట్టుబడులు పెట్టిన వారి భవితవ్యం, ఇతర చట్టపరమైన పరిష్కారాలపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. సహారా గ్రూప్ అనుబంధ సంస్థపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ దివాలా చర్యలకు ఆదేశించింది. సహారా క్యూ షాప్ యూనిక్ ప్రొడక్ట్ రేంజ్ సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌కు బకాయిలు చెల్లించడంలో డిఫాల్ట్ చేసిందని జస్టిస్ కిషోర్ వేములపల్లి నేతృత్వంలోని ట్రిబ్యునల్ ముంబై బెంచ్ పేర్కొంది. సహారా క్యూ షాప్ 2012లో వినియోగదారు ప్యాకేజీ వస్తువులు, రిటైల్ వ్యాపారంగా ప్రారంభించబడింది. దివాలా కోడ్ కింద ఈ కేసు ఆమోదయోగ్యమైనదని ఎన్సీఎల్టీ అభిప్రాయపడింది. సహారాగ్రూప్ కంపెనీ రోజువారీ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఉదయకుమార్ భాస్కర్ భట్‌ను మధ్యంతర రిజల్యూషన్ లేదా ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్‌గా ట్రిబ్యునల్ నియమించింది. సిగ్మా సప్లై చైన్ ఐబిసి కింద డిసెంబర్ 2021లో సెక్షన్-9 దరఖాస్తును దాఖలు చేసింది. సహారా క్యూ షాప్‌కు రూ.4.75 కోట్లు బకాయి పడింది. దీంతో కంపెనీకి వ్యతిరేకంగా దివాలా చర్యలను ప్రారంభించాలని కోరింది. అయితే సహారా క్యూ షాప్ తరపు న్యాయవాది సిగ్మా సప్లై చైన్ పిటిషన్ చట్టపరంగా సమర్థనీయం కాదని, దానికి కరొట్టివేయడానికి అర్హమని వాదించారు. ఎన్‌సిఎల్‌టి తన ఆర్డర్‌లో సహారా గ్రూప్ కంపెనీ భారతదేశంలోని కంపెనీ గిడ్డంగుల్లో వస్తువుల నిర్వహణ, నిల్వ, పరిపాలన, పంపిణీ అరేంజ్‌మెంట్స్ కోసం సిగ్మా సప్లై చైన్‌తో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

# షేర్ల బైబ్యాక్‌కు భారీ డిమాండ్



**ముంబై, డిసెంబరు 9:** ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఈక్విటీ పెట్టుబడిదారుల నుంచి తన షేర్లను తిరిగి కొనుగోలు చేస్తోంది. అయితే తాజా దఫాలో కంపెనీ రూ.17వేల కోట్ల విలువైన షేర్లను తిరిగి కొనుగోలు చేస్తోంది. అయితే టిసిఎస్ తాజా షేర్ల బైబ్యాక్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. పెట్టుబడిదారులు కంపెనీ కొనుగోలు చేయాల్సిన షేర్ల కంటే ఏడు రెట్లు అధికంగా తమ షేర్ల విక్రయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో గరిష్టంగా 4.01 కోట్ల షేర్లను తిరిగి కొనుగోలు చేయాలని నిర్ణయించినప్పటికీ, మొత్తం 26.9 కోట్ల షేర్లకు టెండర్లు వచ్చినట్లు స్టాక్ ఎక్ఛేంజ్ డేటా వెల్లడించింది. సెప్టెంబర్ త్రైమాసికం ముగిసే సమయానికి టిసిఎస్‌లో ప్రమోటర్ల వాటా 72.3 శాతంగా ఉంది. టిసిఎస్ షేరు 0.4శాతం లాభంతో రూ.3,617 వద్ద ముగిసాయి. టిసిఎస్ టెండర్ ద్వారా బైబ్యాక్ ధరను ఒక్కో షేరుకు రూ.4,150గా నిర్ణయించింది. ఇది గత ముగింపు ధర కంటే దాదాపు 15 శాతం ఎక్కువ. కంపెనీ ప్రకటించిన దాని ప్రకారం రికార్డు తేదీ నవంబర్ 25న టిసిఎస్ షేర్లను కలిగి ఉన్న వాటాదారులు మాత్రమే షేర్ల బైబ్యాక్‌లో పాల్గొనేందుకు అర్హులు. చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు ఈ ఆర్బిట్రేజ్ ప్రయోజనాలను పొందాలనే ఉద్దేశ్యంతో రికార్డు తేదీకి ముందే టిసిఎస్ షేర్లను కొనుగోలు చేశారు. 2022లో టిసిఎస్ అతిపెద్ద బైబ్యాక్‌లో రూ.18వేల కోట్ల విలువైన షేర్లను మార్కెట్ నుంచి తిరిగి కొనుగోలు చేసింది. ఇందులో రిటైల్ పెట్టుబడిదారుల ఆమోదం నిష్పత్తి 14 నుంచి 21 శాతం మధ్య, సాధారణ వర్గానికి 1-9శాతం మధ్య ఉంది. రిటైల్ పెట్టుబడిదారుల అంగీకార నిష్పత్తి 2017-18 సంవత్సరాల్లో 100 శాతంగా ఉంది. అంటే ఈ రెండు సంవత్సరాల్లో టిసిఎస్ నిర్వహించిన బైబ్యాక్‌లలో రిటైల్ ఇన్వెస్టర్లు అమ్మకానికి దరఖాస్తు చేసిన అన్ని షేర్లను కంపెనీ కొనుగోలుకు అంగీకరించింది. 2017-2022 మధ్య కాలంలో టిసిఎస్ నాలుగు సార్లు షేర్ల బైబ్యాక్ నిర్వహించింది. ఇందులో భాగంగా మొత్తం 66వేల కోట్ల రూపాయలు విలువైన షేర్లను ఇన్వెస్టర్ల నుంచి తిరిగి కొనుగోలు చేసింది. ఈ బైబ్యాక్ కార్యక్రమాలన్నింటిలో టాటా సన్స్ 41,895 కోట్ల రూపాయలు విలువైన షేర్లను టెండర్ చేసింది.


# 4 లక్షల కోట్ల డాలర్లకు భారత్ మార్కెట్లు



**ముంబై, డిసెంబరు 9:** ప్రస్తుతం భారత్ స్టాక్ మార్కెట్లు విదేశీ ఇన్వెస్టర్లను తమ రాబడులతో ఆకట్టుకుంటున్నాయి. దీనికి తోడు వరుసగా గడచిన యేడాది కాలంలో మార్కెట్లోకి కొత్త కంపెనీలు తమ ఐపిఒలను లాంచ్ చేశాయి. దీంతో భారత్ స్టాక్ మార్కెట్ల మొత్తం మార్కెట్ విలువ నవంబరు 29, 2023న సరికొత్త మైలురాయి 4 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. వాస్తవానికి మే 2021లో దేశీయ స్టాక్ మార్కెట్ల విలువ 3లక్షలకోట్ల డాలర్ల మార్కుకు చేరిన విషయం విదితమే. అయితే తక్కువ కాలంలోనే ఒక లక్ష కోట్ల డాలర్ల వృద్ధిని నమోదు చేయడం వెనుక అనేక కంపెనీలు, రంగాలున్నాయి. రెండేళ్లకాలంలోనే మార్కెట్ విలువ ఒక లక్ష కోట్ల డాలర్లు పెరగడానికి ప్రధానంగా ఆర్థిక సేవల రంగం అతి పెద్ద సహకారాన్ని అందించింది. ఈ ప్రయాణంలో టాప్-20 కంపెనీల వాటా 36.5శాతం కాగా, టాప్-50 కంపెనీల వాటా 56.7శాతంగా నిలిచింది. అంటే ఒక లక్ష కోట్ల డాలర్ల మార్కెట్ విలువలో టాప్-50 కంపెనీలు మాత్రమే 567 బిలియన్‌డాలర్ల మార్కెట్ విలువను కలిగి ఉన్నాయి. ఇందులో ఐటిసి 32.98 బిలియన్ డాలర్లు, రిలయన్స్ ఇండస్ట్రీస్ 32.85 బిలియన్ డాలర్లు, భారతీ ఎయిర్‌టెల్ 30.71 బిలియన్ డాలర్లు, ఎల్అండ్‌టి 28బిలియన్ డాలర్లు, ఐసిఐసిఐ బ్యాంకు 22.39 బిలియన్ డాలర్లు, అదానీ పవర్ 21.47 బిలియన్ డాలర్లు, అదానీ ఎంటర్ ప్రైజెస్ 20.65 బిలియన్ డాలర్లు, టైటాన్ 19.4 బిలియన్ డాలర్లు తోడ్పాటును అందించాయి. రంగాలవారీగా పరిశీలిస్తే, ఆర్థికసేవల రంగం 178.08 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువను సృష్టించింది. ఒక లక్ష కోట్ల మార్కెట్ విలువలో ఎక్కువ వాటాను కలిగి ఉంది. దీని తర్వాత కేపిటల్ గూడ్స్ 145.18 బిలియన్ డాలర్లు, ఆటోమొబైల్ అండ్ కాంపోనెంట్స్ సెక్టార్ 81.99 బిలియన్ డాలర్లు, ఎఫ్ఎంసిజి సెక్టార్ 73.11 బిలియన్ డాలర్లు, పవర్ 69.16 బిలియన్ డాలర్లు తోడ్పా టును అందించాయి. అలాగే వేగవంతమైన పెరుగుదలకు ప్రధాన కారణం ఐపిఒల రూపంలో మార్కెట్లోకి ప్రవేశించిన కొత్త కంపెనీల లిస్టింగ్ అని కొట్టిపారేయలేము.

# ఆహార భద్రతపై కేంద్రం అప్రమత్తం..

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** దేశంలో ఆహార భద్రతకు ఎటువంటి విఘాతం కలగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. సమయానుగుణంగా మార్కెట్ పరిస్థితులను అంచనా వేస్తూ, బియ్యం, గోధుమలు, ఉల్లి, బంగాళ దుంప, టమోటో వంటి ఉత్పత్తులపై నిషేధం విధిస్తూ ఓపెన్ మార్కెట్‌ను కంట్రోల్ చేస్తోంది. తాజాగా ఉల్లి ఎగుమతులను బ్యాన్ చేసిన మోడీ గవర్నమెంట్, గోధుమల నిల్వపై కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని రాష్ట్రాల్లోని హోల్ సేల్, రిటైల్ వ్యాపారులతో పాటు ఫుడ్ ప్రాసెసర్లకు గోధుమ స్టాక్ నిల్వపై పరిమితిని విధిస్తూ వినియోగదారుల వ్యవహారాల శాఖ నిర్ణయం తీసుకుంది. మార్చి 31, 2024 వరకు ఈ ఆంక్షలు అమలులో ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, గోధుమ నిల్వలు, స్టాక్ పరిమితిని ఆయా సంస్థలు ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేయాలి. ఈ నిబంధలను ఉల్లంఘించినా లేదా పోర్టల్‌లో డేటా అప్లోడ్ చేయడంలో అలసత్వం వహించినా, ఆయా సంస్థలపై నిత్యావసర వస్తువుల చట్టం లోని పలు సెక్షన్ల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. నోటిఫికేషన్ రిలీజ్ చేసే నాటికి ఓవర్ స్టాక్ ఉన్న వ్యాపారులు, 30 రోజుల్లోపు నిర్దేశించిన పరిమితికి దాన్ని తీసుకురావాలని తేల్చి చెప్పింది. గత అనుభవాల దృష్ట్యా నిబంధనలు పాటించకపోతే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.